సమావేశము - III
వాల్యూం - I
నెం. 8

వెల : రూ. 90-00
1 ఆగష్టు, 2024
గురువారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా సమక్షంలో ఉంచే పత్రం ... 01

2. ప్రభుత్వ బిల్లులు: ... 02

1. 2024, తెలంగాణ సివిల్ న్యాయస్థానాల (సవరణ) బిల్లు (2024 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.6)
2. 2024, తెలంగాణ శాసనముల (సంక్షిప్త పదముల మార్పు) బిల్లు(2024 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.7)
3. 2024, యువ భారత నైపుణ్యాల విశ్వవిద్యాలయ (ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు, (2024 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.4)

3. వాయిదా ప్రతిపాదనలు ... 66

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీమతి ఎస్. నాగమణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
		శ్రీ సి.కె. వినోద్ కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(మూడవ సమావేశం - ఎనిమిదవ రోజు)

గురువారము ఆగస్టు 01, 2024

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(The House met at 10-00 A.M., the Hon'ble Speaker in the Chair)

* * *

(ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి సభలోకి ప్రవేశించారు)

శ్రీ టి.హారీష్ రావు (మైకు లేకుండా):- (స్పీకర్‌ను ఉద్దేశించి) మీరు కూడా బ్లాక్ డ్రెస్‌లో వచ్చి మా నిరసనలో భాగమైనందుకు ధన్యవాదాలు సార్. కనీసం మా ఆవేదనను మీరన్నా అర్థం చేసుకున్నారు. సార్, ఒకసారి గౌరవ సభ్యులు సబితమ్మ గారికి మైకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

<u>PAPERS LAID ON THE TABLE</u>:

MR.SPEAKER:- All the papers listed in the Agenda are laid on the Table of the House.

A copy of the 2nd Annual Report & Accounts of the Telangana State Leather Industries Promotion Corporation Limited, for the Year, 2016-17, as required under Section 395 (1) (b) of the Companies Act, 2013, along with reasons for delay.

Mr.Sridhar Babu Garu, Minister for Legislative Affairs, will we take-up L.A.Bill No.4 of 2024.

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి మైకు ఇవ్వవలసిందిగా కోరుతూ, ఆందోళన చేయసాగారు)

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని):- అధ్యక్షా, నేను గౌరవనీయులు స్పీకర్ గారికి, గౌరవ శాసనసభ్యులందరికి కూడా తెలియజేస్తున్నాను. ప్రతిపక్షాలకు సంబంధించిన శాసన సభ్యులకు కూడా మనవి చేస్తున్నాను. ఇది రాష్ట్రానికి సంబంధించిన యువత, వారి భవిష్యత్తుకు సంబంధించింది. ఈ రోజు వారు గొప్ప మానవ వనరులుగా ఎదగాలని రాష్ట్రం ఒక ఆలోచన చేస్తున్న సందర్భంలో మీ ఆలోచనలు, అనుభవాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఒక విశ్వవిద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయడానికి ఒక బిల్లును సభ ముందుకు తెస్తున్నాము అధ్యక్షా. దయచేసి నేను బీఆర్ఎస్‌కు సంబంధించిన గౌరవ శాసనసభ్యులందరిని కూడా సహకరించాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఇది ఈ రాష్ట్రానికి సంబంధించిన, యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశం. ఈ యువతకు సంబంధించిన వారి నైపుణ్యాన్ని పెంచే ఆలోచనలో భాగంగా ఒక ముఖ్యమైన నిర్ణయం ఆలోచన చేసిన ఈ నేపథ్యంలో వారి సహకారాన్ని కోరుతున్నాను. రాష్ట్రానికి సంబంధించి దాదాపు ముప్పై లక్షల మంది నిరుద్యోగ యువత వేచి చూస్తున్న సమయం. ఆ సమయాన్ని మనం కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకుపోవాల్సిన అవసరమున్నదని నేను మీ అందరిని కోరుతున్నాను. దయచేసి మీ అందరిని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు.. తాము సహకరిస్తామని, కానీ ఒకసారి మైకు ఇవ్వవలసిందిగా కోరారు)

నేను వారిని కోరుతున్నాను అధ్యక్షా. Let the House be in Order. అధ్యక్షా, ఎందుకంటే నేను ఈ చెప్పే ప్రధానమైన అంశాల్లో, సభ ఆర్డర్‌లో ఉంటే మనం కూడా రాష్ట్ర యువతకు సంబంధించిన ఒక మెసేజ్, మీరు చెప్పిన అభిప్రాయాలు కూడా వారు వినడానికి ఆస్కారం ఉంటుంది, అవకాశం ఉంటుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సభా సమయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని మీ సహకారాన్ని కోరుతున్నాను.

(ఈ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి మైకు ఇవ్వవలసిందిగా తమ ఆందోళన కొనసాగించసాగారు).

We are open. అధ్యక్షా, వారు మేము సహకారం చేయము చేయదలచుకోలేదు అంటే అది వేరే విషయం. రాష్ట్ర యువతకు సంబంధించిన అంశాన్ని కూడా..., మన సభలో ఐదుగురు యువ శాసనసభ్యులు ఉన్నారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన యువత విషయంలో ఆలోచన చేసి వారి అభిప్రాయాలను తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. దయచేసి వారిని సహకరించాలని కోరుతున్నాను అధ్యక్షా.

THE YOUNG INDIA SKILLS UNIVERSITY (PUBLIC-PRIVATE PARTNERSHIP) BILL, 2024 (L.A.Bill No.4 of 2024).

MR.SPEAKER:- I request the Minister for Information Technology, Electronics & Communication, Industries & Commerce And Legislative Affairs to move the motion for taking into consideration of the Bill.

10.10 ఉ. **శ్రీ డి. శ్రీధర్ బాబు**:- అధ్యక్షా, ఈ రోజు మా ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ప్రధానంగా మనమందరం చూస్తుంటే ప్రభుత్వ ఉద్యోగాలు కావాలని మాకు ఉద్యోగకల్పన తప్పకుండా ప్రభుత్వ బాధ్యత అని ఆ బాధ్యతలో భాగంగా మేము, సీఎం గారు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంలో యువతకు ఇచ్చిన మాట మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల సంకల్పన మొదలు పెడుతాము భవిష్యత్తు కోసం జాబ్ కాలెండర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నాము. ఈ సందర్భంగా మరొకసారి వారిని నేను గౌరవ సభ్యులను బిల్లుకు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నిన్న కేటీఆర్ గారికి చెప్పాను మీకు తప్పకుండా మైకు ఇస్తాను. ఇస్తాను దయచేసి బిల్లుకు సహకరించండి. ఎల్.ఏ. మినిస్టరు గారిని ఆపి నేను ఇవ్వలేను. కేటీఆర్ గారికి చెప్పాను మైకు ఇస్తాను దయచేసి కూర్చోండి.

SRI DUDDILLA SRIDHAR BABU (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATION, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Young India Skills University (Public-Private Partnership) Bill, 2024 (L.A. Bill No.4 of 2024) be taken into consideration."

MR.SPEAKER:- Motion moved.

Now, discussion on consideration of the Bill. I request the Minister for Information Technology, Electronics & Communication, Industries & Commerce And Legislative Affairs Information to explain the salient features of the Bill.

SRI K. TARAKA RAMA RAO:- (without mike) What about Two Lakh Job Calendar scheme per year?

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- అందరికీ కృతజ్ఞతలు. ఎందుకంటే ముందుకు నడవాలనే ఒక పాజిటివ్ దృక్పథంతో, ఆలోచనతో అప్పీల్ చేయడం జరిగింది. నేను ఈరోజు సేలియంట్ ఫీచర్స్ ఆఫ్ ది బిల్ గురించి చెబుతున్నాను. మనందరం అనుకుంటున్నట్టు రాష్ట్ర యువతకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగాల సంకల్పన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఒక ప్రక్కన వివిధ ఉద్యోగాల ఖాళీలను నింపడానికి ప్రత్యేకంగా తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి ఛైర్మన్‌తోబాటు

సభ్యులను ఏర్పాటు చేసుకొని ఒకపక్కన జాబ్‌క్యాలెండర్‌ను నిర్వర్తించాలని అతిత్వరలో జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటనలో చేసుకొని ముందుకు పోతున్న తరుణంలో మనందరికి కూడా తెలుసు. ప్రభుత్వ ఖాళీలు గానీ రాష్ట్రంలో ఉన్న యువత, ఆ యువతకు సంబంధించిన ఆశయం ఒక ఉద్యోగం గానీ సాధించాలనే వారి ఆలోచన మేరకు ఈరోజు నిష్పత్తి ప్రకారంగా మేము అనుకున్నట్టు రాబోయే కాలంలో ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల ఖాళీలు, జాబ్ క్యాలెండర్ ద్వారా నిర్వహణ చేసి నిర్వర్తించి వారికి ఉద్యోగాలు కల్పించినప్పటికి దాదాపు ఇంకా 20 లక్షల పైచిలుకు నిరుద్యోగ యువత ఇంకా ప్రయత్నం చేస్తూనే ఉంటారు. వీరందరికి ఉద్యోగాలు ప్రభుత్వ పరంగా కల్పించాలంటే అది సాధ్యమయ్యేది కాదు. ఇది ముందే చెప్పాము మిగతా వారికి మేము కల్పిస్తామనే రెండులక్షల ఉద్యోగాలకు ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొని, జాబ్ క్యాలెండర్‌ను ప్రకటన చేసుకొని ఆ విధమైన ఆలోచన చేసుకొని, ఈరోజు ఈ రాష్ట్రానికి సంబంధించిన యువత విషయంలో ఒక ప్రణాళికసిద్ధం చేసుకొని రాబోయే 20,30 సంవత్సరాల వరకు రాష్ట్రయువత నిరాశ, నిస్పృహలతో ఉండకుండా ఒక ఆలోచన చేస్తున్న సందర్భంలో, ఇంకో ప్రక్కన ప్రైవేటు రంగంలో కూడా ఉపాధికల్పన చేయాలి, ఆ బాధ్యతలో భాగంగా ఏం చేయాలనే మేము గానీ, మా ముఖ్యమంత్రిగారు గానీ సహచర మంత్రి వర్గ సభ్యులు అనేక సందర్భాలలో చర్చించినపుడు ఈ రోజు మనకు సంబంధించి అకాడమిక్స్‌తో మాట్లాడాము, విద్యార్థులతో మాట్లాడాము. పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలకు సంబంధించిన పెద్దలతో మాట్లాడాము. మరి అటు వైపు ఉన్న పెద్దలు వారికి కూడా తెలుసు. ఎక్కడో అక్కడ గ్యాప్ ఏర్పడడం జరిగింది. Over a period of long years, దానిని సవరణ చేయాల్సిన బాధ్యత మా మీద కూడా ఉంది. ఈ క్రమంలో ఒక వైపు చూస్తే ఈ రోజు మన యూనివర్సిటీస్, మన విద్యాలయాలు, మన కళాశాలలు, విశ్వవిద్యాలయానికి సంబంధించి అనుభవం గల అధ్యాపకులున్న, ప్రొఫెసర్లు ఉన్న ఈ రోజు కరికులమ్ ఒక వైపు అకాడమిక్‌పరంగా పూర్తి స్థాయిలో రాష్ట్రానికి సంబంధించిన విద్యను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంలో భాగంగా వారు చేస్తున్న ప్రయత్నాలు చేస్తున్నప్పటికి పరిశ్రమలకు సంబంధించి నైపుణ్యం ఇటు వైపు పరిశ్రమలకు అందకపోవడంతో ఇటు గ్రాడ్యుయేట్ అయ్యేవారు అవుతున్నారు, పోస్టుగాడ్యుయేట్ అయ్యే వారు అవుతున్నారు, సర్టిఫికేట్స్ పొందుతున్నారు. అటు పరిశ్రమలకు సంబంధించి పరిశ్రమలు వస్తున్నాయి, ఆ పరిశ్రమలకు సంబంధించి నైపుణ్యాన్ని మార్కెట్లో గానీ ఈ రోజు ఎవరైనా ఉపాధికోసం చదువుకున్న యువతీ యువకులు సంబంధించిన యాజమాన్యం ఆ నైపుణ్యానికి సంబంధించి, మన విద్యాలయాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో పాస్ అయిన విద్యార్థులకు ఆ నైపుణ్యం లేకపోవడం ఒక గ్యాప్‌గా గుర్తించి ఆ స్కిల్స్ గ్యాప్‌ను మనం బ్రిడ్జ్ చేయాలి, ఏవిధంగా చేయాలని అనేక సందర్భాలలో గత ఆరు నెలల నుంచి 20 మార్లు పారిశ్రామిక వేత్తలు, వైస్‌చాన్సలర్లతో, అదేవిధంగా విద్యార్థులతో, కళాశాలలకు సంబంధించిన ప్రిన్సిపల్స్‌తో అనేక సందర్భాలలో వారి అభిప్రాయాలను తీసుకొని ఆ స్కిల్స్ గ్యాప్ పూర్తి స్థాయిలో ముందుకు తీసుకువెళ్లడానికి ఒక ప్రయత్నం చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

దాని క్రమంలో ..... I will tell you finer points. మీకు అర్థమైతే మా సభ్యులకు కూడా అర్థం అవ్వాలి. మీరంతా అనుభవజ్ఞులు సర్. నేనేమి కోరుతున్నానంటే ఈరోజు తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తెలంగాణలో స్థాపించడానికి ప్రతిపాదిస్తోంది. నైపుణ్యాలు మరియు ఉపాధి అంతరాలను పరిష్కరించడానికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయడానికి ఆలోచన చేస్తున్నాము. విశ్వ విద్యాలయం రాష్ట్ర యువతకు ఉపాధిని పెంచుతుంది. రాష్ట్ర వృద్ధిని, ఆర్థిక వృద్ధిని పెంచుతుంది మరియు తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఇది విన్-విన్ సిచ్యుయేషన్. విద్యార్థులకు,

పరిశ్రమలకు, అన్ని సామాజిక ఆర్థిక నైపుణ్యాల నుంచి విద్యార్థులు మరియు పని చేసే నైపుణ్యాన్ని అందించడానికి ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ డిమాండ్ల కోసం విద్యార్థులను సిద్ధం చేయడానికి విశ్వవిద్యాలయం తరగతి గది అభ్యసనాన్ని ఆచరణాత్మక పరిశ్రమల శిక్షణతో అనుసంధానిస్తున్నాము.

10.20 ఉ. కోర్సులన్నీ కనీసం యాభై శాతం ప్రాక్టికల్ కాంపొనెంట్ కలిగి ఉంటాయి మరియు Industry Apprenticeshipలను ఇది కెరియర్ సంసిద్ధతను నిర్ధారిస్తుంది మరియు University Grants Commission(UGC), National Council for Vocational Education Training (NCVET) నిర్దేశించిన విద్యా ఫ్రేమ్ వర్క్‌లకు అనుగుణంగా ఉంటుంది. యూనివర్సిటీల యొక్క దృష్టిజాతీయ విద్యా విధానం 2020తో సమలేఖనం చేయబడింది. ఇది పాఠశాలలో మరియు సబ్జెక్ట్ ఎంపికలో ఎక్కువ సౌలభ్యం మరియు బహుళ క్రమశిక్షణ విద్య కోసం పునాది వేస్తుంది. Indian Institute of Information and Technology, Hyderabad and Delhi, డిల్లీలో ఉన్న Skills and Entrepreneurship University, Shri Viswakarma Skills University, Haryana, తెలంగాణ విశ్వ విద్యాలయాల చట్టం 1991 మరియు తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విశ్వ విద్యాలయాల చట్టంతోపాటు సంబంధిత చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తరువాత ఈ యూనివర్సిటీ బిల్లును రూపొందించడం జరిగింది. ఈ బిల్లులోని పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ కాంపొనెంట్ కోసం ట్రిపుల్ ఐటి హైదరాబాద్ మోడల్ ఫ్రేమ్ వర్క్‌లో తీసుకున్నాము. ఇతర రాష్ట్రాలకు మరియు దేశాలకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు కూడా తీసుకొని స్కిల్స్ యూనివర్సిటీని ముందుకు తీసుకొని వెళ్లే ప్రయత్నంలో ప్రపంచ వ్యాప్తంగా జర్మనీ, చైనా, దక్షిణ కొరియా మరియు సింగపూర్ వంటి అనేక దేశాలు తమ విద్యా వ్యవస్థలతో వృత్తి విద్యను విజయవంతంగా అనుసంధిస్తాయి. ఇది పరిశ్రమల డిమాండ్‌లకు అనుగుణంగా వారి విద్యా వ్యవస్థను సర్దుబాటు చేయడంలో వారికి సహాయపడుతోంది.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు, శ్రీ కె. తారక రామారావు, శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీ జి. జగదీష్ రెడ్డి, శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డి, శ్రీమతి సునీతా లక్ష్మా రెడ్డి తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ, తమ సీట్ల వద్ద నిల్చొని నిరసన వ్యక్తం చేయసాగారు)

ఈ దేశ కేస్ స్టడీస్.. యువత ఉద్యోగాన్ని సిద్ధం చేయడానికి పరిశ్రమల సహకారాన్ని హైలెట్ చేస్తుంది. భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఉన్న కొన్ని ఉదాహరణలు. హర్యానా శ్రీ విశ్వకర్మ స్కిల్స్ యూనివర్సిటీ, ఢిల్లీలోని ఢిల్లీ స్కిల్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యూనివర్సిటీ, అస్సాంలోని అస్సాం స్కిల్స్ యూనివర్సిటి మొదలైనవి ఇటీవలి కాలంలో తమ యువతలో ఉపాధిని పెంచడానికి తమ స్వంత నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించాయి. ఈరోజు విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు మరియు కోర్సులకు సంబంధించి ఈ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ యొక్క పాఠ్యాంశాలను సాంప్రదాయ నైపుణ్యాలను.. ఉదాహరణకు నిర్మాణం అదేవిధంగా తయారీ సేవా రంగం నైపుణ్యాలకు సంబంధించి మరియు సర్వీసెస్‌కి సంబంధించి కూడా ఈరోజు అందం, రిటేయిల్, బ్యాంకింగ్ మరియు అభివృద్ధి చెందుతున్న హైటెక్ ప్రాంతాలు, Artificial Intelligence తోపాటు Animation and Gaming శక్తి-సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రయత్నం చేస్తుంది.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. కూర్చోండి. హరీష్ రావు గారు మీకు హౌజ్ నడవాలని లేదా? బిల్లు పాస్ చేయాలని లేదా? కూర్చోండి. ఇస్తాను కూర్చోండి. సభా మర్యాదలను కాపాడండి. ఇస్తానని చెప్పినాకా మీరు నిలబడి నిరసనలు తెలపడం......

(మార్షల్స్‌ని తెస్తున్నారంటేనే మాకు అర్థం అయితోంది అని శ్రీ టి. హరీష్‌రావు అన్నారు)

హరీష్‌రావు గారు, మీరు వచ్చినాక ఎవరూ అవసరం లేదు. మీరు ఉంటే చాలు, ఎవరు అవసరం లేదు. మీరు కూర్చోండి. ఈ సభలోకి హరీష్ రావు వచ్చినాక మార్షల్స్

అవసరం లేదు. మీరు కూర్చోండి. సభా సజావుగా నడిపిస్తాము మీరు కూర్చోండి.

(ఈ సందర్భంగా... సభా నాయకుడికే మర్యాద లేదు ఆయనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు, మహిళలను అవమానిస్తున్నారని శ్రీ కె. తారక రామారావు అన్నారు)

కెటిఆర్ గారూ, మీరు మీ ఇష్టం వచ్చినట్లు రుద్దకండి. సభా నాయకుడి మీద అవన్నీ చేయకండి మీరు. మీకు చాలా అనుభవం ఉంది. మీరు అనుభవం గల లీడర్లు. ఈవిధంగా మాట్లాడకండి మీరు. మాట్లాడకండి. మీ ప్రయోజనాల కోసం ఈవిధంగా మాట్లాడకండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- ధన్యవాదాలు అధ్యక్షా. ఇది డిగ్రీలు, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఒకటి నుండి రెండు సంవత్సరాలు మరియు సర్టిఫికెట్లు మూడు నుండి ఆరు నెలల కోర్సులు, అలాగే వివిధ రంగాలలో ఎగ్జిక్యూటీవ్ ప్రోగ్రామ్స్ని కూడా అందజేస్తుంది. తెలంగాణ అవసరాలపై దృష్టి సారిస్తూనే ఈ విశ్వ విద్యాలయం విద్యార్థులను పెద్ద జాతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లు మరియు ప్రమాణాలకు ఈ యూనివర్శిటీ సిద్ధం చేస్తుంది.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, కూర్చోండి. దయచేసి కూర్చోండి. నేను ఇస్తానని అన్నాను కదా మేడమ్ దయచేసి కూర్చోండి. సభా మర్యాదలను కాపాడండి, కూర్చోండి. నేను ఇస్తానని చెప్పాను ఇస్తాను. కానీ, మీరు ఈవిధంగా చేస్తే మంచిది కాదు. ఈ విధమైన ప్రాక్టీస్ మంచిది కాదు. చాలామంది సీనియర్స్ ఉన్నారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్‌బాబు:- మరొక్కసారి చెబుతున్నాను అధ్యక్షా. తెలంగాణ అవసరాలు, తెలంగాణ యువత అవసరాలపై దృష్టిసారిస్తూ విశ్వవిద్యాలయం విద్యార్థులను పెద్ద జాతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ల ప్రమాణాలకు సిద్ధం చేస్తుంది. ఆయా రంగాలలో కోర్సులను అందించడానికి విశ్వవిద్యాలయం వేరు, వేరు పాఠశాలలను కలిగిఉంటాయి. Different verticals అధ్యక్షా. పరిశ్రమల భాగస్వామ్యం సహకారంతో విభిన్న రంగాలకు సంబంధించి ఇప్పటివరకు 12 పాఠశాలలను గుర్తించడం జరిగింది. గుర్తించబడిన రంగాలు..

Health Care, Pharma & Life Sciences, Artificial Intelligence and Information Science, Tourism & Hospitality, Automotive and Electrical Vehicles, Banking Financial Services and Insurance (BFSI), Animation and Visual Effects, Gaming and Comics, Constructions and Interior, Advance Manufacturing, Retail Operations & Management , E-Commerce Logistics, Renewal Energy, Food Processing & Agriculture, Beauty and Wellness, Media Gaming and Film, Electronics and Semiconductors, Digital Designs..

వీటికయ్యే ఖర్చులు మరియు సంభావ్య భాగస్వాముల సంసిద్ధత ఆధారంగా 6 పాఠశాలలు ఫేజ్-1 విద్యా సంవత్సరం 2024-25కి ప్రాధాన్యత ఇవ్వబడ తాయి. విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఈ కోర్సులో అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధి మెరుగుపరచడానికి మరియు నైపుణ్యాభివృద్ధి పెంచడానికి కెరియర్ డెవలప్‌మెంట్ కోసం ఒక కేంద్రాన్ని కూడా కలిగి ఉంటాయి. ఇది ఈ విద్యార్థులకు Soft Skills, Communications, Social Awareness, Professionalism, Digital and Financial Literacy, Entrepreneur Mindset శిక్షణను ఇస్తుంది. 2024-25కు సంబంధించి ఆరు వర్టికల్స్‌కు సంబంధించి School of Pharma and Life Sciences, వారి పొటెన్షియల్ పార్ట్‌నర్స్‌కి కూడా చెబుతున్నాము. డా. రెడ్డీస్ ల్యాబ్స్ వారు ముందుకు వచ్చి ఈ నైపుణ్యాలను పెంచడానికి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నాను. School of E-Commerce and Logistics విషయంలో కూడా Adani Logistics Own Solutions. అదేవిధంగా School of Banking Financial Services and Insurance(BFSI), State Bank of India, Schools of Constructions and Interior, NAAC National Academy of Constructions, మా వెంకట్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో School of Retail Appreciation and Management, Retailers Association of India, School of Animation, Visual Effects and Gaming & Comics, Telangana BFS Animation and

Gaming Association, వారు ముందుకు రావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- కూర్చోండి ఇస్తాను. కూర్చోండి ఇస్తాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అదేవిధంగా 2024-25 కోసం అకాడమిక్ ప్లాన్ ప్రకారం విశ్వవిద్యాలయానికి సంబంధించి 2024-25 విద్యా సంవత్సరంలో ఆరు పాఠశాలల ద్వారా 2000 మంది విద్యార్థులకు శిక్షణను ఇస్తుంది. అలాగే మరిన్ని పాఠశాలలను, మరిన్ని కోర్సులను ప్రారంభించడానికి 2025-26లో మరో పదివేల మంది విద్యార్థులకు విస్తరింపజేయడం జరుగుతుంది. యూనివర్శిటీ హైదరాబాద్‌లోని Engineering Staff College of India క్యాంపస్‌లో 2024-25లో 1500 మంది విద్యార్థులకు శిక్షణను ఇస్తోంది.

10.30 ఉ.

(నల్ల బ్యాడ్జీలు ధరించియున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు వారి వారి స్థానాలలో మౌనంగా నిలబడి ఉన్నారు.)

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ క్యాంపస్ అనుబంధ క్యాంపస్‌గా ఉపయోగపడుతుంది. ఈ విద్యాసంవత్సరంలో 500ల మంది విద్యార్థులు శిక్షణ పొందుతారు. ముచ్చర్ల సమీపంలో నెట్ జీరో సిటీలో విశ్వవిద్యాలయం కోసం శాశ్వత క్యాంపస్ నిర్మించబోతున్నాం. మేము ప్రజలు మరియు వ్యక్తిగత భాగస్వామ్యం కోరుతున్నాం. పరిశ్రమల భాగస్వామ్యానికి సంబంధించి ఈరోజు చాలా మందికి ఈ విషయంలో ఒక స్పష్టత ఇవ్వదలచుకున్నాం. ప్రస్తుత మరియు భవిష్యత్తు మార్కెట్ అవసరాలను మరియు పాఠ్యాంశాలను అమలుచేసే పరిశ్రమ, సంబంధిత పాఠ్య ప్రణాళిక యొక్క లోతైన రూపకల్పన చేయబడుతుంది. ఫ్యాకల్టీ నియామక ప్రక్రియలో చురుకైన సమయం మరియు వారి సంస్థ నుండి అనుభవజ్ఞులైన నిపుణులను, అనుబంధ అధ్యాపకులు మరియు అతిథిఅధ్యాపకులుగా నామినేట్ చేయబడుతుంది. ముందస్తు అవసరాలు, అర్హత ప్రమాణాలను జాబితా చేయడంలో పాల్గొనడం, మరియు ప్రవేశాలకోసం సంబంధిత విద్యార్థుల మూలాంకనం, విద్యా విధానాలను ఏర్పాటు చేయడం, శిక్షణ కోసం కీలకమైన మౌలిక సదుపాయాలు మరియు ల్యాబ్ సౌకర్యాల సెటప్‌ను సులభతరం చేయడం, ప్రాధాన్యతగా పూర్తికాలేని పాక్షికంగా నిధులు సమకూర్చడం ద్వారా ఈరోజు పరిశ్రమల భాగస్వామ్యాన్ని తీసుకోవడం జరుగుతుంది.

(నల్ల బ్యాడ్జీలు ధరించిన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు వారి స్థానాలలో నిలబడి ఉన్నారు.)

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్/అప్రెంటిషిప్ ప్రోగ్రామ్‌ని కూడా వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈరాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులు ఏ కోర్స్ అయినా గానీ, బీ.కాం. గానీ, బీ.ఎస్సీ. గానీ, బీ.ఏ. గానీ, ఫార్మా గానీ, ఇంజనీరింగ్ గానీ..., వీరందరికీ కూడా మనం ఇంటర్న్‌షిప్/అప్రెన్టీస్‌షిప్ ప్రోగ్రామ్‌ని పెట్టాలని, ఈరాష్ట్రంలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ అవకాశాలను సృష్టించడం, మెంటర్‌షిప్ ప్రోగ్రామ్‌ని అభివృద్ధి చేయడం మరియు ప్లేస్‌మెంట్ హామీని అందజేయడానికి, ఈయొక్క ప్రయత్న భాగంలో స్కిల్స్ యూనివర్శిటీని ముందుకు పెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పాత్రకు సంబంధించిన ఈరోజు ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి అవసరమైన మూలధనం పెట్టుబడి, మొదటి మూడు సంవత్సరాల ఆపరేషన్ సమయంలో అవసరమైన విధంగా పునరావృత వ్యయాన్ని కూడా అందించడం జరుగుతుంది. విశ్వవిద్యాలయం యొక్క తాత్కాలిక క్యాంపస్‌ను ఉచితంగా అందివ్వడం జరుగుతుంది.

స్టాఫింగ్ మోడల్ చెప్తున్నాను. టీచింగ్ ఫ్యాకల్టీలో స్వల్పకాలిక కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ, ప్రొఫెసర్లు, అడహోక్ ఫ్యాకల్టీ, స్కాలర్స్ ఆఫ్ రెసిడెన్స్ మరియు విజిటింగ్ ఫ్యాకల్టీతో సహా కోర్ మరియు నాన్‌కోర్ ఫ్యాకల్టీ మిక్స్ చేసి, వారికి కరిక్యులమ్ ఇవ్వబడుతుంది. సుమారు అరవై శాతం మంది అధ్యాపకులు, విజిటింగ్ ప్రొఫెసర్లు మరియు పరిశ్రమల నిపుణులతో కూడి ఉంటారు. విద్యార్థులు విద్య మరియు వాస్తవ ప్రపంచ పరిశ్రమ నైపుణ్యం నుండి ప్రయోజనం పొందేలా వారందరూ కూడా చూడడం జరుగుతుంది. ఈరోజు మనం స్టూడెంట్ ఔట్‌రీచ్‌ని ఏ విధంగా తీసుకుందాం, అడ్మిషన్లు ఏవిధంగా చేద్దాం, ప్లేస్‌మెంట్స్ ఏవిధంగా చేయడం జరుగుతుందో.... విభిన్న

విద్యార్థుల జనాభా ఆకర్షించడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, సోషల్ మీడియా అదేవిధంగా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణని కొత్తగా ప్రారంభం చేయబోతున్నాం. ఆ ప్లాట్‌ఫామ్‌ని స్థానిక తెలుగు మరియు ఆంగ్ల వార్తా పత్రికలు, ఈవెంట్లు మరియు వర్క్‌షాపులకు ఉపయోగిస్తాం. ప్రమోషన్ కోసం పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలను భాగస్వాములను చేయడం జరుగుతుంది. ప్రవేశ అర్హత మరియు అవసరాల పరిశ్రమ భాగస్వామి ఇన్‌పుట్‌తో కోర్సులు ఖరారు చేయబడతాయి. స్పెసిఫిక్‌గా ప్రొసీజర్స్ కూడా నిర్వహించ బడతాయి. ప్లేస్‌మెంట్స్ అనేవి పరిశ్రమల భాగస్వాముల ద్వారా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, ఎక్స్‌టర్నల్ పేయర్ ద్వారా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ మరియు ఇంటర్న్‌షిప్ సంస్థలనుండి ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్ల ద్వారా జరుగుతాయి.

(నల్ల బ్యాడ్జీలు ధరించిన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు వారి స్థానాలలో నిలబడి ఉన్నారు.)

మార్కెట్ డిమాండ్లకు అనుగుణంగా విద్యార్థుల నియామకాలు సులభతరం చేయడానికి, డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫామ్‌ని కూడా ప్రత్యేకంగా ఉపయోగిస్తాం. ఈ సందర్భంలో దీనియొక్క సేలియంట్ ఫీచర్స్‌ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వారి వారి అభిప్రాయాలను, వారి వారి సూచనలను, ఇంకేదైనా ఈ రాష్ట్ర యువతకు సంబంధించి ఒక కొత్త ఆలోచన, ఒక కొత్త ప్రయోగం, ఈరాష్ట్ర యువతకు ఉపాధికల్పించాలనే మా ప్రభుత్వ విధానం, మా ఆలోచనా విధానం, ఈరోజు రాష్ట్రానికి చెందిన మన యువత గొప్ప మానవ వనరులుగా, ఈ రాష్ట్రానికి సంబంధించి రేపు నైపుణ్య రంగంలో ఏ పరిశ్రమైనా, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న పరిశ్రమలు ఇక్కడ స్కిల్స్ సెట్ వారికి అందుబాటులో ఉంటాయనంటే, ఆ పరిశ్రమలు కూడా ఇక్కడికే వచ్చి, స్థాపన చేయడం జరుగుతుందనే ఒక ప్రత్యేకమైన ఆలోచనతో...

(అధికారపక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

ఇది విన్-విన్ సిచ్యుయేషన్.., విద్యార్థులకూ, అదేవిధంగా పరిశ్రమలకూ. జాతీయ స్థూల ఉత్పత్తిలో భాగంగా ఈరోజు మన రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని ఆలోచన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ముఖ్యమంత్రిగారి ఆలోచన మేరకు మా రాష్ట్రానికి సంబంధించిన మా గౌరవ మంత్రులందరమూ కూడా ఈ రాష్ట్ర యువతకు సంబంధించి ఒక అర్థవంతమైన కార్యాచరణ తీసుకోవాలి. మాకొక అవకాశమొచ్చింది. రాష్ట్ర యువతకు సంబంధించిన వారి అవసరాలను తీర్చడానికి ఒక గొప్ప అవకాశాన్ని ఈరాష్ట్ర ప్రజలు ఇచ్చారు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని మంచి చేయాలనే ఆలోచనకు పోతున్న ఈ సందర్భంలో నేను గౌరవ సభ్యులందరినీ కూడా కోరుతున్నాను, కొద్దిసేపు రాష్ట్ర యువత గురించి రాజకీయాలను పక్కనబెట్టండి, రాజకీయాలకు సంబంధించిన అంశాలను ఒక గంట సేపు మీరు ప్రక్కనబెట్టండి. రాష్ట్ర యువత భవిష్యత్తు గురించి ఆలోచన చేసి, మీకున్న ప్రోగ్రెసివ్ ఆలోచనను ముందుకు పెట్టే ప్రయత్నంలో మీరు మాతో కలిసి రండని మేము కోరుతూ, మరొక్కసారి మేము కంక్లూజన్‌లో కూడా చెప్పడం జరుగుతుంది. దయచేసి బిల్లు పాస్ అవుతున్న సందర్భంలో వారి సమాలోచనలు తీసుకోవడానికి ఖచ్చితంగా మనం..., మేము కావాలంటే ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఒక నెల రోజుల క్రితమే తీసుకువచ్చేవారం. కానీ, ఈరోజు ఈ సభ ద్వారా గౌరవ సభ్యులందరి అభిప్రాయం తీసుకోవాలి. వారందరినీ కూడా భాగస్వాములను చేయాలనే ఒక మంచి ఆలోచనతో, రాష్ట్ర యువతకు సంబంధించి, నిరుద్యోగ యువతకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న ఈ యూనివర్శిటీని మీ ఆలోచన ద్వారా ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంచేయాలని మరొక్కసారి గౌరవ సభ్యులందరినీ కోరుతూ, వారు చర్చలో పాల్గొని క్రియేటివ్, కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇవ్వాలని నేను కోరుతున్నాను.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారికి మైకివ్వడంతో, బిల్లుపై ప్రధాన ప్రతిపక్షానికి ముందుగా మాట్లాడే అవకాశమివ్వాలంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- నేను మీకు చెప్పాను. మీరు అన్-డెమొక్రసీ, అన్-పార్లమెంటరీ పద్ధతుల్లో ఛైర్‌పైన ఒత్తిడి తీసుకొని వచ్చి ఏదో సాధిద్దామనుకుంటే, నేను

మీకు మైకివ్వను. నేను మిమ్మల్ని కూర్చోమన్నాను. మీరు సభామర్యాదలను కాపాడండి హరీష్‌రావుగారూ, మీరు సభామర్యాదలను కాపాడండి కేటీఆర్ గారూ, మీరు కూర్చోండి అని చెప్తూ వచ్చాను. మీరు నిలబడితే నేను అస్సలు మైకివ్వను. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది నిరుద్యోగ యువకుల కోసం, మన ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ స్థాపించడానికి ఒక బృహత్తరమైనటువంటి కార్యక్రమాన్ని తీసుకున్న మంచి రోజు, ఈరోజు. వారు న్యాక్ ఛైర్మన్ హోదాలో మా ఆర్ అండ్ బి ఆధ్వర్యంలోని న్యాక్ ఆఫీసుకు వచ్చి రివ్యూ చేయడం, తద్వారా....

(మహిళా ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు మినహా, మిగిలిన ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులందరూ ఒక్కొక్కరుగా పోడియం వద్దకు చేరుకుని 'బిల్లుపై ముందుగా ప్రధాన ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వాలి సార్' అంటూ గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావుగారూ, నేను మీకు చెప్పాను. మీరు కూర్చోండి. మీకు మైకిస్తానని చెప్పాను. నిన్న కేటీఆర్ గారు కూడా ఇదే విధంగా చేసి, సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. మీరు కూడా అదేపద్ధతిలో వెళ్ళడం మంచిది కాదు, సభామర్యాదలను కాపాడండి. మంచి పద్ధతి కాదిది. మీరు కావాలనే రాజకీయం చేస్తే, నేనేమీ చేయలేను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- సార్, వీళ్ళకు రాజకీయాలు తప్ప యువకుల మీద, యువకుల భవిష్యత్తు మీద వీళ్ళకు ఇంట్రెస్ట్ లేదు. ఎంతసేపూ రాజకీయాలు తప్ప.... ఈరోజు ఇంత మంచి పనిని మనం మొదలు పెట్టుకోబోతున్నాం. యంగ్ ఇండియా యూనివర్శిటీకి ఈరోజు శంకుస్థాపన చేసుకోబోతున్నాం.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- ప్రశాంత్ రెడ్డి గారూ, మీరు కూర్చోండి ఇస్తా అని చెప్తున్నాను, ఇది మంచి పద్ధతి కాదు. మీరు నిలబడితే మాత్రం మీకు మైకిచ్చే ప్రశ్నే లేదు. ఛైర్ మర్యాదను కాపాడండి. మీరు కూర్చోండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- మీకు యువకుల మీద ప్రేమ లేదు, రైతుల మీద ప్రేమ లేదు. ఎంత సేపూ రాజకీయాలు తప్ప, ఈరోజు మా గౌరవ మంత్రి శ్రీధర్‌బాబు గారు యంగ్ ఇండియా యూనివర్శిటీ బిల్లుని ప్రవేశపెట్టినప్పుడు, ఇన్ని లక్షల మంది భవిష్యత్తుకు సంబంధించిన యూనివర్శిటీ గురించిన ఆలోచన గత పదేళ్ళలో మీకు ఎన్నడైనా వచ్చిందా? నిరుద్యోగుల గురించి ఇలాంటి కార్యక్రమం చేయాలనే ఆలోచన వచ్చిందా కేటీఆర్ గారూ అనడుగుతున్నాను. మీరు ఎన్నో ఉపన్యాసాలిచ్చారు. నిరుద్యోగ యువకుల గురించి ఎప్పుడైనా ఆలోచించారా?

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్మల్ని ఎన్నిసార్లు రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు కూర్చోండి. నేను మైకిస్తానంటున్నా, కూర్చోండి. మీరు ఛైర్‌పైన ఒత్తిడి తీసుకురావడం మంచి సాంప్రదాయం కాదు. మీ సీట్లలో మీరు కూర్చోండి. ఆ మహిళలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు?

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- స్పీకర్ సార్, కేసీఆర్ గారికి మహిళల మీద ప్రేముంటే..., వారి మొదటి 5 సంవత్సరాల పాలనతో మంత్రివర్గంలో మహిళలు లేకుండా మంత్రివర్గాన్ని నడిపించిన మహిళా వ్యతిరేకి, కేసీఆర్ గారు. ఈరోజు ఎల్.ఏ.మినిస్టరుగారు ప్రవేశపెట్టిన యూనివర్శిటీ బిల్లుకు అందరూ కూడా సహకరించండి.

10.40 & 10.50 ఉ.

(అంతరాయం కొనసాగింపు)

పార్టీలకతీతంగా అందరూ సహకరించండి. 20 లక్షల మంది యువకులకు మా నాయకుడు National Academy of Construction, మా ఆర్ అండ్ బి శాఖ ద్వారా దేశంలో మూడవ యూనివర్శిటీని ఏర్పాటు చేసుకోవడానికి మా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకొని యువకుల భవిష్యత్తును మార్చే విధంగా ఒక మంచి కార్యక్రమం తీసుకున్నారు.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

(బీఆర్ఎస్ సభ్యులు నల్ల రిబ్బన్లు ధరించి పోడియం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగిస్తూనే ఉన్నారు. "నహీ చలేగా నహీ చలేగా, తానాషాహీ నహీ చలేగా, బీఆర్ఎస్ మహిళలను, సభ్యులను అవమానించిన ముఖ్యమంత్రి వెంటనే, క్షమాపణ చెప్పాలి, ముఖ్యమంత్రి అహంకారపూరిత వైఖరి నశించాలి, సీనియర్ నాయకులను అవమానించిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి, CM down down, Chief Minister down down" అంటూ నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు)

(బీఆర్ఎస్ మహిళా సభ్యులైన శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి మరియు శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డిగార్లు తమ తమ స్థానాలలో నిశబ్దంగా నిలబడి ఉన్నారు. శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు తమకు మాట్లాడే అవకాశమివ్వవలసిందిగా కోరారు.)

ఈరోజు మా మంత్రిగారు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ. కోర్సు చదివిన విద్యార్థులు అకాడమిక్‌లో మంచి పర్సంటేజితో పాస్ అయినా, వాళ్ళకి నైపుణ్యం లేకపోవడంతో, ఉద్యోగాల విషయంలో వారికి అన్యాయం జరుగుతోందని చెప్పి ప్రభుత్వం ఆలోచించి, ఈ నిర్ణయం తీసుకున్నాం. ఒక వైపు రైతుల కోసం రూ. 31,000 కోట్ల ఋణ మాఫీ చేసి రైతాంగాన్ని కాపాడడమే కాదు, యువకుల కోసం కూడా ఆలోచన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకుంది. ప్రతిపక్ష సభ్యులకు ఏ మాత్రం నిరుద్యోగ యువకుల మీద ప్రేమ ఉంటే ఈ రాజకీయాలు మానండి మీరు. మీకు మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. గతంలో మీరు మహిళలు లేకుండానే మంత్రి వర్గం నడిపించారు. ఈ బిల్లుకు మాకు పూర్తిగా సహకరించాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ, హైదరాబాదులో మరిన్ని పరిశ్రమలు వచ్చే విధంగా మా ప్రభుత్వం ముచ్చర్ల దగ్గర ఒక నూతన నగరాన్ని ఏర్పాటు చేస్తున్నాం. హైదరాబాదు చుట్టూ ఇంకా మౌలిక వసతులు కల్పించే విధంగా రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రపంచ పటంలో హైదరాబాదును ఉంచడానికి, పెద్ద పెద్ద పరిశ్రమలు హైదరాబాదుకు రావడానికి ఇవాళ కార్యక్రమాలు చేసుకుంటున్నాము. రీజనల్ రింగ్ రోడ్డుకు కూడా ఏడేండ్ల క్రితం మంజూరీలు వస్తే వీళ్ళు పక్కన పెట్టడంతో, ఇవాళ మా ముఖ్యమంత్రిగారు వెంటబడి, ఆర్ అండ్ బి శాఖ ద్వారా రీజనల్ రింగ్ రోడ్డు కూడా త్వరలో ప్రారంభిస్తూ, దానికి 20 రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తూ, ఇవాళ నిరుద్యోగ యువతకు, మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలకు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేస్తూ, టౌన్‌షిప్ ఏర్పాటు చేస్తూ, ముచ్చర్ల దగ్గర స్పోర్ట్స్ అకాడమీ కూడా ఏర్పాటు చేస్తూ, ఇన్ని కార్యక్రమాలు చేసుకుంటున్నాం. ఈ స్కిల్స్ యూనివర్శిటీ బిల్లుకు రాజకీయాలు పక్కన పెట్టి అందరూ చర్చలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మరొకసారి కోరుతున్నాను. ఎప్పుడైనా గతంలో ఆర్ అండ్ బి మినిస్టరు గానీ, అప్పుడున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌గానీ ఎప్పుడూ కూడా NAC ఆఫీసుకు వెళ్ళలేదు. ఆ Construction Academyలో స్కిల్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహించలేదు. మా గౌరవ ముఖ్యమంత్రిగారు, మా NAC ఆఫీసుకు వచ్చి, స్వయంగా వారక్కడ రివ్యూ చేసి, ఇంకా ఎలా చేయాలనే ఆలోచనలో భాగంగానే ఈ స్కిల్స్ యూనివర్శిటీ తీసుకున్నాం. అందరూ కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్):- అధ్యక్షా, ఈరోజు ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి స్కిల్స్ యూనివర్శిటీ బిల్లును భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోంది. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ప్రధానమైన స్వయం ఉపాధి కల్పన, మార్గదర్శకాలకనుగుణంగా యువతలో స్కిల్స్ డెవలప్‌మెంట్ చేయడం, ప్రైవేటు రంగం నుండి వస్తున్నటువంటి కంపెనీలకు స్కిల్స్ ఉన్న యువత లభించక ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భంలో దేశంలో సాంప్రదాయ యూనివర్శిటీలకన్నా, ఇలాంటి స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీలు రావాలనే ఆలోచన మోడీ సర్కారు కూడా గతంలో చేసింది.

(ఈదశలో బీఆర్ఎస్ మహిళా సభ్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి మరియు శ్రీమతి వాకిటి సునీత

లక్ష్మారెడ్డిగార్లు వెల్ వద్దకు వచ్చి నిలబడి నిశబ్దంగా నిరసన తెలియజేశారు.)

2014లో కేంద్రం ప్రభుత్వం మోడీసర్కార్ తొలిసారిగా Ministry of Skills Development and Entrepreneurship శాఖను ఏర్పాటు చేసింది. పలు రంగాలలో మార్కెట్ అవసరాలకనుగుణంగా, యువతకు Skills improvement training ఇవ్వడం, నైపుణ్య శిక్షణనివ్వడమే Ministry of Skills Development and Entrepreneurship శాఖ ప్రధానమైన లక్ష్యం అధ్యక్షా. ఇప్పటికే గుజరాత్, హర్యానా, అస్సాం, బెంగాల్, ఢిల్లీ వంటి పలు రాష్ట్రాలలో స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీలున్నాయి. ఇలాంటి స్కిల్స్ యూనివర్శిటీలు గత ప్రభుత్వమే ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది అధ్యక్షా.

గత ప్రభుత్వం ఎక్కడా యువతను పట్టించుకోకుండా, యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం ఇలాంటి స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటు ఆలోచన చేయకపోవడం శోచనీయం అధ్యక్షా. ఈ ప్రభుత్వం ముందుకు వచ్చి ఇలాంటి స్కిల్స్ యునివర్శిటీని ప్రమోట్ చేయడంతో ఇక్కడున్నటువంటి చాలా మంది నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూరే అవకాశమున్నది. దీనిని మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం అధ్యక్షా.

యూనివర్శిటీ ఆఫర్ చేస్తున్న కోర్సులలో Food processing అంశం ఉందో, లేదో తెలియదు. Food processing ని కూడా మీరు ఏర్పాటు చేయాల్సిందిగా మేము కోరుతున్నాము. దానిపై స్పష్టత కోరుతున్నాము అధ్యక్షా. ఎందుకంటే, మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. మన ప్రభుత్వం విడుదల చేసిన Socio-economic outlook నివేదికలో కూడా తెలంగాణలో ఇప్పటికీ ఉపాధి కోసం వ్యవసాయం పైన ఆధారపడినటువంటి వారు 46 శాతం మంది ఉన్నారు కాబట్టి, దానిపై వెంటనే దృష్టి సారించాల్సిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉపాధి కల్పనలో వ్యవసాయ రంగానికి పడుతున్న భారాన్ని తగ్గించాలంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తి రంగంలో ఉపాధి అవకాశాలు పెంచుకోడానికి వీలుంటుందని చెప్పి నేను తెలియజేస్తున్నాను అధ్యక్షా. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం Food Processing పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరముంది. తద్వారా రైతులు పండించేటటువంటి పంట వృధా కాకుండా కాపాడుకోవచ్చు అధ్యక్షా. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో అదిలాబాద్, నిర్మల్ నుండి హైదరాబాదు వరకు Food Processing Industries Corridor ఏర్పాటు చేస్తామని గతంలో చెప్పారు. ఈ హామీని అమలు చేయడంలో భాగంగా ఈ స్కిల్స్ యూనివర్శిటీ బ్రాంచీలను కొన్ని జిల్లాలలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. జిల్లాలలో ఉన్నటువంటి గ్రామీణ యువతకు ఉపాధి దొరికే అవకాశముంటుంది కాబట్టి, దయచేసి కనీసం ఉమ్మడి జిల్లాలలోనైనా ఇలాంటి యూనివర్శిటీలను expand చేసి అక్కడున్నటువంటి నిరుద్యోగ యువతకు మీరు కనీసం ఇలాంటి ట్రైనింగ్ ఇవ్వడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు సమస్య పరిష్కారానికి కొంత వరకు సుగమమవుతుందని మీ ద్వారా నేను కోరుతున్నాను. ఎందుకంటే, ఈరోజు 20 లక్షలు కాదు 35 లక్షల మంది నిరుద్యోగ యువత ఉన్నట్లుగా అంచనా ఉంది. ఈ 35 లక్షల మంది యువత, మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువతను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అధ్యక్షా. హైదరాబాదులో యూనివర్శిటీ పెట్టడం కన్నా జిల్లా కేంద్రంలో కూడా యూనివర్శిటీని expand చేసుకోవడం వల్ల, వారిని కూడా ప్రోత్సహించడం వల్ల మన తెలుగువారి ప్రాంతంలో చాలా ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను.

Entrepreneurship ఆసక్తి ఉన్న యువతకు Nehru Model Youth Industrial Park ను ఏర్పాటు చేస్తామని, తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని చెప్పి మీ మ్యానిఫెస్టోలో చెప్పారు. దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలి. అలాగే ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు స్వయం ఉపాధి యూనిట్ల కోసం రూ. 19 లక్షల వరకు ఆర్థిక సహాయమందించేందుకు అంబేద్కర్ అభయ హస్తం పేరుతో గత ప్రభుత్వం అమలు చేసి దళిత బంధుకు బదులుగా సమగ్రమైన పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్

మ్యానిఫెస్టోలో చెప్పారు అధ్యక్షా. ఎస్సీ, ఎస్టీలు ఎవరైతే స్వయం ఉపాధి కోసం ఈ పథకాన్ని మీరు దీనికి అనుసంధానం చేస్తే, తద్వారా వారికి 17 లక్షల రూపాయలివ్వడం వల్ల వారి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కలిగే అవకాశముంటుంది కాబట్టి, ఖచ్చితంగా ఆ రూ. 12 లక్షలు ఎస్సీ, ఎస్టీలకు అదే మాదిరిగా బీసీలకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం ఏదైతే మ్యానిఫెస్టోలో పొందుపరిచారో, దానిని కూడా దీనికి అనుసంధానం చేసి ట్రైనింగ్ పూర్తయిన నిరుద్యోగ యువతకు ఎవరికైనా ఉద్యోగం దొరకకున్నా వారిని Self Employment Scheme క్రింద ఏదైనా కాటేజ్ ఇండస్ట్రీ వంటివి పెట్టుకోడానికి అది ఉపయోగపడే అవకాశముంది కాబట్టి దాన్ని కూడా ఒకసారి ఆలోచించాల్సిందిగా కోరుకుంటూ ఈ అవకాశమిచ్చినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(తీవ్ర అంతరాయం కొనసాగింపు)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- ఈరోజు ప్రత్యేకించి రూల్ నెం. 316..

"Whilst the House is sitting, a member:-

(viii) shall maintain silence when not speaking in the House:

(ix) shall not obstruct proceedings, hiss or interrupt and shall avoid making running commentaries when speeches are being made in the House:

(xi) Shall not shout slogans in the House:"

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

అధ్యక్షా, ఈ సభలో సీనియర్ శాసన సభ్యులు ఉన్నారు. రూల్స్ గురించి మేము ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వారిలో ఇద్దరు మంత్రులు శాసనసభ వ్యవహారాల మంత్రిగా పది సంవత్సరాలు పనిచేశారు. ఈరోజు వారు ఈవిధంగా చీప్‌గా స్లోగన్లు చేయడంపై వారి సభ్యతను గురించి తప్పకుండా ప్రస్తావన చేయాల్సి వస్తోంది. ఈరోజు వారి బిహేవియర్ చూడండి అధ్యక్షా.

రాష్ట్ర యువతకు, రాష్ట్రానికి సంబంధించిన నిరుద్యోగులకు సంబంధించిన ఉపాధి కల్పన భాగంలో చేపట్టిన ఈచర్చలో పాల్గొనాలని వారిని కోరినప్పటికీ, ఈ రాష్ట్ర యువత భవిష్యత్తు ఎటుపోయినా పరవాలేదు, నిరుద్యోగుల భవిష్యత్తు ఎటుపోయినా పరవాలేదు అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. పార్టీలు, రాజకీయాలే మీకు ముఖ్యమా అని మీరు(స్పీకర్) అనేక సందర్భాలలో వారికి అప్పీల్ చేస్తున్నప్పటికీ వారు ఈ విధంగా ప్రవర్తించడం ప్రజలందరూ చూస్తున్నారు. సభకు సహకరించాలని వారిని కోరుతున్నాను.

మీకు స్పీకరు గారు అవకాశం ఇచ్చినపుడు మాట్లాడటానికి అవకాశం ఉంటుంది. ఈరోజు మా ఎం.ఐ.ఎం. సోదరులు, బిజెపి నాయకుడు మహేశ్వరరెడ్డి గారు.. కాంగ్రెస్ మరియు బిజెపిలు సిద్ధాంతపరంగా దూరంగా ఉన్నప్పటికీ రాష్ట్ర భవిష్యత్తుపరంగా, యువత భవిష్యత్తు గురించి వారి ఆలోచనలను చెప్పడం జరిగింది. సిపిఐ పార్టీ పెద్దలు సాంబశివరావుగారు కూడా ఈ సభలో ఉన్నారు. మీ అందరి ఆలోచనలు తీసుకునే, ఈ బిల్లును ఆమోదం చేసుకుని ముందుకు వెళ్ళడం జరుగుతుంది. దయచేసి ఇప్పటికైనా యువతకు సంబంధించి మీ వాయిస్‌ను వినిపించడానికి మీరందరూ కూడా శాసనసభలో బాధ్యత గల ప్రతిపక్షంగా ఉండండి. ఏదైనా ఉంటే కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ చేయండి. ఈ సభ ఉన్నది స్లోగన్స్ ఇవ్వడానికి కాదు. యువతకు ఒక రిఫ్లెక్షన్‌గా ఉండే కార్యాచరణ తీసుకోవాలి. స్లోగన్స్ ఇవ్వడానికి ఇది ప్లాట్‌ఫాం కాదు అధ్యక్షా. దయచేసి నా యువ మిత్రులందరినీ కోరుతున్నాను. వేలాది మంది, లక్షలాది మంది యువత ఎదురు చూస్తున్నారు. వారి భవిష్యత్తు గురించి ఆలోచించకుండా ఈ విధంగా అంతరాయం చేయడం.. ఈరోజు శాసనసభ చరిత్రతోపాటు రాష్ట్రానికి సంబంధించిన యువత కూడా మీరు చేస్తున్న చేష్టలను గుర్తిస్తుంది. దయచేసి ఇప్పటికైనా అర్థం చేసుకుని సభకు సహకరించమని కోరుతున్నాను.

(ఆ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు సర్వశ్రీ కె. తారక రామారావు, హరీష్‌రావు, పల్లా రాజేశ్వర రెడ్డి, జగదీష్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు పోడియం వద్ద క్రింద కూర్చుని సిఎం డౌన్ డౌన్ అంటూ స్లోగన్లు చేయసాగారు)

SRI JAFFAR HUSSAIN (YAKUTPURA):

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ کہ آپ نے مجھے اس بل پر بات کرنے کا موقع دیا ہے۔

"The Young India Skills University Bill". Hon'ble Dy.Chief Minister Janab Mallu Bhatti Vikramarka saheb referred to this proposed University yesterday during his Budget Speech and announced that the Government of Telangana decided to establish and run Telangana Skills University in Hyderabad during this financial year in a Public Private Partnership mode. According to his statement, the objective of this University is to develop world class Skills in our youth to make them job competitive locally and globally. More details on the proposed University are provided in the Telangana Socio-Economic Outlook, 2024. This University will be located in the Engineering Staff College of India campus at Gachibowli in close proximity to IT Companies and other industries. No doubt, the initiative to establish this University is the need of the hour. But the Bill seeks to name the University as "Young India Skills University". I would request the Government that the University be named as Telangana Skills University and an Official Amendment shall be moved in this regard.

The Financial Memorandum established the total requirement of funds for the proposed University to be Rs. 389 Crores including Capital Expenditure of Rs. 50 Crores over the three years period and operating expenditure of Rs 339 Crores per annum. The cost per student will work out to Rs. 1.25 lakhs and the fee receipts will be approximately Rs. 170 Crores at the average course fee of Rs. 50,000/- per student. The remaining Rs. 169 Crores funds are to be raised from Private and State funding in the 50:50 ratio. I would suggest that the private contribution can be raised to 100% of the recruitment and raised through Corporate Social Responsibility funds of the private companies. It is also necessary to assure that the fees structure does not become a burden on the students from the Weaker Sections.

I may recall that, the then Telangana Government in United Andhra Pradesh under Sri Chandrababu Naidu saheb had established the Indian School of Business in Hyderabad under Public Private Partnership mode. But soon, this Institution had became an allied Business School in the country with high fees much beyond the capacity of the students from the poor sections. The Skills University cannot be allowed to turn into another ISB in the Public Private Partnership mode. Already Skills Development is available in the State. Department of College Education, Telangana Skills and Knowledge Centre, Jawaharlal Nehru Technology Knowledge Centre, Department of Youth Services, SETWIN, ITI, TATA, Labour and Employment Advance Technology Centre are open for technology education in Skills development. Also, Technical Education Department is running Polytechnic Colleges at Basara and Hyderabad imparting Skills Development Courses. Under TASK also, 780 colleges are introducing Skills Education. I would like the Government to refer this Bill to the Select Committee.

اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ اس بل کو Select Committee کو بھیجنا چاہئے

so that there can be wider deliberations to serve the interests of the State and the students.

مجھے اس بل پر بات کرنے کا آپ نے جو موقع دیا اس کے لئے میں آپ کا اور حکومت کا شکریہ ادا کرنا چاہتا ہوں، مگر یہ کہنا چاہتا ہوں کہ اس بل کو Select Committee کو بھیجا جانا ضروری ہے۔ بہت بہت شکریہ۔

11.00 ఉ. **శ్రీ యెన్నం శ్రీనివాసరెడ్డి** (మహబూబ్‌నగర్):- ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా Young India Skills University అనే ఒక గొప్ప కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టడం చాలా సంతోషదాయకం. బిల్లు గురించి మాట్లాడేముందు

రెండు అంశాలు ఈ రోజు తెలంగాణ ప్రజల దృష్టికి తీసుకుపోవాలి అధ్యక్షా.

వ్యక్తి కంటే ఊరు గొప్పది, ఊరు కంటే రాష్ట్రం గొప్పది, రాష్ట్రం కంటే దేశం గొప్పది. వీటన్నిటి కంటే కూడా సమాజ ఉన్నతి గొప్పది. కాని ఈ రోజు మనం ఏం చేస్తున్నాం అధ్యక్షా? ఇద్దరు మనుషులు మనస్తాపం చెందారన్న సాకుతో ఈ రోజు 30 లక్షల మంది యువత భవిష్యత్తును కాలరాసే ప్రయత్నం వీళ్లు చేస్తా ఉన్నారంటే, అధ్యక్షా ఇది తెలంగాణ ప్రజలు గమనిస్తా ఉన్నారు. ఇది మొదటిసారి కాదు అధ్యక్షా. వీళ్ల విష రాజకీయానికి తెలంగాణ యువత బలికావడం ఈరోజు మొదటిసారి కాదు. 2014 కంటే ముందే కాంగ్రెస్ ప్రభుత్వం National Framework Skills Development మీద అధ్యయనం చేసింది. ఆరోజు సోనియా గాంధీగారి నేతృత్వంలో ఉన్న యుపిఏ ఎన్నో కమిటీలు వేసింది. విశ్వ విద్యాలయాల ప్రొఫెసర్లు, వైస్ ఛాన్స్‌లర్లు, అకడమిషియన్స్‌ని పిలిచి దేశంలో విద్యా వ్యవస్థలో మార్పు చేయాలని భావించింది. అత్యధిక సంఖ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విద్యావ్యవస్థలో అట్టడుగున ఉండి, వారికి ఏదైతే gap వస్తున్నదో దానిని ఎలా కవర్ చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. దాని కొనసాగింపుగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా బిల్లు తీసుకురావడం జరిగింది. దానికి కొనసాగింపుగా, ఆ frame workకి లోబడి అనేక రాష్ట్రాల్లో, హర్యానా కావచ్చు, రాజస్థాన్ కావచ్చు, ప్రభుత్వపరంగా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించడం జరిగింది.

మరి నేనిప్పుడు ఇక్కడ కూర్చుని యువత భవిష్యత్తుకి గొడ్డలిపెట్టుగా మారిన ఈ అపోజిషన్ నాయకులని అడగదలచుకున్నాను. అన్నీ తెలుసంటారు కదా. అన్నీ ఆలోచించి, తెలంగాణ ఉద్యమంలో మీరు ఉన్నారంటారు కదా. మరి ఎందుకు ఈ పది సంవత్సరాల్లో విద్యార్థుల గురించి, వాళ్లకు నైపుణ్యం కల్పించడం గురించి ఎందుకు ఆలోచన చెయ్యలేదు అధ్యక్షా? ఇది ఖచ్చితంగా వాళ్ల ఆలోచనా విధానం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు వ్యతిరేకంగా ఉంది అని చెప్పడానికి పది సంవత్సరాల్లో వాళ్లు ఏదైతే ఏ కార్యక్రమమూ వాళ్లకోసం చేయకపోవడం అనేది చాలా స్పష్టంగా మనకు కనబడుతుంది అధ్యక్షా. నిజమే. ఒక్కో సందర్భంలో కొన్ని వ్యాఖ్యలు బాధను కలిగిస్తాయి. కాని వాటన్నిటి కంటే కూడా రాజకీయ నాయకులు అనేటోళ్లు అన్నీ దిగమింగుకొని ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజా సంక్షేమం కోసం ఒక మెట్టు దిగిన్నాడే ప్రజలు వాళ్లని హర్షిస్తారు తప్ప, కుంటిసాకులు చెప్పుకుంటూ, దేశ ప్రయోజనాలను, యువత ప్రయోజనాలను, రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టేవాళ్లను ప్రజలు క్షమించరు అధ్యక్షా. ఎందుకు వాళ్లు ఈరోజు అపోజిషన్‌లోకి వచ్చారు అధ్యక్షా? విద్యార్థుల మనోభావాలను, యువత మనోభావాలను వాళ్లు పరిగణనలోకి తీసుకోలేదు కాబట్టే వాళ్లు కోసం వచ్చి, కడుపుమండి రోడ్ల మీదికొచ్చి, మా ఉద్యోగాలు మాకియ్యరు గాని, మీరు ఒక కుటుంబంలోనే మూడు ఉద్యోగాలిచ్చుకుంటారా అని కడుపు మండి, ఉద్యమాలు చేస్తే, ఈరోజు వాళ్లు ఇక్కణ్ణుంచి అక్కడికి పోయిన విషయం వాళ్లకింకా అర్థమయితలేదు అధ్యక్షా. అయినా సరే. ఒకటి నేను గుర్తు చేయదలచుకున్నా. మహాత్మా గాంధీగారు మన జాతిపిత. అందరం కూడా వారిని ఆదర్శంగా తీసుకుంటాం. వారి అహింసా పద్ధతులను, వారు సత్యాగ్రహం చేసిన తీరును, బ్రిటిష్ నిరంకుశ పాలన నుంచి పేద ప్రజలందరినీ ఏకం చేసి, రక్తంతో, హింసతో కాదు, నిబద్ధత తోటి, నిజాయితీ తోటి, అహింసా పద్ధతుల్లోనే, ప్రపంచంలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూడా గడగడలాడించిన సామాన్య మానవుడు అద్వితీయ మహనీయుడు మహాత్మా గాంధీగారు. వారు బ్రిటిష్‌పాలకులతో రౌండ్ టేబుల్ చర్చలో పాల్గొనడానికి లండన్ వెళ్లినప్పుడు అప్పుడు అక్కడ ఒక పెద్దమనిషి ఉంటుండె. మేథావి అని బ్రిటిష్ సమాజంలో కొనియాడబడే విన్‌స్టన్ చర్చిల్ గారు ఉంటుండె అధ్యక్షా. వారు ఏమన్నారు మహాత్మా గాంధీగారి గురించి? ఈ అర్థనగ్న ఫకీరుతోటి స్వాతంత్రం ఎట్ల వస్తది? ఇటువంటి వారిని నాయకుడిగా చేసి లండన్‌కు పంపించిన భారతదేశ ప్రజలు తెలివితక్కువ వారు అని చెప్పి, మహాత్మా గాంధీగారిని అవమానించిను. భారతదేశ ప్రజల్ని అవమానించిను. అధ్యక్షా. అప్పుడు మహాత్మా గాంధీగారు ఒక్క మాటన్నారు. నా ప్రజల స్వాతంత్ర్యం కోసం, వాళ్ల

పేదరిక నిర్మూలన అనే ఆలోచన కోసం ఎన్ని అవమానాలైనా నేను సహిస్తా, నన్ను వ్యక్తిగతంగా ఎంత దూషించినా కూడా సహిస్తా, నన్ను ఫిజికల్‌గా కూడా ఎలిమినేట్ చేసినా కూడా నేను సంతోషంగా నా దేశం కోసం ప్రాణ త్యాగం చేస్తా అని చెప్పి ఆ మహనీయుడు ఆ రోజు ఆ మాటలు మాట్లాడిండు అధ్యక్షా. అదే నేను గుర్తుచేయదలుచుకున్నా. మరి ఈ రోజు మీరు నిజమైన రాజకీయ నాయకులైతే, మీరు తెలంగాణ యువత భవిష్యత్తు కోసం కొద్దిగానన్నా, వీస మాత్రమైనా ప్రేమ ఉంటే ఒక చిన్న అంశాన్ని తీసుకుని, వారి భవిష్యత్తు కోసం ఇక్కడ చర్చ జరుగుతుంటే మీరు దానిని సాకుగా చూపించి, గౌరవ ముఖ్యమంత్రిగారి మీద మీకున్న కోపాన్ని ఈ విధంగా బహిర్గతం చేయడం అనేది 30 లక్షల మంది నిరుద్యోగ యువతకు మీరు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పడానికి ఇంతకంటే ప్రబలమైన సాక్ష్యం అవసరం లేదు అధ్యక్షా.

అలాగే ఈ స్కిల్స్ యూనివర్శిటీ అనేది నైపుణ్యాన్ని వృద్ధి చేసేది నిన్న, మొన్న వచ్చింది కాదు అధ్యక్షా. మన సంస్కృతిలో భాగం అది. ఐదువేల సంవత్సరాల నుండి కూడా మన పెద్దలు ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, సమాజంలో ఉన్న అన్ని వృత్తుల వారికి నైపుణ్యం అందజేయాలని తక్షశిల విశ్వ విద్యాలయం పెట్టారు, నలంద విశ్వ విద్యాలయం పెట్టారు. అక్కడ వేదాలు, లిటరేచర్‌తో పాటుగా కుల వృత్తుల ఆధారంగా జీవనం గడుపుకునే కోట్లాది మంది ప్రజల నైపుణ్యాలను పెంచాలని ఆరోజే నిర్ణయం తీసుకుని, ఎంతోమంది అధ్యాపకులను భారతదేశ వ్యాప్తంగా తీసుకొచ్చి, ప్రజలను అభివృద్ధి చేసి, మనకు తరతరాలుగా వస్తున్న మన జాతి సంపదను, మన నైపుణ్యాన్ని భావి తరాలకు అందించే కార్యక్రమం చేసిన్రు అధ్యక్షా.

ఈరోజు ఎవరు నష్టపోతున్నారు అధ్యక్షా? బ్రిటీష్‌వాళ్లు తీసుకొచ్చిన ఈ విద్యా వ్యవస్థలో నష్టం ఎవరికి జరుగు తుంది అధ్యక్షా? సమాజంలో ఉన్నతంగా ఉన్నవాళ్లు, డబ్బున్న వాళ్లు, వాళ్లకి ఏ నష్టం జరగడం లేదు. ఎవరికి నష్టం అంటే వేల సంవత్సరాలుగా కుల వృత్తులను నమ్ముకొని, చాలీచాలని జీతంతో, ఆకలి కడుపులతో అలమటించిన పేద వర్గాలకు నష్టం జరిగింది. వాళ్లు కంప్యూటర్ ఎడ్యుకేషన్ నేర్చుకోలేరు, ఇంజనీరింగ్ కాలేజీల్లో వాళ్లకు అడ్మిషన్లు రావు. మరి వాళ్ల నైపుణ్యం అంతా అడవిగాచిన వెన్నెల అయిపోతుంది అధ్యక్షా. అందుకే ఈ స్కిల్స్ యూనివర్శిటీలు వాళ్ల నైపుణ్యాలను వెలికితీస్తాయి. చాలా అద్భుతంగా మన గౌరవ మంత్రి శ్రీధర్‌బాబు గారు, మన గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతోటి ఐఐటి మోడల్‌ని, ఐఎస్‌బి మోడల్‌ని, అలాగే వివిధ రాష్ట్రాల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌ల్లో పెట్టిన స్కిల్స్ యూనివర్శిటీలను అధ్యయనంచేసి, వాళ్లు ఏ విధంగా ఆ యూనివర్శిటీలను నడుపుకుంటున్నారో సమీక్షచేసి, రిపోర్టులు తెప్పించుకుని, మన తెలంగాణకు దానిని అన్వయించుకొని, భవిష్యత్తులో ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల బిడ్డలు స్కిల్స్ లేని కారణంగా ఉద్యోగాలు కోల్పోకూడదు అనే ఒక గొప్ప ఆలోచనతోని ఈ మంచి కార్యక్రమాన్ని మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదలుపెట్టింది అధ్యక్షా.

ఈరోజు మన స్కిల్స్ యూనివర్శిటీకి ఎలాంటి నిధుల కొరత రాదు. గొప్ప మనసుతోటి, కార్పొరేట్ వాళ్లను పిలిచి, అప్పనంగా అప్పచెప్పే మన భూములను, ఈరోజు 57 ఎకరాలను ఈ స్కిల్స్ యూనివర్శిటీకి కేటాయించి, రేపు భవిష్యత్తులో అక్కడ బ్రహ్మాండంగా స్కిల్స్ యూనివర్శిటీని డెవలప్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు మన గౌరవ ముఖ్యమంత్రిగారు. ఇంకొక వినూత్నమైన ప్రక్రియ ఏంటంటే అధ్యక్షా, 7 సెగ్మెంట్స్‌ని ఐడెంటిఫై చేసిన్రు. ఇంతకుముందు మంత్రివర్యులు శ్రీధర్‌బాబుగారు చెప్పారు. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్.. ఈరోజు దేశంలో అనేక ఉద్యోగాలు ఈ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ రంగంలో వస్తున్నాయి. ఒక చిన్న ఉదాహరణ మీకు చెబుతా అధ్యక్షా. బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్ష జరుగుతుంది. చాలా తక్కువ మంది మన రాష్ట్రం నుండి ఆ పరీక్షల్లో పాల్గొంటుంటారు. చాలా తక్కువ మందికి ఆ ఉద్యోగాలు వస్తాయి. కాని కొన్ని రాష్ట్రాల్లో చాలా ప్రత్యేకంగా వాటి మీద కోచింగ్ తీసుకుని, ఆ బ్యాంకింగ్ సర్వీసెస్ జాబ్స్ వాళ్లు పొందుతున్నారు. మన పిల్లలు వెనకబడొద్దని చెప్పి ఎస్‌బిఐ వాళ్లను ఆహ్వానించి, వాళ్లకు ఇందులో భాగస్వామ్యం కల్పిస్తున్నారంటే ఎంత దూరదృష్టితో ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందో మనం తెలుసుకోవాలి అధ్యక్షా.

అలాగే రిటైల్ వ్యవస్థ గురించి కూడా ఒక ప్రత్యేకమైన విభాగం ఏర్పాటుచేసి, దానికి సంబంధించిన వ్యక్తులను కూడా యూనివర్శిటీలో భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నారు. ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నది ఈ రిటైల్ రంగం అధ్యక్షా. కొన్ని కోట్లమంది ఉద్యోగాల కల్పనకు దాంట్లో అవకాశం ఉంటుంది. కాని మన పిల్లలకు అందులో స్కిల్స్ లేదు. కాబట్టి మన పేద ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ పిల్లలకు ఆ రిటైల్ రంగంలో వచ్చే లక్షలాది ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని చెప్పి, ఒక దూరదృష్టితో 360 డిగ్రీల కోణంలో ఆలోచన చేసి, వారి భాగస్వామ్యం కూడా ఈ స్కిల్స్ యూనివర్శిటీలో కల్పించడం జరిగింది.

అలాగే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు కొన్ని వేల ఉద్యోగాలను కల్పిస్తుంది భారత ప్రభుత్వం. కాని మన ప్రాంతం నుండి ఆ ఉద్యోగాలకు పోయేవారి సంఖ్య చాలా తక్కువ. ఇటువంటి ఎన్నో అంశాలను ఆలోచన చేసి, ఒక సమగ్రమైన బిల్లును ఈరోజు శాసన సభలో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు ప్రవేశపెడతా ఉంది. అందుకే ఇదొక చరిత్రాత్మకమైన ఘట్టంగా మనం అభివర్ణించుకోవచ్చు. ఈ బిల్లును పాస్ చేసే సమయంలో మేమందరం కూడా ఇక్కడ ఎం.ఎల్.ఎ.లుగా ఉండడం మా పూర్వజన్మ సుకృతం అధ్యక్షా. ఈ బిల్లులో పార్టిసిపేట్ చేయడం కూడా మా పూర్వజన్మ సుకృతంగా మేము భావిస్తున్నాము. రేపు మా గౌరవ ముఖ్యమంత్రిగారు అమెరికా పర్యటన చేస్తా ఉన్నారు అధ్యక్షా.

11.10 ఉ. రైల్వే స్టేషన్‌లో బుల్లెట్ ట్రెయిన్ పోతుంటే సెల్ఫీలు తీసుకోవడానికి ఆ కార్యక్రమాలను ఉపయోగించడం లేదు వారు. అక్కడున్న 5 లక్షల మంది ప్రవాస తెలుగు బిడ్డలందరూ కూడా తిరిగి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఇక్కడున్న పేద విద్యార్థులకు మెంటార్స్‌గా ఉండాలని, వారి కోసం భవిష్యత్తులో మంచి మార్గం చూపడానికి వారు ఒక అన్న లాగా, ఒక తమ్ముడిలాగా, మేనమామలాగా, తండ్రిలాగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని, అనేక రకాల పెట్టుబడులను ఈ రాష్ట్రంలోకి తీసుకురావాలన్న మంచి సంకల్పంతో పరిశ్రమల శాఖ మంత్రిగారు, వీరు చర్చించి గౌరవ ముఖ్యమంత్రిగారు అమెరికా పర్యటనకు వెళుతున్నారు అధ్యక్షా.

(ఈ దశలో బీఆర్ఎస్ సభ్యులు .. సిఎం డౌన్ డౌన్, సిఎం డౌన్ డౌన్ అని స్లోగన్స్ ఇచ్చారు.)

తెలంగాణ ప్రజలకు, ఇక్కడున్న సోదరులకు, స్కిల్స్ డెవలప్‌మెంట్ వల్ల మనకు వచ్చే లాభాల గురించి చెప్పాల్సిన బాధ్యత ఈరోజు మా అందరి మీద ఉంది. ఈరోజు ఉన్న చదువులు తెలంగాణ విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడానికి పనికి రావడం లేదు. అందుకని పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగులు, టెక్నాలజీ వంటి విషయాలలో స్కిల్స్ సెట్‌ను అందించాలన్న మన లక్ష్యమే ఒక పెద్ద అడ్వాంటేజ్ అవుతుంది. నేటి పోటీ ప్రపంచంలో ఇతర రాష్ట్రాల విద్యార్థులు కూడా పోటీపడుతున్నందున వారి కంటే కూడా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఎక్కువ నైపుణ్యాలను కలిగి ఉండాలని, ఆ నైపుణ్యాలను అందించే కార్యక్రమం స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఎంత పెద్ద ఇంజనీరింగ్, డాక్టర్ చదువులు చదివినా, గుట్టల గుట్టల పుస్తకాలు చదివినా, ఎన్ని రీసెర్చ్‌లు చేసినా వారికి ప్రాక్టికల్ అనుభవం లేకుంటే ఆ వృత్తులలో రాణించలేరు అధ్యక్షా. నేడు ఇంటర్, డిగ్రీ, పీజీలు చదువుతున్న పిల్లలకు కంపెనీలలో, పరిశ్రమలకు సంబంధించి తీసుకొచ్చిన యంత్రాల పనితీరు, మ్యాన్యుఫ్యాక్చర్ రంగాలలో ప్రపంచంలో వస్తున్న మార్పులకనుగుణంగా వాటిపై ప్రత్యక్షంగా Exposure వచ్చే విధంగా చూడాలి. కానీ అటువంటి కార్యక్రమం గత పది సంవత్సరాలుగా జరగలేదు. ఈ స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ITI, Engineering Colleges, Rural Engineering Colleges, Polytechnic Colleges వీటన్నింటిని కూడా దానికి అనుబంధంగా ఒక వ్యవస్థను నిర్మాణం చేసి కేవలం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల చుట్టూ మన యువతను తిప్పి, తిప్పి, గత పది సంవత్సరాలలో చాలా నష్టం జరిగింది. మేము ఆ రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తూనే మిగిలిన లక్షలాది మంది విద్యార్థులకు తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా ఒక నైపుణ్యాన్ని అందించాలనే గొప్ప

ఆలోచనను మేము చేస్తూంటే, ఇద్దరు వ్యక్తుల కోసం యువతను పణంగా పెట్టడానికి వారు చేస్తున్న రాజకీయ కుట్రలను, చేష్టలను తెలంగాణ సమాజం చూస్తోంది అధ్యక్షా.

అదే విధంగా మనం బిల్‌గేట్స్, స్టీవ్ జాబ్స్, టాటా, బిర్లాల గురించి మాట్లాడుకుంటాము. కానీ మన రాష్ట్రంలో మన విద్యార్థులకు ఎంటర్‌ప్రెన్యూర్ స్కిల్స్‌ను అందించకుండా, ఆ స్థాయిలో ఉండాలని ఎందుకుని గత పది సంవత్సరాలుగా ఆలోచనలు చేయలేదు. ఈ స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా సొంత కాళ్ల మీద నిలబడి తన ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా తనే పది మందికి ఉద్యోగాలను కల్పిస్తానన్న ఒక ఆత్మ స్థైర్యాన్ని తెలంగాణ పిల్లలకు వాళ్ల మైండ్‌లో చొప్పించడానికి ఈ స్కిల్స్ యూనివర్సిటీ అనేది దోహదపడుతుంది అధ్యక్షా.

ఈరోజు 179 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా, రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండేది. రూరల్ ఇంజినీరింగ్ కాలేజీలు చాలా వరకు మూతపడగా, కొన్ని హైదరాబాదుకు షిఫ్ట్ అయ్యాయి. ఎందుకు ఆ విధంగా మూతపడ్డాయంటే గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఇంజినీరింగ్ చదువుకున్న తదుపరి వారికి బయట ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీ కలుగడం లేదు. సిటీలో ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థులతో మా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు పోటీ పడలేక, ఇంటర్వ్యూలలో ఇంగ్లీష్‌లో సమాధానాలు చెప్పలేక ఆత్మన్యూనత భావంతో సరిగా ఇంటర్వ్యూ ఫేస్ చేయలేకపోయినందున వారికి ఉద్యోగాలు రాలేదు. ఆ రిజెక్షన్‌తో ఉద్యోగాలు దొరకక చాలా మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అందుకని ఈ స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా గ్రామీణ స్థాయిలో రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలు, రూరల్‌లో పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటిఐ సెంటర్లలో నైపుణ్యాన్ని నేర్చుకుంటున్న మా పేద విద్యార్థులందరికీ కూడా స్కిల్స్ సెట్స్‌ను మా స్కిల్స్ యూనివర్సిటీల ద్వారా, దాని అనుబంధ సంస్థల ద్వారా వాళ్లకు impart చేసి పట్టణాలలో చదువుకున్న విద్యార్థుల కంటే మెరుగ్గా వారి performance తో వారికి జాబ్స్ వచ్చేటట్లుగా ఈ స్కిల్స్ యూనివర్సిటీ కేంద్రంగా అనేక కార్యక్రమాలను డిజైన్ చేసే అవకాశం ఉంది అధ్యక్షా.

(తెలంగాణ ఆడ బిడ్డలకు సిఎం క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు స్లోగన్స్ చేశారు.)

మా రేవంత్ రెడ్డి గారి ఆలోచనలో నుండి మొలకెత్తి, శ్రీధర్ బాబు గారి నైపుణ్యంతో మనం బిల్లుగా పెట్టుకుంటున్న సందర్భంలో, నిన్న ఒక పెద్ద కంపెనీ వారితో 50 ఎకరాలు కేటాయించుకున్న విషయాన్ని వారికి తెలిపితే, వారు మేము కూడా ఆ ప్రక్రియలో భాగస్వాముల మవుతామని ఎంత పెట్టుబడి అయినా మేము సిఎస్ఆర్ క్రింద పెడతామని మీ ముఖ్యమంత్రిగారికి, మీ ఐటీ శాఖ మంత్రి గారికి మా తరఫున ఒక రిక్వెస్ట్ చేయమనే ఆలోచనను చెప్పారు. ఈ విధంగా కంపెనీలు ముందు కొస్తున్నాయి. అంటే ఒక చిన్న విత్తనం నాటే ముందు అది ఒక చెట్టుగా ఎంత పెద్దది అవుతుందన్న విషయం మనకు తెలియదు. ఈరోజు ఈ స్కిల్స్ డెవలప్‌మెంట్ అనే విత్తనాన్ని నాటి అది మహావృక్షమయి లక్షలాది మంది తెలంగాణ విద్యార్థులకు భవిష్యత్ దర్శనము చేసి భవిష్యత్తులో పునాదిగా మారుతుందని ఇంత గొప్ప ఆలోచన మన శాసన సభలో మన ముఖ్యమంత్రిగారు, మన ఐటి మంత్రిగారు చేయడమనేది మనందరికీ కూడా గర్వకారణమని తెలియజేస్తున్నాను.

(బీఆర్ఎస్ సభ్యులు.. ముఖ్యమంత్రి అహంకార వైఖరి నశించాలని నినాదాలు చేశారు.)

గౌరవ బీజేపీ శాసన సభ్యులైన మహేశ్వర రెడ్డిగారు ఈ బిల్లుకు సంబధించి కొన్ని విషయాలను చెప్పి పూర్తి మనస్సుతో దీనిని స్వాగతించి, మద్దతునిస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. వారు రాజకీయాలలోకి పోదలుచుకోలేదు. ముఖ్యమైన గౌరవ అపోజిషన్ పార్టీ ఎన్ని ఎత్తులేసినా, ఎన్ని జిత్తులేసినా, ఎన్ని టెంప్టింగ్ ఆఫర్స్ ఇచ్చినా, వారు తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ యువత కోసం నిలబడినందున వారికి, వారి పార్టీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

మనలో మనం పంచాయితీలు పెట్టుకోవడానికా మనం ప్రత్యేక తెలంగాణను తీసుకొచ్చుకున్నాము? మన పిల్లల భవిష్యత్తు కోసం, సమాజం కోసం మనం ఏకం కావడం మనందరి బాధ్యత కావాలి. ఈరోజు ఈ సభ ద్వారా నేను చెప్పదలుచుకున్నదేమంటే మన రాజకీయాలు, అసెంబ్లీలో మన చాణక్యము, మన తెలివితేటలు, ఎన్ని జిత్తులు చేసినా, ఎన్ని ఎత్తులేసినా, ఎవరిని కించపరిచినా, ఏం మాట్లాడుకున్నా, మీడియా చిట్‌చాట్‌లో ఏం చెప్పుకున్నా కేవలం ఈ ఒక్కరోజే హెడ్‌లైన్స్‌గా ఉంటాయి. రేపు మరిచిపోతారు. కానీ, ఈ భూమి మీద, ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో నా అనుభవంలో శాశ్వతంగా నిలిచిపోయేది చెట్టు, విద్య అధ్యక్షా. చెట్టును కాపాడుకుంటే అది మనల్ని కాపాడినట్లు, మన పిల్లలకు విద్యను అందిస్తే వారు భవిష్యత్తులో కుటుంబాన్ని, ఊరిని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుతారు.

చెట్ల విషయానికి వస్తే వన మహోత్సవాలను చేసుకుంటున్నాము. గత ప్రభుత్వాలు కోట్లలో చెట్లను నాటామన్నారు. దానిలో అవినీతి తప్ప చెట్లు కనపడలేదు. కానీ నేడు 75వ వన మహోత్సవాన్ని బ్రహ్మాండంగా, ప్రాక్టికల్‌గా ప్రభుత్వ కార్యక్రమంగా చేసుకుంటున్నాము. మన విద్యార్థులను, మన పిల్లలను కాపాడుకునే అవకాశం వచ్చింది కాబట్టి, వారి భవిష్యత్తు కోసం ఒక స్కిల్స్ యూనివర్సిటీని హైదరాబాదు అనుసంధానంగా రేపు రాబోయే అనేక కార్పొరేట్ సంస్థల మధ్యలో మన గ్రామీణ ప్రాంత విద్యార్థులు తల ఎత్తుకొని ఈ స్కిల్స్ డెవలప్ చేసుకున్న తరువాత ఆ కంపెనీలలో ఉద్యోగాన్ని చేస్తానన్న ఆత్మస్థైర్యాన్ని నింపడానికి ఒక బ్రహ్మాండమైన ఎకో సిస్టమ్‌ను మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేస్తున్నారు. చాలా విషయాలు ఇంక తెలంగాణ ప్రజలకు తెలియవు. వారితో మా శాసన సభ్యులు కలిసి మాట్లాడుతున్న సందర్భంలో వారి ఆలోచనలు ఆవిష్కరిస్తుంటే వారికి మా ఉప ముఖ్యమంత్రిగారు, మా ఇండస్ట్రీస్ మినిస్టర్ గారి సహకారము, ఆలోచనలతో ఒక అద్భుతమైన భవ్య, నవ్య తెలంగాణకు ఈరోజు శ్రీకారం చుట్టబడుతోంది.

మాటలు కోటలు దాటాయి, కానీ చేష్టలైతే గడపలు దాటలేదని గత 10 సంవత్సరాలలో చాలా మాటలు చెప్పారు. అందుకే మా యువకులు తిరస్కరించి ఈరోజు అక్కడ కూర్చోబెట్టినప్పటికీ వారికి బుద్ధి రాలేదు. అది వారిష్టం అధ్యక్షా. 2016లో శ్రీకారం చుట్టిన విశ్వకర్మ స్కిల్స్ యూనివర్సిటీని ఈరోజు హర్యానాలో పెట్టుకున్నారు. అందులో దాదాపు 20 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణను ఇప్పించడం ద్వారా వారందరూ బ్రహ్మాండంగా ఉద్యోగాలు చేసుకుంటున్నారు.

(సిఎం డౌన్ డౌన్, సిఎం డౌన్ డౌన్.. అని బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేస్తున్నారు.)

అదే విధంగా రెండు, మూడు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలో పబ్లిక్ ఫండింగ్ మరియు కొంత ప్రైవేటు ఫండింగ్‌తో చేయడం వల్ల అన్ని అద్భుతాలు చేస్తున్నాయి. అలాగే ప్రైవేటు సెక్టార్‌లో స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలు రావడం వల్ల కొన్ని వేల మంది ఉపాధి పొందుతున్నారు. గత పది సంవత్సరాలలో గొప్పలు చెప్పడమే తప్ప కనీసం స్కిల్స్ డెవలప్‌మెంట్ కోసం ప్రైవేటు యూనివర్సిటీ కూడా రాకపోవడం దురదృష్టం. కనీసం ఆ విధంగా వచ్చి ఉంటే కొంతమంది విద్యార్థులకన్నా వృత్తి నైపుణ్యం పెరిగి జాబ్‌లు చేసుకునేవారు. మా అమ్మాయి అడ్మిషన్ కోసం నేను పూణేకి వెళ్లడం జరిగింది.

11.20 ఉ. అధ్యక్షా, అక్కడ నేను Symbiosis Skills & Professional Universityకి ప్రత్యేకంగా వెళ్ళడం జరిగింది. దానిని 2017లో ఎస్టాబ్లిష్‌చేయడం జరిగింది. ఇప్పటిదాకా 5 వేల మంది పిల్లలను సమాజానికి అందించగలిగారు. కానీ, క్యాంపస్ మొత్తం కలిపితే, దాదాపు 12 ఎకరాలు ఉంటుంది. ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు 57 ఎకరాల క్యాంపస్‌ను మన 30 లక్షల నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి భవిష్యత్తులో ఆశ, నమ్మకాన్ని కల్పించడానికి 57 ఎకరాల క్యాంపస్‌ను నిర్మించబోతున్నారు. వారు ఇంకోమాట చెప్పడం జరిగింది. అవసరమైతే ఇంకా ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. మల్టీపుల్ క్యాంపస్‌లను కూడా చేసుకుందామని చెప్పారు.

దానికి అనుగుణంగానే ఇండస్ట్రీస్ మంత్రి గౌరవ పెద్దలు శ్రీధర్ బాబు గారు గచ్చిబౌలి క్యాంపస్‌ను అసోసియేటెడ్ అనుబంధ క్యాంపస్‌గా వాడుకోవచ్చు అన్న వారి సంకల్పాన్ని, ఉద్దేశాన్ని ఈ సభ ముందు పెట్టడం జరిగింది. ప్రతి జిల్లాలో కూడా ఒక అనుబంధ క్యాంపస్ ఖచ్చితంగా వచ్చి తీరుతుంది. యువతను వారి కాళ్ళ మీద నిలబట్టాలనేదే మా ఉద్దేశం. ఉద్యోగాలు రావాలని ధర్నాలు చేసే బదులు నేనే పదిమందికి ఉద్యోగాలు కల్పిస్తాననే సంకల్పాన్ని నింపడానికి ఈ స్కిల్స్ యూనివర్సిటీని ఇక్కడకు తీసుకొస్తున్నారు.

మొన్న ఫైనాన్స్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ఎవరి గురించి మాట్లాడాము. బడ్జెట్‌లో ప్రతి దగ్గర ప్రతి పేజీలో ముఖ్యమైన కేటాయింపులో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని ఆవిష్కృతం చేశారు. అవి వీరికి కనపడలేదా? ఏమిటంటే, బాబా సాహెబ్ గారి ఆలోచన విధానాన్ని మన రాష్ట్ర బడ్జెట్‌లో స్పష్టంగా అందరికీ కనపడుతున్నాయి కానీ, మన గౌరవ ప్రతిపక్ష సభ్యులకు గంట సేపు విద్యుచ్ఛక్తి పోయింది, అర్ధగంట కరెంట్ కట్ అయిపోయింది, ఇంకొకరికి పెన్షన్ రాలేదు. ఇవేనా అధ్యక్షా, మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్ళే అంశాలు? ఎలక్ట్రిసిటీ రావలసిందే కాని, అర్ధగంట కరెంట్ కట్ అయిపోతే కొంపలు మునుగుతాయా? చెప్పమనండి. గుండెల మీద చేయి వేసుకొని చెప్పమనండి. నెలరోజుల్లో ఇచ్చే పెన్షన్ 15 రోజులు లేటు అయితే ప్రళయం ఏర్పడుతుందా? బ్రహ్మాండం బద్ధలవుతుందా? నాకేమి అర్థం కావట్లేదు. వాళ్ళేమో గొప్పగా ప్రతిరోజు లెక్క చూసి ఇచ్చినట్లు మాట్లాడుతుంటే, తెలంగాణ సమాజం నవ్వుతోంది. కానీ, ఈరోజు నిజంగా నష్టం ఎవరికి జరిగింది? ఈరోజు 10 సంవత్సరాలు విద్యను నిర్లక్ష్యం చేస్తే, లక్షలాది మంది నైపుణ్యం లేక రోడ్డున పడి, ఉద్యోగాల కోసం అడుక్కుతినే పరిస్థితి వచ్చింది. కానీ, ప్రపంచంలో ఏం జరుగుతోంది? జాబ్ మార్కెట్ ఎలా ఉంది? ఎక్కడ నైపుణ్యం ఉందో, అక్కడికి పరిగెత్తుకొని కార్పొరేట్ కంపెనీలు వస్తున్న సందర్భం.., ఇక్కడనే కాదు విదేశాల నుండి కూడా వచ్చి ఆ స్కిల్స్ పవర్ మాకు కావాలనే సందర్భంలో పదేళ్ళ విలువైన సమయాన్ని వృధా చేసి తెలంగాణ యువతను వెనక్కి నెట్టేశారు. దీని గురించి ఇంకా వారు ఆలోచన చేయడం లేదు. ఇంకా ఒకరిద్దరికి మనస్తాపం చెందారని చెప్పి, ఈరోజు ఇంత గొప్ప కార్యక్రమం మనం చేస్తుంటే, సరే, మీరు మద్దతివ్వకండి. కనీసం విలువైన సూచనలివ్వండి. మేము తీసుకుంటామంటే దానిని కూడా మీరు వెటకారంగా మాట్లాడుతుంటే, మా తెలంగాణ యువకులు చూస్తున్నారు. గతంలో మీరు ఏం చేశారు? ఒక్కొక్క బలిదానం.., మీరు కుర్చీలో కూర్చోడానికి మీ ఉచ్ఛ ఆకాంక్షల కోసం, ఒక్కొక్క బలిదానాన్ని, ఒక్కొక్క మెట్టుగా మీరు వాడుకొని ఆ కుర్చీ వరకు పోయిన ఉదంతాన్ని తెలంగాణ సమాజం గమనించింది. కాబట్టి, మీ మాటల్లో ఉన్న డొల్లతనాన్ని వారు తెలుసుకున్నారు కాబట్టే, కనీసం ఉస్మానియా యూనివర్సిటీలో మీకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వని దౌర్భాగ్యమైన పరిపాలన ఆరోజు ఉండేదని మీరు మరిచిపోతున్నారని ఈ సభా వేదిక ద్వారా తెలంగాణ ప్రజలకు చెప్ప దలచుకున్నాను.

అలాగే, 10 సంవత్సరాల్లో మనకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు ఎన్ని వచ్చాయి? మళ్ళీ లెక్కలు సరిగ్గా ఉండాలంటారు. లెక్కలు కరెక్టుగా గుమస్తాలు చేస్తారు. ఆలోచనపరుడు, రాజనీతిజ్ఞుడు ఒక ఆలోచన సమాజంలో ప్రవేశపెట్టి దానిని పెంచి లక్షల, కోట్ల మందికి ఉపయోగపడే కార్యక్రమం చేస్తరు తప్ప, ఈ లెక్కలు తీసుకొని ఈ తప్పుంది, అది కరెక్ట్ ఉందని ఏ రాజకీయ నాయకుడు ఆలోచన చేయరు. కానీ శాసనసభలో జరిగేదేంటి? దాంట్లో మీరు లెక్కలు తప్పు చెప్పారు, దీంట్లో ఒక లక్ష రూపాయలు తక్కువ అని అన్నారంటే, మనం ఉన్నది ఇందుకు కాదు. ఆ లెక్కలు సరిచూడడానికే గుమస్తాలుంటారు, వారిపై పెద్ద అడ్మినిస్ట్రేషన్ ఉంటుంది. కాని, ఒక రాజకీయ నాయకుడు చేయవలసింది, మన ప్రజల భవిష్యత్తు కోసం ఎటువంటి వినూత్నమైన కార్యక్రమాలు చేయాలి, ఏం ఆలోచన చేస్తే లక్షలాది, కోట్లాది మంది రాష్ట్ర ప్రజల, దేశ ప్రజల జీవితాలు బాగుపడతాయని ఆలోచన చేయాలి. కానీ, మా గౌరవ ప్రతిపక్ష సభ్యులకు అటువంటి ఆలోచన చేసే ఉద్దేశం లేదు. 10 సంవత్సరాల్లో కనపడలేదు. కనీసం అపొజిషన్‌లోనైనా

తమ నిర్ణయాలను, విధానాలను మార్చుకొని నిజమైన తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తున్నారంటే, ఇక్కడ కూడా ఇంత ముఖ్యమైన బిల్లు ప్రవేశపెడుతుంటే, వారు చేస్తున్న ఈ విన్యాసం ఖచ్చితంగా ప్రజలకు తెలపాలి. నేను గౌరవ అధ్యక్షుల వారికి చెప్తాను. ఇవన్నీ లైవ్‌లో తెలంగాణ ప్రజలకు చేరేట్లు చూడాలని నేను తమరిని కోరుతున్నాను. ఇంకొక మాట.. 5 ఇంజనీరింగ్ కళాశాలలు ప్రభుత్వ పరంగా వచ్చాయి. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా ఉన్నాయి. ఒక కొత్త మహిళా యూనివర్సిటీ రాలేదు కానీ ఏం వచ్చాయంటే, అనురాగ్ యూనివర్సిటీ వచ్చింది., మల్లారెడ్డి యూనివర్సిటీ వచ్చింది. కానీ, ఒక్క స్కిల్స్ సెంటర్ రాలేదు. అది వారికి విద్యపై ఉన్న ఆలోచన, అవగాహన వారికున్న చిత్తశుద్ధి. వీటన్నింటిని రూపుమాపుతూ, 10 సంత్సరాల నిర్లక్ష్యాన్ని కవర్ చేయాలంటే, మేము చాలా ఫాస్ట్‌గా యాక్ట్ చేయాల్సి వచ్చింది. అందుకే మూడవ శాసన సభలోనే ఒక నిర్ణయాత్మకమైన బిల్లును ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మా మంత్రి వర్గసహచరులు చాలా తక్కువ వ్యవధిలో రీసర్చ్ చేసి, నిపుణులతో సంప్రదించి ఒక అద్భుతమైన బిల్లును మన యువత భవిష్యత్తును రాబోయే10 సంవత్సరాల్లో తలరాతలు మారే విధంగా, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపే విధంగా స్కిల్స్ డెవలప్‌మెంట్ బిల్లును ఈరోజు ప్రవేశపెట్టుకుంటున్నాము.

ఒక్క విషయం చెప్పి నేను ముగిస్తాను. అందెశ్రీ రాష్ట్ర గీతంలో రెండు పంక్తులు రాశారు. వారు ఏ రోజు కూడా దాన్ని చదవలేదు. కానీ, తెలంగాణ ప్రజలు వేలసార్లు, లక్షల సార్లు మననం చేసుకున్నారు. దానిలో ఏమని రాశారంటే, 'బడుల గుడులతో పల్లెల ఒడలు పులకరించాలి, విరిసే జన విజ్ఞానం నీ కీర్తిని పెంచాలి'. మరొకసారి రిపీట్ చేస్తాను వారు చూడాలి, వినాలి. 'బడుల గుడులతో పల్లెల ఒడలు పులకరించాలి, విరిసిన జన విజ్ఞానం నీ కీర్తిని పెంచాలి'. మా బడ్జెట్‌లో స్కిల్స్ డెవలప్‌మెంట్ బిల్లును ప్రవేశపెట్టడంలో అది ముమ్మాటికి కనపడుతుంది. ఆ రోజు తెలంగాణ ఉద్యమంలో మేధావులు మాకు ఏ గైడ్‌లైన్స్ ఇచ్చారో, వాటిన్నింటిని కూడా మననం చేసుకుంటూ, వాటిని ఆచరణలో తీసుకొచ్చే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, తెలంగాణ కోసం సింహం నోట్లో తలపెట్టిన అని మళ్ళీ, మళ్ళీ చెప్పుకునే వ్యక్తులు ఒక రైల్వే స్టేషన్ కేసును ఉపసంహరించుకోవడం కోసం నేను పాల్గొనలేదని చెప్పి ఈ కేసును వెనక్కి తీసుకున్న పిరికి వాళ్ళు, ప్రతిపక్షస్థానంలో కూడా ప్రజలిచ్చిన బాధ్యతను నిర్వర్తించలేని అసమర్థులు ఈరోజు ఇక్కడ ప్రతిపక్షస్థానంలో ఉన్నారు. కాబట్టి వాళ్ళకు ధీటుగా గడిచిన 10 సంవత్సరాల కాలయాపనను ఈరోజు ఖచ్చితంగా వేగవంతం చేసి మా పిల్లలకు విజ్ఞానాన్ని, బడులను అందించి తెలంగాణ కీర్తిని పెంచే కార్యక్రమం చేస్తున్నాము. అందుకు ఈ బిల్లు మొదటి మెట్టు అవుతుంది. మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు శ్రీ మదన్ మోహన్ రావు ఎమ్మెల్యే గారి పుట్టిన రోజు సందర్భంగా ఈ సభ వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ..స్పీకర్ గారూ, న్యాయం చేయాలి అంటూ నినదించసాగారు.)

డా. పాల్వాయి హరీష్ బాబు (సిర్పూర్):- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ disturbance నుంచి మనం సభా కార్యకలాపాలను నడుపుకోవాలంటే, అందరూ ఒకసారి హెడ్‌ఫోన్స్ పెట్టుకుంటే, చాలా వరకు ఆడిబులిటీ అనేది ఇంప్రూవ్ అవుతుంది. దయచేసి హెడ్‌ఫోన్స్ పెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. I symphathize with you, but this is not the way. The Young India Skills University in the public and private partnership in the State of Telangana consideration పరిశీలనకు వచ్చిన తరువాత, నేను ఈ బిల్లును రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి గారికి, శ్రీధర్ బాబు గారికి, మంత్రి వర్గానికి, అధికార యంత్రాంగానికి మనస్ఫూర్తిగా శుభాభివందనాలు తెలుపుతూ, స్కిల్స్ యూనివర్సిటీ స్థాపనను బిజెపి పార్టీ తరఫున మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

Before going into the discussion, I would propose the following Amendments to the Bill. Pg.No.15 of the Telangana Gazette లో 15వ పేజీ చాప్టర్ నెంబర్.3 Management of the University లో 12th point, the Governor or the Chief Minister shall be the Chancellor of the University. I request you to reconsider this decision. మనమందరం చూశాము. ఎప్పుడైనా గవర్నర్ గారే అన్ని యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఉన్నారు. కాబట్టి, I request you to amend this, let Governor being the Constitutional Head of the State, he be the Chancellor of the University. In page No. 20, Chapter No. 4, in the authorities of the University, Constitution of the Board of Governors point No. 22, the governing body of the University shall consists of at least 15 members including the following members namely Chairperson of the Board. I request you to consider appointing an eminent personality from the industry as a Chairman. He will add value to the institution. Let it be eminent personalities like Anand Mahindra, B.V.R. Mohan Reddy వంటి నిష్ణాతుల్ని ఈ సంస్థకు జోడిస్తే, value addition క్రింద యూనివర్సిటీకి అక్కరకు వస్తుందని మనస్ఫూర్తిగా మిమ్మల్ని కోరుతున్నాను.

11.30 ఉ.

(ప్రతిపక్ష బీఆర్ ఎస్ సభ్యులు వెల్ వద్ద కూర్చొని సియం డౌన్, డౌన్, స్పీకర్ గారు న్యాయం చేయాలి, We want Justice, అని నినాదాలు కొనసాగించసాగారు)

In Page No.41, the University will function in a hub-and-spoke model with University in Hyderabad as a hub and Skillsing centres set up at various locations in the State, ఈ స్కిల్స్ సెంటర్స్ అన్ని జిల్లాల్లో, వెనకబడిన జిల్లాల్లో, ఈ –శాటిలైట్ సెంటర్స్, లేదా స్కూల్స్ ఓపెన్ చేయాలని నేను కోరుతున్నాను. In Page No. 42, program of OpEx(Operational Expenditure), the estimate OpEx is Rs.312 crores over the first three years for the general and administrative expenses. అయితే ప్రైవేట్ అండ్ స్టేట్ ఫండింగ్ 50–50 అని రాశారు. నేను ఒక్కటే రిక్వెస్టు చేస్తున్నాను, ఒకవేళ ప్రైవేట్ ఫండింగ్ దొరకకపోతే, ప్రత్యామ్నాయంగా పబ్లిక్ ఫండింగ్ చేసే విధంగా మనం ఆలోచన చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఇవే నా ఆలోచనలు అధ్యక్షా.

Before going into the subject, I will take just 5 minutes అధ్యక్షా. ఈ రోజు మన రాష్ట్రంలో చాలా యూనివర్సిటీలు ఏర్పాటు చేసుకున్నాము 90% of the industry of the Engineering graduates are not job ready, 90% మంది జాబ్‌కి రెడీ లేరు. వారిని స్కిల్లింగ్ వైపు నడిపించాలనే ఉద్దేశంతో ఈ రోజు స్కిల్స్ యూనివర్సిటీ పెడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు పేరు కూడా The Young India Skills University అనేది చాలా aptly suited. I don't know who has taken this initiative, but we should appreciate the effort. ఎందుకంటే మా తోటి సభ్యులు దీని పేరు ఛేంజ్ చేయాలన్నారు కానీ నాకైతే ఈ పేరు నచ్చింది. దీన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి అందరం కృషి చేయాల్సిన అవసరమున్నదని నేను తెలియజేస్తున్నాను. అలాగే, ఈ రోజే డిస్కషన్, ఈ రోజే బిల్లు పాసింగ్, ఈ రోజే రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో శంకుస్థాపన కార్యక్రమం పెట్టారు. చాలా మంచి ఆలోచన. 57 ఎకరాల్లో గొప్ప భవనం నిర్మాణం కావాలి, దానితోపాటు ఫ్యాకల్టీ కూడా equally appoint చేయాలి. పిల్లలకు యూజ్ కావాలి, స్కిల్లింగ్‌లో మనందరికీ యూజ్ కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

ఒక్క విషయం చెప్పదలచాను. మనం ఇల్లు అలకగానే పండుగ కాదు. పండగ చేసుకునే వాతావరణం కూడా రావాలంటే దానికి తగ్గ కమిట్‌మెంట్, డెడికేషన్‌తో పాటు దూరాలోచన కూడా అవసరం అధ్యక్షా. ఈ రోజు Artificial Intelligence and Machine Learning వచ్చిన తరువాత చాలా వరకు సాఫ్ట్‌వేర్ జాబ్స్ కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నది. కాబట్టి యువతను మనం ఆ విధంగా ట్రైన్ చేయాల్సిన అవసరమున్నది. ఐ.టి.ఐలో చాలా ట్రేడ్ ఉన్నాయి. Plumber, Electrician, Painters, Carpenters వంటివి చాలా ఉన్నాయి. కానీ వీరందరూ స్కిల్డ్ మ్యాన్ పవర్‌గా ఎదగడానికి చాలా ప్రతిబంధకాలు ఉన్నాయి. ఈ రోజు

మనం ఎక్కువ ట్రస్ట్ సర్వీసెస్ సెక్టార్ మీద పెడుతున్నాము. నా ఉద్దేశంలో ఇంతగా సర్వీసెస్ సెక్టార్ మీద డిపెండ్ అవ్వడం కరెక్ట్ కానే కాదు. Manufacturing sectors should equally improve అనేది నా ఆలోచన. కాబట్టి Manufacturing sector లో పెట్టుబడి పెద్దఎత్తున పెట్టాలని ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తున్నాను.

ఏయే కంపెనీలు టై అప్‌కు ముందుకు వచ్చాయనే విషయాన్ని మంత్రి గారు తెలిపారు. తప్పకుండా ఆ కంపెనీలన్నింటినీ అప్రోచై దీనిలో భాగస్వాములను చేయాలని నేను కోరుతున్నాను. ఫండ్స్ విషయంలో కూడా జాగ్రత్తగా డీల్ చేయాల్సిన అవసరమున్నది. ఇంకొకటి హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో రన్ చేస్తామంటున్నారు. మా మారుమూల ప్రాంతం కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్ is an industrial town. ఒక స్కూల్ లేదా శాటిలైట్ సెంటర్‌ను మా industrial town లో ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. అలాగే self-finance courses లో ఇబ్బంది అయ్యే అవకాశమున్నది. మరి డబ్బులు లేని వారు ఈ రోజు చదువుకు, స్కిల్లింగ్‌కు దూరమైతే వారు లయబుల్ అయ్యి కూర్చుంటారు కాబట్టి తప్పకుండా self-finance courses లో కూడా మీరు కొంచెం పట్టు విడుపులకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ చాలా మంచి ఆలోచన. కానీ ప్రైవేట్ సెక్టార్ కూడా equally interest తీసుకున్నప్పుడే ఈ మోడల్ యూజ్‌ఫుల్ అవుతుందనే నమ్మకం నాకు ఉన్నది. ముఖ్యమంత్రి గారు ఒక్క అడుగు ముందుకు వేసి ఐ.టి.ఐ, పాలిటెక్నిక్స్‌ను advanced Technology Centres ను అప్‌గ్రేడ్ చేయడానికి దాదాపు రూ. 2500 కోట్లతో వాటిని అప్‌గ్రేడ్ చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అధ్యక్షా. యువతకు సంబంధించి ఇది చాలా మంచి ఆలోచన. తప్పకుండా This will go a long way in Skillsing the youth of Telangana అని ప్రగాఢ విశ్వాసంతో ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. కానీ బొమ్మ ఇటువైపు ఉంటే బొరుసు గురించి కూడా ఆలోచన చేయాలి. బాసరలో ఐఐఐటి ఉంది. డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో మనం అక్కడ నిర్మాణం చేసుకున్నాము. అసలు బాసర అమ్మవారి పాదాల చెంత ఐఐటి కట్టాలని గతంలో ఒక ఆలోచన ఉండేది. కానీ దానికి ప్రత్యామ్నాయంగా ఐఐఐటి వచ్చింది. కానీ ఈ రోజు అది ఏమైందండి? ప్రతి సంవత్సరం 1500 మంది విద్యార్థులు చదువుకుంటే అందులో 10% కూడా జాబ్ రెడీ లేరు. ఈరోజు హాస్టల్స్ లేవు. టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ లేరు. ఈ రోజు కేవలం IIIT, Basara is nothing but an Engineering college, it is not a University now. Rajiv Gandhi University of Knowledge and Technology అని తయారు చేసి ఈ రోజు అక్కడ ఎమ్.టెక్ కోర్సులు, పిహెచ్‌డి లేవు. కేవలం ఒక ఇంజనీరింగ్ కాలేజీలా దాన్ని డౌన్ సైజ్ చేశాము. కాబట్టి ఇటువంటి పరిస్థితి ఈ స్కిల్స్ యూనివర్సిటీకి రాకూడదని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

అట్లనే ఈ రోజు జవహర్ నాలెడ్జ్ సెంటర్స్ అని ప్రతి ఇంజనీరింగ్ కాలేజీలో ఇంక్యుబేషన్ సెంటర్స్ ఉండేవి. గత పది సంవత్సరాల్లో వీరి ఆలోచన మారి TASK అని తీసుకొచ్చారు. Now TASK has become a Skillsing University అని చెప్తున్నారు. పేర్లు ఏమి మారిన కానీ పెద్దగా స్కిల్లింగ్ జరగలేదు, యువతకు అక్కరకు రాలేదనే విషయం మనందరం ఆలోచించాల్సిన అవసరమున్నది. తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. వాళ్ళ ఆశలన్నీ అడియాశలయ్యాయి. చాలా మంది డిప్రెషన్‌కు లోనయ్యారు. ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకున్నారు. వాళ్ళు నిరాశావాదులుగా తయారయ్యారు. వాళ్ళందరిని ఆశావాదం వైపు నడిపించవలసిన అవసరం మనకు ఎంతో ఉన్నదని నేను తెలియజేస్తున్నాను.

Too much of concentration of the Industry around Hyderabad is also detrimental, డీ-సెంట్రలైజ్ చేయాల్సిన అవసరమున్నది. Let the Industry go into towns, 2-tier towns, 3-tier towns, small Municipalities, చిన్న చిన్న వెనకబడిన జిల్లాలకు ఇండస్ట్రీ వెళ్ళవలసిన అవసరమున్నది. ఇండస్ట్రీ మినిస్టర్

గారు చాలా ప్రోయాక్టివ్‌గా పని చేస్తున్నారు. కాబట్టి మా దగ్గర కూడా మూతపడిన పరిశ్రమలు ఉన్నాయి. ఆ జాగాలు తీసుకోవచ్చు. Sersilk Limited అనే కంపెనీ మా దగ్గర ఉన్నది. దానికి లిక్విడేటర్ దగ్గర దాదాపు 40 ఎకరాల జాగా ఉన్నది. అక్కడ ఒక మోడల్ ఇండస్ట్రీ తీసుకొస్తే, ఉపాధికి అవకాశం ఉంటుంది కాబట్టి తప్పకుండా ఆ విషయాన్ని పరిశీలన చేయాలని నేను మంత్రి శ్రీధర్ బాబు గారిని కోరుతున్నాను. ఈ రోజు ఒక స్టడీ ప్రకారం Unemployment rate increase with the increase in educational levels చదువుకున్నట్లుగా ఉపాధి దొరకడం కష్టమవుతున్నదంట. తక్కువ చదువుకున్న వాళ్ళకు ఎక్కువ ఉపాధి అవకాశాలు, ఎక్కువ చదువుకున్న వాళ్ళకు తక్కువ ఉపాధి అవకాశాలు ఉన్నాయనేది ఒక స్టడీ. కాబట్టి మనందరం చదివించే కార్యక్రమం చేస్తున్నాం. కానీ వారికి ఉపాధి చూపించడంలో విఫలం అవుతున్నాము. కాబట్టి తప్పకుండా ఈ విషయంలో జాగ్రత్త పడాలని కోరుతున్నాను. అలాగే Agriculture Allied Sectors లో Self-employment

جناب اسپیکر (MR. SPEAKER): اکبر صاحب! میں آپ کو مائک دے رہا ہوں۔ میں نے بار بار اپیل کی اور کہا کہ اس بل پر بحث ختم ہونے کے بعد میں آپ کو مائک دوں گا۔ اسی طرح میں نے ہریش راؤ صاحب، کے ٹی آر صاحب اور جگدیشور ریڈی صاحب سے بھی اپیل کی، لیکن ان لوگوں نے میری بات نہیں سنی۔ میں نے ان سے اپیل کی کہ اگر وہ اپنی نشستوں پر جاکر بیٹھیں گے تو میں انہیں مائک دوں گا۔ میں نے مائک دینے کی بات کی۔ اکبر صاحب! میں آپ کو مائک دے رہا ہوں۔ آپ بات کیجئے۔

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYAN GUTTA):- Hon'ble Speaker Sir, it has been more than one and a half hour that the major opposition is agitating, sitting here and the House is not in order. The Government needs to take a decision. Either they should be given an opportunity which is their right, if not, if the Government thinks that they should not be given an opportunity, you bring the House in order by suspending them. Either you should have the courage to face them and listen to them or you gather the courage to suspend them. You neither have the courage to suspend them, nor you want to give them the mike. This is not the way the Democracy is run Sir. Sir, I request you to please bring the House in order.

جناب اسپیکر (MR. SPEAKER): اکبر صاحب! ہم آپ کی بات کا respect کرتے ہیں۔

11.40 ఉ. SRI DUDDILLA SRIDHAR BABU: What Mr.Akbaruddin Owaisi, my good friend, a very senior and learned Legislator said, we really appreciate. Yesterday, when we started the proceedings of the Assembly as a new Government, our Hon'ble Chief Minister was categorical in stating that we would like to see that all the Opposition Members take part in the discussion. We do not want to suspend them and we would like to see them to participate in the discussion. Many a times, we are giving them the opportunity to come and take part in the proceedings. Many a times, the Hon'ble Speaker has been giving them an opportunity to come and take part in the proceedings. My learned friend, Mr.Akbaruddin Owaisi knows everything. My point is…

(బీఆర్ఎస్‌పార్టీ సభ్యులు.. అధ్యక్షా, మైకు ఇవ్వండి అని పదేపదే కోరసాగారు)

(బీఆర్ఎస్‌పార్టీ సభ్యులు.. సి.ఎం. డౌన్, డౌన్ అని పదేపదే నినదించారు)

నేను కూడా మిమ్మల్ని కోరుతున్నాను. ఈరోజు శాసనసభలో.. మీ ద్వారా కానీ ..ఈ రోజు కూడా యువతకు సంబంధించి Young unemployed graduates, the students who would be graduated in the next couple of decades వాళ్లభవిష్యత్తు గురించి మాట్లాడాలి. ఇప్పటికైనా వాళ్ల ఆలోచనలు మార్చుకొని వస్తారని ఎదురుచూస్తున్నాము.

We want to give them an ample opportunity. We want to give them maximum opportunity to change their behaviour. We don't want them to go out. We want them to be in the House. We are not snatching your right. Mr.Akbar Uddin Owaisi, we would like to give opportunities for everybody. Whatever the Hon'ble Speaker decides, we will go along with it and we would also like you to co-operate. Along with the opposition and the suggestions given by my learned friend, Mr.Akbaruddin Owaisi also, my point here is even though we are giving them the opportunity, even though we are still expecting, we would like to see them going back to their places. You please observe the Rules and Procedures and Conduct of Business of the

House. We are not afraid. Then, why all these Members are coming and staging a dharna in front of the Podium? Is it the behaviour expected from the senior Members? We do not want to suspend the Members. We would be proceeding if the Members are not co-operating. Mr.Akbaruddin Owaisi, we are not snatching your right. It is their job and responsibility also to co-operate with the Chair, but they are not co-operating with the Chair. We are co-operating with the Chair even though we are in the Government. These people are not co-operating with the Chair. I once again earnestly and humbly request the main opposition to come and participate in the debate. Let us show a way for the young Telangana people who are waiting for this University to come. It is a greatest initiative once in a lifetime. Anybody can get this sort of opportunity to present a Bill of Skills University like this. I request the Hon'ble Member who has seen 6 to 7 Houses over the past 2 decades, you know when these things take place he also knows better. I request your co-operation. Even though our opposition members are not co-operating, I request Mr.Akbaruddin Owaisi to please tell them to go back to their seats. When an opportunity is being given to them by the Hon'ble Speaker, they can express their views and opinions. This is what our stand is Sir.

శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి (కొడంగల్):- అధ్యక్షా, ఈరోజు తమరి అధ్యక్షతన అత్యంత కీలకమైన ప్రకటన చేయాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది.

(ఈ దశలో బిఆర్ఎస్‌పార్టీ సభ్యులు.. సి.ఎం. డౌన్, డౌన్ అని పదేపదే నినాదాలు చేయసాగారు)

కొన్ని దశాబ్ధాల నుంచి మాదిగ, మాదిగ ఉపకులాలకు సంబంధించిన లక్షలాదిమంది యువకులు ఎస్.సి రిజర్వేషన్లలో a, b, c, d వర్గీకరణ కోసం వాళ్లు పోరాటాలు చేస్తున్నారు.

(ఈ దశలో బిఆర్ఎస్‌పార్టీ సభ్యులు .. సి.ఎం. డౌన్, డౌన్ అని పదేపదే నినాదాలు చేయసాగారు)

27 సంవత్సరాల నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో a, b, c, d వర్గీకరణ మీద మాదిగ, మాదిగ ఉపకులాల యువకులు పోరాటాలు చేయడం జరిగింది. వారి పోరాటాల ఫలితం ..ఒకనాడు ఇదే శాసనసభలో మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం వాయిదా తీర్మానం ఇస్తే నాతోపాటు ఆనాటి శాసనసభ్యుడు సంపత్‌కుమార్‌ను ఈ సభ నుంచి బహిస్కరించడం జరిగింది.

(బీఆర్ఎస్‌పార్టీ సభ్యులు.. సి.ఎం. డౌన్, డౌన్ అని పదేపదే నినాదాలు చేయసాగారు)

గత ప్రభుత్వం a,b,c,d వర్గీకరణ కోసం కేంద్రంలోని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేయడానికి అఖిలపక్షాన్ని తీసుకెళతామని చెప్పి తీసుకొనిపోకుండా మాదిగ సోదరులను మోసం చేయడం జరిగింది. కానీ డిసెంబర్ 03,2023నాడు ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకున్న తర్వాత తక్షణమే మా ఉపముఖ్యమంత్రి గారి సూచన మేరకు, మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి నేతృత్వంలో మా శాసనసభ్యులందరిని, అడ్వకేట్ జనరల్‌ని ఢిల్లీకి సుప్రీం కోర్టుకు పంపించి న్యాయ కోవిదులతో చర్చించి సుప్రీం కోర్టులో బలమైన వాదనను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వినిపించడంతో ఈనాడు సుప్రీం కోర్టు మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పును ఇవ్వడం జరిగింది.

(ఈ దశలో అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏడు మంది జడ్జీలలో ఆరు మంది జడ్జీలు రాష్ట్రాలకు a,b,c,d వర్గీకరణ చేయడానికి అనుమతి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున నేను స్పష్టమైన ప్రకటన చేస్తున్నాను. దేశంలోనే అందరికంటే ముందుభాగాన నిలబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం a,b,c,d వర్గీకరణ అమలు చేసే బాధ్యత మా మిత్రులు, మా మంత్రివర్గ సహచరులు మేమంతా తీసుకుంటాము. అవసరమైతే ఇప్పుడిచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను అమలు చేయడానికి అవసరమైతే ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి మాదిగ సోదరులకు న్యాయం చేసే బాధ్యత మేము తీసుకుంటాము. ఈ సభలో అందరూ ఈ అంశం

మీద ఏకాభిప్రాయానికి వచ్చి మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:-అధ్యక్షా, ఇప్పుడే ఎస్‌సి,ఎస్‌టి వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. నాటి అయిదుగురు సభ్యుల ధర్మాసన తీర్పును కొట్టేస్తూ ఏడుగురు ధర్మాసన సభ్యులలో ఆరుగురు సభ్యులు సపోర్ట్ చేస్తూ ఈ వర్గీకరణను ఆమోదించడం చాలా సంతోషం.

(ఈ దశలో అధికారపార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

70 సంవత్సరాల నుంచి ఎవరూ చేయలేని సాహసం చేసి నరేంద్ర మోడీగారు ఎస్.సి వర్గీకరణ చేసి మాట నిలబెట్టుకున్నారు. హైదరాబాదు పర్యటనలో కూడా వారు ఎస్.సిలకు అండగా నిలబడుతున్నట్లు స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది.

11.50 ఉ. 30 ఏండ్ల రాజకీయ చరిత్రలో ఇరుక్కుపోయినటువంటి ఎస్సీ వర్గీకరణ అంశం న్యాయమైన పోరాటమని గుర్తించి ప్రధాని నరేంద్రమోదీ గారు ఉద్యమానికి మద్దతు ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఇందుకోసం పోరాడుతున్న నాయకులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు అధ్యక్షా. ఇందుకు కేంద్ర ప్రభుత్వం వైపు నుండి చేయవలసిన ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఎస్సీ, ఎస్టీ ఉప కుల వర్గీకరణకు అనుకూలంగా చెప్పినటువంటి తీర్పు చాలా సంతోషంగా ఉంది. దానికి సంపూర్ణమైన మద్దతు భారతీయ జనతా పార్టీ తెలుపుతోంది. ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారు కూడా ఈ వర్గీకరణను ఆమోదిస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం జి.ఓ.ను విడుదల చేసి ప్రతి రిక్రూట్‌మెంట్‌లో ఈ వర్గీకరణను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను. ఎన్నో సంవత్సరాల వారి కల ఈరోజు నెరవేరినందుకు సంతోషంగా ఉంది. ధన్యవాదాలు.

SRI AKBAR UDDIN OWAISI :- Hon'ble Speaker Sir, My learned friend, Mr.D.Sridhar Babu was saying that we do not want to suspend them and we want to give them an opportunity. Here, the question which arises is that it is the biggest responsibility that the House should be in order. Sir, there have been precedents. Whenever there had been some agitation from any Opposition Party, the Hon'ble Speaker used to adjourn the House. Immediately, he calls them in his Office and meets them. The Government Treasury Benches Members are there, the opposition people are there and and Members from various other political parties are also there. Leaders of all parties are there. We tried to resolve the issue and bring the House in order. But, here I do not see any such initiative. Why is the Government not at least calling them for a meeting and sitting across the Table? You are there sitting in your Chambers asking them as to what is that you are agitating for? What is the issue that you want? Then you can ask the Government. Are you willing to give them that chance? If they say no, then, fine Sir. But, no such thing is happening. Sir, yesterday also on the Appropriation Bill, 2024, we prepared and came to the House. They were agitating in the House. They have every right to agitate. The Government has a right. They can take whatever decision they want. But, unfortunately, we lost our opportunity Sir. We could not speak. Today also just now the Hon'ble Chief Minister has announced about the Judgment which has been delivered by the Hon'ble Supreme Court. We wanted to give our views. I know that the major opposition also wants to welcome the Judgment. But, we are not being given an opportunity. The Government needs to adjourn the House, call for a meeting and try to resolve the issue.

آپ ان کی وجہ سے ہمارے حق کو نہیں چھین سکتے اور آپ کی وجہ سے آپ ہمارے حق کو نہیں چھین سکتے۔ آپ دونوں کا جو بھی جھگڑا ہے، آپ دیکھ لیجئے، آپ بڑی پارٹیوں کے بڑے لوگ ہے، مگر آپ ہم جیسی چھوٹی پارٹیوں کا حق کیوں چھین رہے ہیں؟

We have the right. I might be sounding very harsh. But the Government has to have the courage either to listen to **them,** give them the mike or if not, they should have the courage to suspend them. Sir, you cannot run the House like this. More than thirty plus Members are here in the Well and you want to continue the proceedings of this House Sir.

ہمیں بھی موقع ملنا چاہئے۔ صاحب! میں آپ سے گزارش کروں گا کہ آپ ہاؤز کو adjourn کیجئے۔ ان لیڈرس کو بلایئے اور ان کو بھی بلایئے اور بٹھا کر آپس میں بات کرایئے۔ اگر بات ہوتی ہے اور مسئلہ حل ہوتا ہے تو اچھا ہے۔ اگر نہیں ہوتا ہے تو ٹھیک ہے، آپ ان کو suspend کیجئے۔ آپ انہیں suspend بھی نہیں کرنا چاہ رہے ہیں اور ہاؤز کو اس طرح چلانا چاہ رہے ہیں۔ آپ جیسا چاہیں ویسا بول رہے ہیں۔

When the House is not in order, how can one speak Sir? When the House started they started the agitation Sir. They wanted the mike. You said that you will give them the mike. They went and sat in their chairs. However, the mike was not given to them. As per the rule position, if a Member's name is mentioned with any allegation or in anything, that Member has the right to react, clarify and say what he or she has to say. Sir, this is actual rule position. I do not want to go into anything and **I would** just say that lastly the name of Smt. Sabitha Indra Reddy Madam was taken and she has the right to clarify. But she is not being given the mike. Okay, your are not giving her the mike, then bring the House in order.

ٹھیک ہے، اگر انہیں suspend کرنا ہے تو آپ کر دیجئے۔ لیکن یہ کیا ہے کہ آپ انہیں suspend بھی نہیں کریں گے، انہیں مائک بھی نہیں دیں گے، ہاؤز کو adjourn بھی نہیں کریں گے، یہ لوگ چیختے رہیں گے اور آپ سب کو بلاتے اور دیتے رہیں گے۔

It is not right Sir.

صاحب! یہ چار چھ مہینے میں اس طریقہ سے کرنا صحیح نہیں ہے۔

Lastly, about this Skills University. Sir, what is the Skills University? Why is the Minister not saying as to what is the list of the courses which would be offered in that University? What would be the fee structure for the courses? Is it another ISB coming? We have an IIT, Tata Consultancy, Engineering College Skills Development and so many other things. Is it going to be free for the poor students? Kindly, clarify on that.

آپ وہ بھی clarification نہیں دے رہے ہیں اور ہاؤز کو بھی آرڈر میں نہیں لا رہے ہیں۔

Sir, I once again request you to kindly adjourn the House, call the Leaders of the Opposition Parties and Treasury Benches, resolve the issue and bring the House in order. It is the responsibility of the Chair and the Leader of the House also Sir.

(బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు, శ్రీ కె. తారక రామారావు తదితరులు పోడియం వద్ద నిలబడి .. స్పీకర్ గారూ న్యాయం చేయండి, స్పీకర్ గారూ మైక్ ఇవ్వాలి, స్పీకర్ గారూ మైక్ ఇవ్వాలి, we want mike please..... అని నినాదాలు చేయసాగారు)

جناب اسپیکر (MR. SPEAKER): اکبرالدین اویسی صاحب! میں دس بجے سے گزارش کر رہا ہوں کہ آپ لوگ اپنی اپنی سیٹوں پر جا کر بیٹھو، میں آپ کو مائک دوں گا، مگر وہ لوگ اس کے لئے تیار نہیں ہیں۔ وہ لوگ اپنی سیٹوں پر نہیں گئے۔ میں نے کہا تھا کہ میں اس بل کے پاس ہونے کے بعد انہیں مائک دوں گا۔ میں ابھی انہیں مائک نہیں دوں گا بلکہ بل کے پاس ہونے کے بعد دوں گا۔ میں اس بل پر بحث کے درمیان انہیں مائک نہیں دے سکتا۔ بل پاس ہونے کے بعد انہیں مائک دوں گا۔ میں deviate نہیں کر سکتا۔

SRI D. SRIDHAR BABU:- I request my learned friend, Sri Akbar Uddin Owaisi because he is a very knowledgeable Member of our Assembly. In fact, we are not scared of anybody. We give due respect to each and every respected Member of the House. I am not going. Wait for a second. Here, the Hon'ble Chief Minister, Mr.A.Revanth Reddy garu made a statement.

ఈరోజు వచ్చిన సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌కు సంబంధించి, ప్రధానంగా తెలంగాణ దళిత వర్గాలకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రస్తావించడం జరిగింది. ప్రత్యేకమైన ప్రస్తావన వచ్చినప్పుడు గౌరవ శాసన సభ్యులు కూడా సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌కు సంబంధించి వారి, వారి అభిప్రాయాలను తెలియ జేయడానికి అవకాశం ఇవ్వండి. Let them also participate. సుప్రీంకోర్టు తీర్పుకు సంబంధించిన అంశం విషయంలో మహేశ్వర రెడ్డి గారు చెప్పారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు.

(బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు, శ్రీ కె. తారక రామారావు తదితరులు పోడియం వద్ద నిల్చొని.. చీఫ్ మినిస్టర్ డౌన్, డౌన్, స్పీకర్ గారూ మైక్ ఇవ్వాలి, స్పీకర్ గారూ న్యాయం చేయండి, we want mike please, we want justice.. అని నినాదాలు చేయసాగారు)

సభ్యులందరి అభిప్రాయంలో భాగంగా ఈరోజు ముఖ్యమంత్రి గారు ఈ ప్రస్తావన తీసుకువచ్చి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అనేక సంవత్సరాలుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఒక వర్గానికి సంబంధించి మాట్లాడుతున్న సందర్భంలో గౌరవ శాసన సభాపతి గారిని కోరుతున్నాను. సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌కు సంబంధించి గౌరవ సభ్యులు కూడా రెండు నిమిషాలు వారి, వారి అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. అందులో పాల్గొనాల్సిందిగా కోరుతున్నాను.

12.00 మ. (నల్ల బ్యాడ్జీలు ధరించి అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు 'స్పీకర్ సార్, న్యాయం చేయండి', 'అధ్యక్షా, మైకివ్వండి', 'సీఎం మొండి వైఖరి నశించాలి', ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి, సీఎం డౌన్ డౌన్ అంటూ చప్పట్లు కొడుతూ నినాదాలు చేయడంతో సభకు తీవ్రమైన అంతరాయం కలుగసాగింది.)

We are open, Sir. This clapping and all.... అనేక సందర్భాల్లో చెప్పాం. క్లాపులు కొట్టుకుంటూ, స్లోగన్స్ చేసుకుంటూ సీనియర్ శాసనసభ్యులు కూడా ఈ విధంగా చేయడం సరికాదు. ఈరోజు గౌరవనీయులు అక్బరుద్దీన్ గారు రెండు అభిప్రాయాలు చెప్పారు. సస్పెండ్ చేయాలని.. సస్పెండ్ చేయడాన్ని.... that will be used as a last and last and last resort. ఎందుకంటే సభ్యులనేవారు ప్రజలకు సంబంధించిన వారు. వారొచ్చి ఇక్కడ కూర్చున్నారు. వారికి సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌కి సంబంధించి కూడా భేదాభిప్రాయముంటే చెప్పదలచుకోవచ్చు. యంగ్ యూనివర్శిటీకి సంబంధించిన దానిపైన కూడా అభిప్రాయాన్ని తెలియజేయవచ్చు. I request Hon'ble Akbaruddin saheb, in the Bill, we have already shown what courses are going to start and what would be the fee structure, what would be the modules. Any suggestions from your side are welcome. My point here is that let them go to their seats. సుప్రీమ్ కోర్టుకి సంబంధించి గౌరవ సభ్యులు చాలామంది వారి అభిప్రాయాన్ని తెలియజేయడానికి, వారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి, వారి హర్షం తెలియజేయడానికి వారికి అవకాశమివ్వవలసిందిగా కోరుతున్నాను.

(స్పీకర్ సార్, మైకివ్వండి.. అంటూ నినాదాలతో సభలో హోరెత్తిస్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతాయుతమైన పొజిషన్‌లో ఉండి, వారు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే బాగుంటుంది. ఇది మంచి పద్ధతి కాదు. నిన్న కూడా మీ (ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు) ప్రవర్తన వల్ల మా అవకాశం పోగొట్టుకున్నాం. మేము నిన్న మాట్లాడవలసినటువంటి అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడలేకపోయాం. గత పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా ధ్వంసం చేసిన్రో, ఆర్థిక పరిస్థితిని ఏ రకంగా ధ్వంసం చేసిన్రో చెప్పుకునే అవకాశాన్నివ్వకుండా మీరు మమ్మల్ని నిన్న అడ్డుకున్నారు. ఈ రకమైన పద్ధతి మంచిది కాదు.

(బడే భాయ్, ఛోటే భాయ్ అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

ఈ సభ మీ కోసం నడుస్తలేదు. ఈ సభను యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారు. ఇంతటి అమూల్యమైనటువంటి సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు. దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నాం. ప్రతిపక్ష పాత్ర మీరు పోషిస్తే బాగుంటుంది. ఇది మంచి పద్ధతి కాదు. మాట్లాడే అవకాశాలు మాకు రావాలి. మేము ఈరోజు ఈ సభకు వచ్చాం. సమావేశాలకు రేపటితో చివరి రోజు.

(బడే భాయ్, ఛోటే భాయ్ అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

ఉన్న ఈ రెండు రోజులు కూడా ప్రజాసమస్యలు మాట్లాడకుండా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. మీకేమైన ఉంటే మీ స్థానాల్లో కూర్చుని మీరు మాట్లాడండి. ఈ రకంగా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. దయచేసి, మిమ్మల్ని కోరుతున్నాను, మీరు మీ స్థానాలకు వెళ్ళండి. మీకు ఇష్టం లేకుంటే వాకవుట్ చేయండి. కానీ, ఇది మంచి పద్ధతి కాదని తెలియజేస్తున్నాను.

(బడే భాయ్, ఛోటే భాయ్ ఏక్ హోగయా ..అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సీపీఐ నుండి జాతీయస్థాయిలో పూర్తి మద్దతిస్తున్నాం. ఆనాడు ఏపీ బర్దన్ గారు, వాళ్ళందరూ కూడా మొదటిసారిగా స్పందించడం జరిగింది. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను మనస్ఫూర్తిగా హార్షిస్తూ, ఆ ఉద్యమానికి నాయకత్వం వహించినటువంటి మందకృష్ణమాదిగ, ఇతర పెద్దలందరికీ కూడా నేను అభినందనలు తెలిజేస్తున్నాను.

(హోయ్..హోయ్.. క్యా హువా – బడే భాయ్, ఛోటే భాయ్ ఏక్ హోగయా.. అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

రెండవ అంశం. నిన్న ఒక ఘటన జరిగింది. నాకు బాధేస్తుంది. ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలన చేసిన మిత్రులు క్రింద కూర్చోవడం, మా కమ్యూనిస్ట్ పార్టీల వాళ్ళు చేసే విధంగా నినాదాలు చేయడం చాలా బాధాకరంగా ఉంది.

(హోయ్..హోయ్.. క్యా హువా – బడే భాయ్, ఛోటే భాయ్ ఏక్ హోగయా అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభకు అంతరాయం)

నేను మంచిమాటే చెప్తాను. మీరు మాలాంటి వాళ్ళు మాట్లాడేటప్పుడు కూడా అలా అంటే ఎలా? నన్ను మాట్లాడనీయండి. మాకు ఆ ఇద్దరు సోదరీమణుల పట్ల మాకు సానుభూతి ఉంది. దానికి సంబంధించి ఎటువంటి భిన్నాభిప్రాయం లేదు. అదే సమయంలో, మాట్లాడేటువంటి ఆ ఒరవడిలో జనరల్‌గా మాట్లాడారా, లేదా ఉద్దేశపూర్వకంగా అవమానపరచాలని చెప్పారా, లేదా అనేది కూడా చూడాలి. అందులోనూ ముఖ్యమంత్రి గారికీ, సబిత గారికీ అక్కాతమ్ముళ్ళ అనుబంధం ఉంది. బంధుత్వముంది. అందువలన దానిని మనం ప్రొలాంగ్ చేయకుండా, ఒకచోట... స్పీకర్ గారి రూమ్‌లో కూర్చుని సమస్యను పరిష్కారం చేసుకోవడం మంచిది.

రెండవ అంశం.. నిన్న అప్రాప్రియేషన్ బిల్లు మీద నేను చాలా మాట్లాడాలని కోరుకున్నాను. I lost my chance. మళ్ళీ ఇప్పుడు కూడా బిల్లులపై మాట్లాడదామను కుంటున్నాను. మరలా, I am losing my chance. సభలో తెలంగాణ యాజిటేషన్ టైములో ఇటువంటి పరిస్థితిని అప్పుడు చూశాం. అప్పుడు There was cause. దానిలో మనమందరం కలిశాం. All Parties were united and we fought. We are not interested in running the House also as Telangana issue was prime objective for us. ఇప్పుడు ఒక చిన్న అంశం మీద తేదా వచ్చింది. దానికి సంబంధించి..

(మహిళలను అవమానించడం చిన్న అంశమా సార్ – అని సభ్యులు కె. తారక రామారావు అన్నారు.)

12.10 మ.

(అంతరాయం కొనసాగింపు)

(బీఆర్ఎస్ సభ్యులు 'నహీ చలేగా నహీ చలేగా, తానాషాహీ నహీ చలేగా', "CM down down', 'బడేభాయి, చోటే భాయి ఏక్ హోగయా', 'we want justice' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కొనసాగించారు).

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- I don't want to differ. I am the first person to honour the women. At the same time, if their sentiments and feelings are affected how to resolve it? It is to be discussed. అసలు మమ్మల్ని కూడా మీరు మాట్లాడ నీయకుండా చేస్తూ ఉంటే ఎలా? Ultimately, I will be forced to feel that you have something in mind. Without keeping anything in mind, you must be open to resolve the issue. మైండ్‌లో పెట్టుకోకుండా చేస్తే ఏమి ఇబ్బంది ఉండదు. నేను as a Member and as a Representative of the Party, I am

suggesting, I am expressing my opinion. Ultimately, the Hon'ble Speaker will take a decision. అందువల్ల, I request the Hon'ble Speaker garu, better to call the stakeholders into a realm and have a discussion and then resolve the issue. That is my request. If the House runs well automatically, we can freely have a debate or discussion in the House. ఎందుకుంటే, రాష్ట్రప్రజలకు ఇంకా చాలా కావాల్సినవి ఉన్నాయి. ఇవాళ చాలా important స్కిల్స్ యూనివర్శిటీ బిల్లు పెట్టారు. ఈ స్కిల్స్ యూనివర్శిటీకి సంబంధించి... నేను రెండు మాటలు చెప్పి క్లోజ్ చేస్తాను.

(అంతరాయం కొనసాగింపు)

నేను మళ్ళీ మళ్ళీ ఈ అంశంపై లేవను అధ్యక్షా. స్కిల్స్ యూనివర్శిటీకి సంబంధించిన బిల్లు ప్రవేశపెట్టడం నేను అభినందిస్తున్నాను. రాష్ట్రంలో కొన్ని వందల ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. అక్కడ చదువుకున్న వాళ్ళకు అసలు ఉద్యోగాలే లేవు. దాదాపు అరవై శాతం గ్యాప్ వచ్చింది. అక్కడ క్రింది స్థాయిలో ఉన్నటువంటి విద్యా విధానాన్ని పటిష్టం చేయకుండా యూనివర్శిటీలలో పైసా కూడా ప్రయోజనముండదు. అందుకని, క్రింద స్కూల్స్ నుంచి రావాలి. ఆ విధంగా అక్కడ స్కిల్స్ డెవలప్ చేసుకుంటూ పైకి రావాలి. అదే విధంగా నియోజకవర్గ స్థాయిలో అక్కడున్నటువంటి వనరులను సాంకేతికం చేయాల్సిన అవసరముంటుంది. ఇంకా చాలా అంశాలున్నాయి...

My friends are not allowing me to speak. Though I have taken a genuine time, you are unable to understand my feelings. you are going on doing some ruckus. It shows you have nothing in mind to allow the House to run. అందువలన ఏదోక విధంగా రిసాల్వ్ చేసే క్రమంలో చేయాలని స్పీకర్‌గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సి. దామోదర రాజనర్సింహ (ఆంథోల్):- అధ్యక్షా, this House is sanctum sanctorum for Democracy. We respect it. We adore it and we follow it. A strong Opposition is a sign of pro-active Democracy. మనకెన్ని విభేదాలున్నా మనస్పర్థలున్నా it is all a part of democracy. We have lot of regard and respect for women. ఏది ఉన్నా మనం కూర్చొని మాట్లాడుకోవాలి. సభ సాఫీగా నడవాలి. అందులో ప్రత్యేకంగా ఈరోజు సుమారు మా 50 సంవత్సరాల కల. అదెంత ఎమోటివ్ ఇష్యూ అంటే ప్రాణ బలిదానాలు.., ఈ వర్గీకరణ అనేది ఒక వర్గానికి వ్యతిరేకం కాదు. సమన్యాయం, సమధర్మం. It is a historic judgment today. Out of seven Hon'ble Judges six were in favour of SC classification. I want you people to express it through the House.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:- (మైక్ లేకుండా పోడియం వద్ద నుండి) మేము కూడా హర్షం వ్యక్తం చేస్తాం. మాకు మైక్ ఇవ్వండి. దీని కోసం రెండు సార్లు అసెంబ్లీలో తీర్మానం చేశాం.

(అంతరాయం)

శ్రీ సి.దామోదర్ రాజనర్సింహ:- Today we are very emotive about this. I will share some experience and background. నేనొక శాసన సభ్యునిగా...

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ టీఆర్ఎస్‌కు సంబంధించిన శాసన సభ్యులను కోరుతున్నాను. అందరం రాష్ట్రవ్యాప్తంగా ఈ సమాజానికి సంబంధించి సభ్యులు రాజనరసింహగారు చెప్పినట్లు అనేక సంవత్సరాలుగా వేచి ఉన్నాం. దానిలో కూడా participate కావడానికి మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, ఇప్పుడు ఈ అంశంపై మాట్లాడండి. ఈ అంశంపై మొదటిగా మాట్లాడమని చెప్పండి. ఈ అంశంపై మేము మాట్లాడము అని అంటే మేమేమి చేస్తాం. ఈ అంశంపై మాట్లాడుతామని మాకు నమ్మకం ఇప్పియండి, మా సభ్యులు మాట్లాడిన తరువాత వారికి కూడా ఇస్తాం. ఈ స్పెసిఫిక్ సబ్జెక్ పైన ముఖ్యమంత్రిగారు, సుప్రీం కోర్టు

SC Categorization పైన తెచ్చిన ప్రస్తావనపై మాట్లాడమని చెప్పండి అధ్యక్షా. దానిపై మాట్లాడము అని అంటే ఎలా అధ్యక్షా? మాట్లాడుతామని చెప్పమనండి దాని ప్రకారమే మీ నిర్ణయం ప్రకారం మా సభ్యులు మాట్లాడిన తరువాత వాళ్ళు మాట్లాడుతారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైక్ లేకుండా పోడియం వద్ద నుండి) శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డిగారికి మాట్లాడే అవకాశమివ్వండి.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- SC Categorization, ఇంత historical judgment వచ్చిన తరువాత, ఇంతకు ముందు అక్బరుద్దీన్ గారు కూడా చెప్పారు, మేము కూడా మాట్లాడుతాం, we would like to express and we would like to celebrate అని మాట్లాడారు.

(అంతరాయం)

Specifically, I am on my toes and I am requesting Hon'ble Chair on this subject of SC Categorization...మా సభ్యులు మాట్లాడుతారు, వారిని కూడా తరువాత మాట్లాడమని చెప్పండి.

(ఆ దశలో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్ద నుండి తమ తమ స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు)

శ్రీ సి. దామోదర రాజనర్సింహా:- నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. ప్రతిపక్ష నాయకులకు, గౌరవ సభ్యులందరికీ ధన్యవాదాలు. Today is a historic day, long cherished dream. ఎప్పటి నుంచో కలగంటున్నాము. ఈ వర్గీకరణ అనేది ఏ వర్గానికి వ్యతిరేకం కాదు. ఒక సమతుల్యత, అందరికీ అవకాశం కల్పించాలి అనే ఉద్దేశ్యంతోటి ఈ imbalanceని balance చేయాలనే ఉద్దేశ్యంతోటి పోరాటాలు జరిగినాయి. ఈ పోరాటం 20,30 ఏండ్ల పోరాటం కాదు, గత 50 సంవత్సరాల నుండి ఉంది. కనీసం నా 63 ఏళ్లలో 50 ఏండ్లు నేనిది చూశాను. Today I am little bit emotional. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ప్రభుత్వం ఏర్పడ్డ రెండు మాసాలకే అడ్వకేట్ జనరల్‌తోటి మాట్లాడి, వారికి ఆదేశాలివ్వడం జరిగింది. మీరొక డెలిగేషన్ లీడ్ చేసి సుప్రీం కోర్టులో అడ్వకేట్‌ను నియమించి రాష్ట్రం తరఫున మనం కూడా వాదన వినిపిద్దాము అని వారు చెప్పారు. ఈ ప్రభుత్వం వర్గీకరణకు, సమతుల్యానికి సానుకూలంగా ఉన్నది. We will fight for the rights of the downtrodden and discriminated అనే ఉద్దేశ్యంతో ఒక డెలిగేషన్‌ని అప్పజెప్పారు. I led the delegation to the Supreme Court. We have appointed a senior Advocate in the Supreme Court. We had expected a positive judgment. ఈరోజు చక్కటి judgment వచ్చింది. ఈ judgmentకు అనుకూలంగా రేపు పొద్దున ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి మా వర్గాల తరఫున, నా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మిస్టర్ స్పీకర్:- కడియం శ్రీహరి గారు...

(ఆ సందర్భంలో బీఆర్ఎస్ సభ్యులు వారికి మాట్లాడే అవకాశమివ్వనందుకు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించారు)

ఏమైంది? ఎందుకంత ఆవేశం? మైక్ ఇస్తాను మాట్లాడండి. పొండి.. మీ సీట్లల్లోకి పొండి. మీ ప్రాక్టీస్ మంచిగ లేదు. చదువుకున్న వ్యక్తులు మీరు. ఇప్పుడిస్తాను నడవండి.

(అంతరాయం)

12.20 మ.

కడియం శ్రీహరి గారూ..

(తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ బిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

ఎందుకంత ఆవేశం? మాట్లాడండి., మాట్లాడండి పొండి. మీ మీ సీట్లల్లోకి పొండి. మీ ప్రాక్టీస్ మంచిగ లేదు. చదువుకున్న వ్యక్తులు మీరు. మీకు మైకు

ఇస్తా, నడవండి. ఇప్పుడిస్తా నడవండి. శ్రీహరిగారూ ఒక్క నిమిషం. మీకు మైకు ఇస్తా నడవండి.

శ్రీ టి. హరీష్ రావు:- సబితా గారే మాట్లాడతారు ముందు.

మిస్టర్ స్పీకర్:- సబితా ఇంద్రారెడ్డి గారికి మైకు ఈ అంశం మీద మాట్లాడతానంటేనే ఇస్తాను, లేకుంటే ఇవ్వను. కడియం శ్రీహరి గారూ మాట్లాడండి.

శ్రీ కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్):-అధ్యక్షా, 1994వ సంవత్సరం జూలై నెలలో ప్రారంభమైన ఈ ఉద్యమం 2024వ సంవత్సరం జూలై నెలలో సుప్రీంకోర్టు ద్వారా ఒక చారిత్రాత్మకమైన తీర్పు వెలువరించింది. ఈ తీర్పు ద్వారా దళిత జాతులకు సమన్యాయం చేసే ఒక చక్కటి అవకాశం కల్పించినందుకు సుప్రీంకోర్టుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు.

(తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ బిఆర్ఎస్ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్:- హరీష్‌రావుగారు, ఇప్పుడు ఇస్తాను మీకు మైకు. మీరు వెళ్ళి కూర్చోండి. వారిని ఆపి మైకు మీకిస్తాను. మీరు వెళ్ళండి.

శ్రీ కడియం శ్రీహరి:- ఎస్.సి వర్గీకరణకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం తెలిపాయి. గతంలో అధికారంలో ఉన్న అన్ని ప్రభుత్వాలు కూడా శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశాయి. తెలుగుదేశం కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ మూడు ప్రభుత్వాలు కూడా శాసనసభలో వర్గీకరణకు అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీల మద్దతు లభించింది. దండోరా ఉద్యమానికి సమాజమే మద్దతు ఇచ్చింది. అందరూ కోరుకున్న విధంగా ఈరోజు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ సుప్రీంకోర్టు తీర్పును అందరూ స్వాగతించాలని నేను మనసారా కోరుకుంటున్నాను.

30 సంవత్సరాలుగా ఈ ఉద్యమంతో నేను అసోసియేట్ అయ్యి ఉన్నాను. అధికారపార్టీలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నేను దండోరా ఉద్యమంతో అసోసియేట్ అయ్యి ఉన్నాను. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ ఉద్యమానికి సంఘీభావం తెలిపాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడగానే గౌరవనీయ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ వర్గీకరణకు సంఘీభావాన్ని తెలుపుతూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ వేయడం జరిగింది. నేనొక శాసనసభ్యునిగా, దళిత వర్గాలకు చెందిన వ్యక్తిగా మాట్లాడుతున్నాను. దయచేసి సభ్యులందరూ దీన్ని అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

బీఆర్ఎస్ సభ్యులకు ఈ తీర్పు పట్ల ఏమాత్రం అవగాహన ఉన్నట్లుగా లేదు. ఈ తీర్పును వారు వ్యతిరేకిస్తున్నట్లుగా నేను భావించవలసి వస్తున్నది. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా అడ్వకేట్‌ను ఏర్పాటు చేసి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అఫిడవిట్‌ను ఫైల్ చేయించి వర్గీకరణకు మద్దతు తెలిపారు. రేవంత్‌రెడ్డిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

కేంద్రప్రభుత్వానికి కూడా నా హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఫైల్ చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణకు అనుకూలంగా అఫిడవిట్ ఫైల్ చేసినందుకు దళిత జాతుల నుంచి నేను అభినందనలు తెలియజేస్తూ, ఈ తీర్పును స్వాగతిస్తున్నాను.

ఈరోజు ముఖ్యమంత్రిగారు ఏ ప్రకటనైతే చేశారో.. ఇప్పుడిచ్చిన నోటిఫికేషన్‌లో, రాబోయే నోటిఫికేషన్‌లో కూడా ఈ వర్గీకరణకు సంబంధించిన తీర్పును అమలు చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్సును కూడా తీసుకొస్తామని చెప్పినందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి గారికి ఈ జాతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుకుంటూ,

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(బీఆర్ఎస్ సభ్యుల అంతరాయం కొనసాగింపు)

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న అంశం. మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చాలా గొప్పది. దీనిమీద అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. నేను కూడా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఈ అంశంలో మాట్లాడటానికి, వర్గీకరణపై వారి అభిప్రాయం చెప్పడానికి వారికి అవకాశం ఇవ్వండి.

ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర రావుగారికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో ఇంత కీలకమైన అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు, వారు ఈ చర్చలో స్వయంగా పాల్గొని వర్గీకరణని ఏ రకంగా ముందుకు తీసుకువెళ్ళాలి, ఇప్పటి వరకు అన్యాయానికి గురైన వర్గాలకు ఏరకంగా న్యాయం చేయాలో వారు సభలోకి వచ్చి సూచన చేస్తే బాగుంటుంది. ఒకవేళ వారికి ఈ అంశం పట్ల పట్టి లేకపోతే వారి వారసులు ఎవరు వర్గీకరణపై మాట్లాడాలి అనుకున్నా కానీ, వారిని కూర్చోపెట్టి, వారికి మైకు ఇవ్వవలసిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

(వెల్‌లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ సభ్యులు ..We want justice అంటూ చప్పట్లు కొడుతూ సభా కార్యక్రమాలకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు వెళ్ళండి (బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి), మీరు వెళ్ళి మాట్లాడండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- మీకు మాట్లాడడానికి స్పీకర్ గారు అవకాశం ఇచ్చారు. మీరు వెళ్ళండి, వెళ్ళి మాట్లాడండి. మాట్లాడటానికి అవకాశం ఇస్తున్నారు. సార్, లీడర్ ఆఫ్ ద హౌస్ స్పష్టంగా చెప్పడం జరిగింది. వారికి వర్గీకరణపై మాట్లాడమంటే కూడా మాట్లాడకుంటే ఎట్లా అధ్యక్షా. మాట్లాడమంటే మాట్లాడరు. ఈరోజు వారిని ఎస్.సి వర్గీకరణపై మాట్లాడమంటే మాట్లాడటంలేదు. ఏంటి ఇది అధ్యక్షా. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చెప్పారు. స్పీకరు గారు ఇప్పుడు అవకాశం ఇస్తారు.

మిస్టర్ స్పీకర్:-హరీష్ రావు గారు, వినండి. వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఇచ్చిన తీర్పు మీద ఎవరైతే మాట్లాడతారో మీరు డిసైడ్ చేసి పేరు చెపితే, దాని విషయం తప్ప వేరే విషయం మాట్లాడితే నేనైతే మైకు కట్ చేస్తాను. హరీష్‌రావుగారు ఎవరు మాట్లాడతారో సూచించండి.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట):- స్పీకర్ సార్, ఒక శాసన సభా పక్షం తరపున ఎవరు మాట్లాడాలి అనేది ఈ సభలో ఉన్న సాంప్రదాయం ప్రకారంగా సభలో మమ్మల్ని అడుగుతారు. మా పార్టీ తరపున ఎవరు మాట్లాడతారని అడిగి, మేము ఎవరిని సూచిస్తే వారికి మైకు ఇచ్చే సాంప్రదాయం ఉంది. కానీ మీరు సభా సాంప్రదాయాలకు తిలోదకాలు..

మిస్టర్ స్పీకర్:- ఈ సభలో ప్రతి సభ్యుడికీ మాట్లాడే అవకాశం ఉన్నది. మీరు ఛైర్‌కు నేర్పించాల్సిన అవసరం లేదు. మీకు అవకాశం ఇచ్చాము, మీరు మాట్లాడండి. మీరు ఛైర్‌కు నేర్పించవలసిన అవసరం లేదు. ఈ శాసనసభలో ఏ సభ్యుడికైనా మాట్లాడే హక్కు ఉంది. మీరు సీనియర్ శాసన సభ్యులు., మీరు ప్రొసీజర్ నాకు నేర్పించాల్సిన అవసరం లేదు. మీరు మాట్లాడండి., మీరు మాట్లాడండి.

SRI T. HARISH RAO:- There is a procedure in this House. There are some rules in this House. అందరి సభ్యులకు మాట్లాడే హక్కు ఉన్నా, ఏదైనా ఒక అంశం మీద ప్రధాన ప్రతిపక్షం నుంచి ఎవరు మాట్లాడతారని అడిగి, ఆ ప్రధాన ప్రతిపక్షం నుంచి పేరు తీసుకుని మాట్లాడించే సాంప్రదాయం ఈ సభలో ఉంది. ఈ సభా సాంప్రదాయాలను తుంగలో తొక్కినందుకు ముందుగా నా నిరసనను తెలియజేస్తూ నేను మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఈసభ కౌరవ సభలాగా నడుస్తుంది. కానీ అంతిమంగా పాండవులే గెలుస్తారు. న్యాయమే గెలుస్తుంది, ధర్మమే నిలబడతది. మీరేదో ఈరోజు వంద

బలముందనో, అధికారముందనో, అహంకారంతో చేస్తున్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారు. తప్పకుండా మీకు తగిన గుణపాఠం చెప్పేరోజు ఉంటది. జాగ్రత్త.

అధ్యక్షా, ఈరోజు రెండు అంశాలు. ఎస్.సి వర్గీకరణ మీద భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును బిఆర్ఎస్ పార్టీ పక్షాన మా యొక్క హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాం, స్వాగతిస్తున్నాం. అధ్యక్షా, ఈ వర్గీకరణ మీద మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, నవంబరు 29వ తేది, 2014వ సంవత్సరంలో ఎస్.సి వర్గీకరణ చేయాలని ఆనాడు మా సభానాయకుడిగా కేసీఆర్‌గారు ఈ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి ఈ వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన పార్టీ మా బిఆర్ఎస్ పార్టీ.

తీర్మానం చేయడమే కాదు అధ్యక్షా, ఎస్.సి వర్గీకరణను వెంట నే చేపట్టాలని ఆ తీర్మానం కాపీని స్వయంగా కేసీఆర్‌గారే ఆనాటి ఉపముఖ్యమంత్రిగా ఉన్న నాయకులను, దళిత నాయకులందరినీ వెంటబెట్టుకుని ఢిల్లీకి వెళ్ళి ప్రధాన మంత్రిగారిని స్వయంగా కలిసి ఈ వర్గీకరణయొక్క ప్రాముఖ్యతను ఆరోజు ప్రధానమంత్రి గారికి వివరించడం జరిగింది. ప్రధానమంత్రిగారు కూడా చాలా స్పష్టంగా ఇది న్యాయమైన డిమాండ్, దీన్ని తప్పకుండా పరిష్కరిస్తామని చాలా సానుకూలంగా స్పందించారు.

అయితే అధ్యక్షా, ఈ వర్గీకరణ పోరాటం చాలా సుదీర్ఘమైన పోరాటం. ఎన్నో త్యాగాలు జరిగాయి. ఎంతో మంది వర్గీకరణ కోసం గతంలో ప్రాణాలు అర్పించిన సంగతి కూడా మనకు తెలుసు. ఇదే గాంధీ భవన్ దగ్గర పెట్రోలు పోసుకుని ఆరోజు కొంతమంది మాదిగలు ఆత్మహత్యకి పాల్పడితే, అప్పటి ప్రభుత్వం కనీసం వాళ్ళని పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ కేసీఆర్‌గారు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, ఆ కుటుంబాలను ఆదుకున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ, మా నాయకుడు కేసీఆర్ గారు అధ్యక్షా.

12.30 మ. అధ్యక్షా, ఆరోజు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని, కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ చేయడం లేదని, మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో గాంధీ భవన్ దగ్గర ఆరోజు పెద్దఎత్తున మాదిగలు అక్కడికొచ్చి, పోరాటం చేసిన విషయం గుర్తుకు తెచ్చుకోవాలి. ఆరోజు అమరులైన కుటుంబాలను కేసీఆర్‌గారి ప్రభుత్వం ఆదుకున్నది తప్ప, గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాపం అమరులైన మాదిగ నేతలను పట్టించుకోకుండా, వారికి అన్యాయం చేసినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఏది ఏమైనా ఈ సందర్భం చాలా సంతోషమైనటుంటి సందర్భం. దశాబ్దాల కల నెరవేరినటువంటి రోజు. అందువల్ల ఈరోజు మా బిఆర్ఎస్ పార్టీ తరపున సుప్రీం కోర్టు తీర్మానాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్స్ యూనివర్శిటీకి కూడా మా బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాము. అయితే అధ్యక్షా, నిన్నగాని, ఈరోజు గాని సభ జరిగిన తీరు మా హృదయాలను ఎంతో గాయపరచింది. మా మహిళాసభ్యులను ..

మిస్టర్ స్పీకర్:- అడ్లూరి లక్ష్మణ్‌కుమార్..

(బీఆర్ఎస్ సభ్యులు సభ మధ్యకు వచ్చి, తమకు సమయం ఇవ్వాలని నినాదాలు చేశారు)

శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (ధర్మపురి):- అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. 50 సంవత్సరాల నుండి మాదిగలు జరిపిన పోరాట ఫలితమే ఈరోజు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు సుప్రీం కోర్టులో దీనికి సంబంధించిన వాదనలు వినిపించాలంటే పెద్దలు దామోదర్ రాజనర్సింహగారి నేతృత్వంలో మీరు దిల్లీకి పోవాలి, దిల్లీకి పోయి తెలంగాణ ప్రభుత్వం యొక్క వాదనను వినిపించాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించిన వెంటనే మేము దిల్లీకి పోయినం. మన అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి గారితో మేమందరం సుమారు మూడు గంటలపాటు చర్చలు జరిపాం. భారతదేశంలో ఉన్నటువంటి అత్యంత సీనియర్ కౌన్సెల్ ఎవరిని ఎంగేజ్

చెయ్యాలి, అందుకు ఎంత డబ్బు ఖర్చయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారికి మాదిగల పక్షాన మనస్ఫూర్తిగా వారికి ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అదే విధంగా సీనియర్ కౌన్సెల్ అయిన సిద్ధార్థ లూథ్రాగారు సుమారు రెండు గంటలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన మాదిగల పక్షాన, ఎవరికీ వ్యతిరేకం కాకుండా, మన వాదనను వినిపించడం జరిగింది. అదే విధంగా శ్రీమతి సోనియా గాంధీగారు, రాహుల్ గాంధీగారు మరియు రేవంత్‌రెడ్డిగారి నేతృత్వంలో మా కాంగ్రెస్ పార్టీ తీర్మానం చేసుకున్నామని తెలియజేసు కుంటున్నాను అధ్యక్షా.

అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే మా మాదిగలకు సంబంధించి, తెలంగాణలో అత్యధిక జనభా కలిగి ఉన్నాము. మా ఉప కులాలకు మేలు జరిగే విధంగా శుభవార్త వచ్చిన సందర్భంగా, నేడు ప్రధాన ప్రతిపక్ష నాయకులు, శాసన సభ్యులు మాకు సహకరించవలసింది పోయి, మా మాదిగలకు సంబంధించిన న్యాయపరమైన విషయం గురించి చర్చిస్తుంటే, ఈరోజు ఇక్కడ ఇంత పెద్ద గలాటా చేస్తున్నారు. మా సోదరీమణి శ్రీమతి సబితగారి విషయంలో ముఖ్యమంత్రిగారు క్లారిటీ ఇవ్వడం జరిగింది. అయినా కూడా మా మాదిగల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా దానికి అభినందించవలసింది పోయి, మాట్లాడేందుకు అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం ఇచ్చింది. మరి అదే విధంగా ఇంకో ముఖ్యమైన విషయం కూడా తెలియజేసుకుంటున్నాను. ఒక మాదిగ బిడ్డగా ఈ సభ ద్వారా తెలియజేసుకుంటున్నాను అధ్యక్షా. ఆరోజు అఖిల పక్షానికి అన్ని పార్టీల నాయకులను దిల్లీకి తీసుకుని పొమ్మని కేసీఆర్‌గారిని అడిగితే, దిల్లీకి తీసుకుపోనటువంటి దుస్థితి ఆ పార్టీ నాయకత్వానిదని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఒక్కసారి ఆలోచన చెయ్యండి అధ్యక్షా. మేము దామోదర్ రాజనర్సింహగారి నేతృత్వంలో మొన్న దిల్లీలో మూడు రోజులున్నాము. మరి అంతటి ముఖ్యమైన విషయం గురించి మేము అక్కడికి వెళితే వాళ్లు కూడా మాతో కలిసి, అడ్వకేట్‌ని పెట్టి వాదనలు వినిపించే విధంగా ఇంప్లీడ్ కావాలి కదా అధ్యక్షా. ఇంప్లీడ్ కాలే. ఇవ్వాళ ఏం మాట్లాడుతున్నారు? మేము మాదిగలకు మేలు చేస్తే, మా సంపత్‌కుమార్ ఏం అన్యాయం చేసిండు అధ్యక్షా? గౌరవ శాసన సభ్యుడు. ప్రజలతో ఎన్నుకోబడి, సభకు వస్తే, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేశారు అధ్యక్షా. నేడు మాదిగలకు అత్యంత సంతోషం కలిగించే తీర్పు వస్తే హరీష్‌రావు గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు, జగదీష్‌రెడ్డిగారు ఊగిపోతున్నారు అధ్యక్షా. ఎందుకు వీళ్లు ఊగిపోతున్నారో అర్థం కావడం లేదు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. మీరొకసారి ఆలోచన చెయ్యండి అధ్యక్షా. మా తాతలు, మా తండ్రులు, మేము, మా పిల్లల భవిష్యత్తుకి సంబంధించిన గొప్ప జడ్జిమెంటు ఇవ్వాళ వచ్చింది. ముఖ్యమంత్రిగారు నేరుగా మా శాసన సభ్యులందరినీ పిలిచి చెప్పారు- ఎంత డబ్బు ఖర్చయినా సరే, రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉన్నది. భారతదేశంలో అత్యంత సీనియర్ కౌన్సెల్, గంటకు రెండు లక్షల రూపాయలు ఫీజు తీసుకునే ఖరీదైన కౌన్సెల్ అధ్యక్షా, అటువంటి వారిని ఎంగేజ్ చేసి, వారి న్యాయ సలహాలను తీసుకున్న విషయం తెలియజేస్తున్నాను. అదే విధంగా బిఆర్ఎస్‌కి సంబంధించిన ఒక్క దళిత నాయకుడన్నా మాట్లాడిండా అధ్యక్షా? ఒక్కసారి ఆలోచన చెయ్యండి. నిన్న గాక మొన్న మా ఆదివాసీ మంత్రిగారి గురించి అక్కడున్న కౌశిక్‌రెడ్డిగారు ఏం మాట్లాడారు అధ్యక్షా? నాలెడ్జి లేదు, తెలివిలేదు.. అని మాట్లాడారు. మరి మేం రాజకీయం చేశామా అధ్యక్షా? మీ మాదిరిగా మేము బయటకు పోయి, ధర్నాలు చేశామా? మా ఆదివాసీ సోదరీమణి, గౌరవ మంత్రి సీతక్కగారు.. అడవిలో పుట్టి, అడవిలో పెరిగి, ప్రాణాలు లెక్కచేయకుండా ఆదివాసీలకు సేవచేసిన మా సీతక్కను పట్టుకుని ఏం మాట్లాడిండు అధ్యక్షా కౌశిక్ రెడ్డి? ఒకసారి రికార్డులు తియ్యండి, ఏం మాట్లాడిండు? ఎంత పెద్ద ద్రోహం అధ్యక్షా? నిన్న మేము మాట్లాడుతుంటే కేటీఆర్ అంటడు ఏయ్, ఏయ్, విప్‌లకు మైకు ఇస్తరా అంటడు. కేటీఆర్‌గారికి ఎట్లైతే ప్రజలు ఓట్లేసి గెలిపించారో, మాకు కూడా ప్రజలు ఓట్లేసి గెలిపించారు అధ్యక్షా.

మరొక్కసారి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి మా మాదిగల జాతి పక్షాన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నా. థ్యాంక్యూ, అధ్యక్షా.

శ్రీ మందుల సామేల్ (తుంగతుర్తి):- అధ్యక్షా, మా జాతికోసం, 50, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత..

(బీఆర్ఎస్ సభ్యులు తమ స్థానాల నుండి లేచి, నిరసనపూర్వక నినాదాలు చేయడం ప్రారంభించారు. సభ్యులు శ్రీ మందుల సామేల్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తుండగానే, సభ్యులు శ్రీ టి.హరీష్‌రావు గారితో పాటు మిగిలిన సభ్యులు సభ నుండి నిష్క్రమించారు. బీఆర్ఎస్ మహిళా సభ్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి మరియు శ్రీమతి కోవా లక్ష్మి తమ స్థానాలలో నిలుచుని ఉండి, తమ నిరసనను కొనసాగించారు)

ఆ నాయకులకు మా మీద ఏ మాత్రం గౌరవం ఉన్నా పోయి, మీరు సీట్లో కూర్చోవాలి. లేదా మీకు ఊళ్లలో చావు దెబ్బ పడుతుంది జాగ్రత్త. అధ్యక్షా, 1994 జూలై 7వ తారీఖు నాడు మాదిగల A, B, C, D వర్గీకరణ జరగాలని లక్షలాది మంది మాదిగలు చేసిన సుదీర్ఘమైన పోరాటం తరువాత, ఒకపర్యాయం కొన్ని నెలలు జరిగింది. ఆ తరువాత దానిని వివిధ రకాలుగా ఆపివేయడం జరిగింది. అయినా కూడా పోరాటాన్ని ఆపకుండా ఎంతోమంది కార్యకర్తలు బలిదానాలు చేశారు. దాదాపు 17 మంది మాదిగ యువకులు బలిదానం అయినారు. ఆ పోరాటంలో భాగంగానే గాంధీ భవన్ దగ్గర ఎవరైతే ప్రాణాలు కోల్పోయారో వారి కుటుంబాలకు గుడిమల్కాపూర్‌లో షాపులు కేటాయించి, ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా ఈ A, B, C, D వర్గీకరణ పోరాటం కొరకు ఎంతోమంది భూమిలేక, భుక్తి లేక అవకాశాలు లేక, మా అవకాశాలు మాకు రావాలి, మా వాటా మాకు రావాలి, మేము ఎవరికీ శత్రువులం కాము, ఎవరూ మాకు శత్రువులు కారు అనే భావంతో కొనసాగించాము.

12.40 మ. అందరం అన్నదమ్ములవలె కలిసి ఉంటాం. ఎవరి వాటా వాళ్ళము తీసుకుంటాం. ఏవిధంగానైతే తెలంగాణ పోరాటం నడిచి ఆంధ్రా, తెలంగాణ ఏర్పడిందో, ఇవాళ కూడా తెలంగాణ మాదిగల ఉపకులాల వర్గీకరణ జరగాలని ఎన్నాళ్ళగానో పోరాటం జరుగుతోంది. కానీ గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి ముందున్న, డప్పు సంకన వేసుకొని, దరువు వేసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపిన మాదిగలను ఎక్కడా, ఎప్పుడూ పట్టించుకోలేదు. కానీ మాదిగ ఉపముఖ్యమంత్రిగా రాజయ్యను పెట్టిన తరువాత ఎనిమిది నెలలకే పీకేశారు. ఎందుకు పీకేశారో కూడా ఆ పీకేసినోడు చెప్పలే, పీకేయబడ్డ వాడు కూడా ఇంతవరకు చెప్పలేదు. కనుక మాదిగ లేదా దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానన్న దానికి ఒక పత్తా, ఉలుకు ఏమి లేదు. మూడెకరాల భూమి ఇస్తామన్నారు కానీ ఇవ్వలేదు. సరే ఆ ప్రభుత్వం ఇంగిత జ్ఞానానికే వదిలివేశాము. మాదిగలకు కోపం వచ్చింది, ఓట్లు వేశారు, మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు, మేము ఇక్కడకు వచ్చాము.

ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఏ,బి,సి,డి వర్గీకరణ జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా, వారు మాదిగల ఎమ్మెల్యేలను పిలిచి మీరందరూ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారి దగ్గరకు వెళ్ళమని రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో మమ్మల్ని అక్కడకు పంపిస్తే, సుదర్శన్ రెడ్డి గారి వద్ద దాదాపు మూడు గంటలు కూర్చొని ఏ,బి,సి,డి వర్గీకరణ ఏ విధంగా జరగాలి, ఎందుకు ఇది పెండింగ్ పడుతుంది, దీనికి ఎక్కడో అక్కడ పరిష్కారం జరపాలని వారు సూచించడం జరిగింది. ఆ క్రమంలోనే మేమందరం కూడా ఢిల్లీ పోయి రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో అక్కడికి అడ్వకేట్ జనరల్‌ను కూడా తీసుకొనిపోయి సుప్రీం కోర్టులో వాదించడానికి బలమైన అడ్వకేట్లను కూడా నియమించడం జరిగింది. ఈ రోజు 30 సంవత్సరాల చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం. ఎందుకంటే, మాదిగలు

అనే వాళ్ళు ఊరికి దూరాన వెలివేయబడి ఈ సమాజానికి సేవ చేసి కష్టపడి పని చేసిన కష్ట జీవులు. ఆ కష్ట జీవుల తరఫున కొట్లాడిన కాంగ్రెస్ పార్టీ, 1974లో దళిత గిరిజనులు హరిజనులను దగ్గరకు తీసుకొని చేరదీసిన పార్టీ మా కాంగ్రెస్ పార్టీ. ఈ రోజు ఏ,బి,సి,డి వర్గీకరణకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంట్రెస్ట్ తీసుకొని, వారు శ్రద్ధ తీసుకొని రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో చర్చించడానికి, డిస్కస్ చేయడానికి, బలమైన నినాదం వినిపించి సుప్రీంకోర్టులో కేసు గెలిచినందుకు ఆ సుప్రీం కోర్టుకు మరియు కేంద్ర ప్రభుత్వానికి కూడా నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. దీనికోసం కొట్లాడి అమరులైన మాదిగలకు ఈ సందర్భంగా జోహర్లు అర్పిస్తున్నాను. చిరకాల ఆకాంక్ష నెరవేరినందుకు, దానికి సహకరించిన మా ముఖ్యమంత్రి గారికి, రాష్ట్రప్రభుత్వానికి, మంత్రి వర్గానికి అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు మరియు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఏ,బి,సి,డి వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ చేసిందో, ఎప్పుడైతే కాంగ్రెస్ పార్టీ మద్దతిచ్చిందో మాదిగలందురూ కూడా మా నినాదంతోని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని మనవి చేస్తూ, ఈ సందర్భంగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీ అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా. కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు):- ధన్యవాదాలు అధ్యక్షా. ఒక చారిత్రాత్మకమైన సుప్రీంకోర్టు తీర్పు వెలువడినందుకు అందరూ సంతోషంగా సంబురాలు జరుపుకుంటుంటే, ముఖ్యంగా మా అక్కలను కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మాదిగలకు వచ్చిన విజయం సుప్రీంకోర్టు ద్వారా ప్రాప్తించింది. రెండవది దొర అహంకారానికి, దొరలు కేసీఆర్‌గారు రాలేదు. చిన్న దొర కేటీఆర్‌గారు, హరీష్ రావుగారు.. మాదిగలు మాట్లాడితే మేము వినాలా, మాదిగలకు వచ్చిన విజయంలో మేము పాల్గొనాలా అన్న నిర్లక్ష్యంతో ఈరోజు వారు వాకౌట్ చేయడం చాలా అవమానకరం. మాదిగలను వారు ముందు నుండే అవమానపరిచిన విషయం మీ అందరికీ తెలుసు. డెప్యూటి సిఎం గా రాజయ్య గారికి పదవి ఇచ్చి అకారణంగా, అన్యాయంగా బర్తరఫ్ చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది. మరి ఈరోజు భట్టి అన్నను కాకుండా చేసిన చరిత్ర కూడా వారిదే. సిఎల్‌పి నాయకుడు భట్టి అన్న అయితే ఆయన క్రింద మేము పని చేయాలా అని మీరు వెళ్లిపోయిన సంగతిని కూడా ప్రజలు గమనించారు. వీరు మాకు ఏ సంతోషాన్ని కల్పించలేదు. ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వం మందకృష్ణ మాదిగ ప్రారంభించిన మాదిగ దండోరా అణచివేతకు గురై గురై ఎన్నో సంవత్సరాలు బాధపడి జూలై 7, 1994న మాదిగ దండోరాను ప్రారంభించి మాదిగలకు మాదిగ అని చెప్పుకునే ధైర్యాన్ని, స్థైరాన్ని ఇచ్చారు. అటువంటి ఆయనను కేసీఆర్‌గారు అరెస్ట్ చేశారు. అఖిల పక్షాన్ని వేసి ఢిల్లీకి తీసుకువెళ్తానని, ప్రధానమంత్రితో కలిపిస్తానని చెప్పి ఆయనని ఏకంగా అఖిల పక్షాన్ని వేయమన్నందుకు చెంచల్ గూడ జైలుకు పంపించారు. ఆయన బిడ్డ పెండ్లి ఉన్నప్పటికీ కనీసం బెయిల్ కూడా ఇవ్వనివ్వని చరిత్ర ఈ బిఆర్ఎస్ పార్టీది. ఈ దొరల అహంకారానికి ప్రతీక. వారు ఈరోజు మళ్లీ మాట్లాడకుండా, చెప్పకుండా వాకౌట్ చేయడం ఎంత వరకు సబబు అని నేను అడుగుతున్నాను. చరిత్రలో ఈరోజును చెప్పుకోదగిన సమయం. ఈరోజు మా యువతకు ఒక పిలుపునిస్తున్నాను. మా గౌరవ ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచి ఈరోజు సుప్రీంకోర్టులో సెవెన్ జడ్జెస్ యొక్క బెంచ్ ఉన్నందున ఈ తీర్పుకు మీరు వెళ్లండని మా దామోదర్ రాజనర్సింహ గారిని అధ్యక్షులని చేసి మమ్మల్ని అందరిని పంపించి సుప్రీంకోర్టులో లూథ్రా అనే ఖరీదైన అడ్వకేట్‌ను పెట్టి మా వాదనలు వినిపించి ఈరోజు ఈ యొక్క తీర్పు రావడానికి ప్రధాన కారకులైనటువంటి మా ముఖ్యమంత్రిగారు మా మాదిగ పక్షపాతి అయిన రేవంత్ రెడ్డి గారికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నిజంగా వారు హృదయపూర్వకంగా తీసుకున్న నిర్ణయం ఇది. మమ్మల్ని అందరిని పిలిచి కూర్చోబెట్టుకొని అడ్వకేట్ జనరల్‌ని పిలిపించి మూడు గంటలు ఆ జడ్జిమెంట్

విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లమని, మన వాదనలు వినిపించమని చెప్పిన గొప్ప వ్యక్తి రేవంత్ రెడ్డిగారు. ఈరోజు కంటితుడుపు చర్యల్లాగా ఏదో చేశాము మేము నిర్ణయము చేశామని హరీష్‌రావుగారు చెప్పారు. మా మాటలు వినరా? మా సంతోషంలో మీరు పాల్గొనరా అని అడుగుతున్నాను. బీఆర్ఎస్ ఎమ్మెల్యేందరి ఇండ్ల ముందు చావు డప్పును రేపటి నుండి కొట్టాలని మాదిగ దండొరా నాయకులందరిని, మాదిగ యువతకు విజ్ఞప్తి చేసి కోరుతున్నాను.

మా యువతందరికీ కూడా నేను ఒక్కటే చెబుతున్నాను. ఇది చాలా సంవత్సరాల పోరాటం. మాదిగలు అణిచివేతకు గురయ్యారు. మెడికల్ కాలేజీలో 14 సీట్లుంటే కనీసం 4 సీట్లు కూడా రాలేదు. ఉద్యోగాలు రాలేదు. మేమన్నింటికీ దూరంగా ఉన్నాము. ఊరికి దూరంగా ఉన్నాము. చదువుకు దూరంగా ఉన్నాము. ప్రతి విషయంలో కూడా మేము వెనకబడి ఉన్నాము. కాబట్టి దయచేసి మేమందరం కూడా ఒక డెప్యూటీ సి.యం పదవిచ్చి ఏవిధంగా బర్తరఫ్ చేశారో ఆ చరిత్ర ఒక్కసారి తెలుసుకోవాలని చెబుతున్నాను. తెలంగాణ వస్తే మాదిగ బ్రతుకులు బాగుపడతాయని, తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, దరువు వేసింది, చావు డప్పులు కొట్టింది మాదిగలు. ఈ మాదిగలను విస్మరించి మీ యొక్క కేబినెట్‌లో ఒక్కమాదిగకి కూడా మంత్రి పదవి ఇవ్వని చరిత్ర ఈ బీఆర్ఎస్ పార్టీది. ఈ రోజు గొప్పగా చెబుతున్నారు, ఈ రోజు మా సంబురాల్లో పాల్గొనకుండా వాకౌట్ చేస్తారా? చరిత్రహీనులుగా చరిత్రలో నిలిచి పోతారని తెలియజేస్తూ నాకు ఈ అవకాశమిచ్చిన మీకు మరొకసారి.., అంటే ఈ ప్రభుత్వంలో మా ముఖ్యమంత్రి గారు, డిప్యూటి సియంగా భట్టి విక్రమార్క గారిని చేశారు. ఒక దళితుడిని స్పీకర్‌గా చేశారు. ఇది చరిత్రలో లిఖించదగిన విషయం. మాదిగ వర్గానికి సంబంధించిన దామోదర్ రాజనర్సింహ..., ముగ్గురు మంత్రులను చేసిన చరిత్ర ఈ కాంగ్రెస్ పార్టీది. మరి విప్‌లు చేసినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీది. మరి మీరెక్కడిచ్చారండి. మాదిగకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారు, బర్తరఫ్ చేశారు. అకారణంగా మా యొక్కసంపత్ కుమార్‌ను శాశ్వతంగా సస్పెండ్ చేశారు. ఆయన వాణి వినిపిస్తుంటే మెంబర్ షిప్‌నే రద్దు చేశారు. ఇంకా మీరు మా గురించి మాట్లాడుతారు. ఈసారి మీ వెంట లేరు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఉండి వారిని గెలిపించారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన సందర్భంగా, ఇందిరమ్మ దగ్గర నుండి మా తాతల కాలం నుండి మేము కాంగ్రెస్ పార్టీకే ఓటు వేశాము. నాకు ఓటు హక్కువచ్చినప్పటి నుండి కూడా నేను నిలబడినప్పుడు తప్పితే మా అమ్మ కూడా కాంగ్రెస్ పార్టీకి తప్పితే నేను ఓటు వేయబిడ్డా, నువ్వు నిలుచున్న నేను రానని చెప్పింది. అంత పట్టుదల ఉన్నటువంటి మాదిగలు వాళ్ళు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఏ ప్రభుత్వమైనా క్లెయిమ్ చేసుకుంటదనుకుంటే, వాళ్ళు ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్ ప్రకటించవచ్చని ఈ రోజు మా బీజేపి సోదరులు అంటున్నారు. కానీ ఇది సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అధ్యక్షా. కాబట్టి వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.50 మ. **శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**:- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు. మా దగ్గర ఇద్దరు హిందీ మదర్ టంగ్ ఉన్నటువంటి లెజిస్లేటర్స్ ఉన్నారు. అయితే, మనం డిమాండ్స్ పబ్లిష్‌చేసేటప్పుడు ఇంగ్లీష్, తెలుగు మరియు ఉర్దూలో చేస్తున్నాము. హిందీలో కమ్యూనికేషన్స్ గానీ, హిందీలో డిమాండ్స్ కానీ లేవు. మా బిజెపి పార్టీ తరఫున 8 మంది సభ్యులం సంతకం చేసి ఒక రిప్రజంటేషన్‌ను పంపిస్తున్నాము. దయచేసి తరువాత జరపబోయే అసెంబ్లీ సమావేశంలోనైనా, హిందీ నేషనల్ లాంగ్వేజ్ కాబట్టి మీరు హిందీలో కన్సిడర్ చేయాలని కోరుకుంటున్నాను.

(ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు సదరు రిప్రజంటేషన్‌ను స్పీకర్ గారికి అందించడం జరిగింది.)

శ్రీ వేముల వీరేశం (నకిరేకల్):- అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు. దశాబ్దాల మాదిగ, మాదిగ ఉపకులాల

ఆకాంక్ష వారి యొక్క డిమాండ్, వారి యొక్క పోరాటానికి సుప్రీం కోర్టు గొప్ప తీర్పునిచ్చినందుకు మనస్ఫూర్తిగా ఆ తీర్పును స్వాగతిస్తున్నాను. మా గౌరవ ముఖ్యమంత్రి గారు మాదిగల పక్షపాతిగా, మాదిగ శాసన సభ్యులందరినీ పిలిచి, నేను ఒక మాదిగ కులంలో పుట్టినప్పటికీ, మాదిగ కమ్యునిటీకి సంబంధించిన కష్టాలు, సుఖాలు, కన్నీళ్ళను మా కంటే ఎక్కువ గొప్పగా మమ్మల్ని కూర్చోబెట్టి చెప్పిన మహానాయకుడు మా ముఖ్యమంత్రి గారు.

(ఈ సందర్భంగా అధికారం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

ఇంత గొప్ప అంశం ఆనాడు మాదిగ పోరాటం, మాదిగ ఉద్యమం నడుస్తున్నప్పుడు అన్ని వర్గాలు, అన్ని పక్షాలు కూడా మద్దతు తెలిపారు. ఏ రాజకీయ పార్టీ కూడా మాదిగ రిజర్వేషన్ పోరాటానికి మద్దతివ్వని పార్టీ లేదు. అన్ని రాజకీయ పక్షాలు మద్దతివ్వడం జరిగింది. కానీ, అక్కడ నిలబడి ఉన్న మా అక్కలకు చేతులు మొక్కి మా జాతి పక్షాన అడుగుతున్నాను. మా జాతి గురించి మాట్లాడుతున్నప్పుడు మీరు కూర్చుంటే మా జాతిని గౌరవించిన వారవుతారు. అక్కలు మీకు మా జాతి వారు కూడా ఓట్లు వేశారు. మీ నియోజక వర్గాల్లో 30-40 వేల ఓట్లు మా జాతి ఓట్లు ఉంటాయి. ఆ జాతి ఓట్లు రేపు మీకు పడాలంటే, మా జాతిని గౌరవించాల్సిన అవసరం మీకు ఉన్నదని, మా ఓట్లు మీకు అక్కరలేదంటే, చెప్పండి. మా జాతి మీద వ్యతిరేకత ఉంటే చెప్పండి. మా జాతిపై గౌరవం ఉంటే కూర్చోండి. అధ్యక్షా, వారు కూర్చోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, తమ ద్వారా ఈ రోజు మేము ప్రతిపక్షాన్ని కోరుతున్నాము. ఒకనాడు తెలంగాణలో మాదిగ రిజర్వేసన్ ఉద్యమం నడుస్తున్నప్పుడు, ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మాదిగ ఉద్యమానికి సపోర్టుగా నిలబడి, ఆనాటి మాదిగ ఉద్యమానికి నాయకుడైన మంద కృష్ణ మాదిగకు సపోర్టుగా నిలబడి, మాదిగ ఉద్యమానికి అస్తిత్వాన్ని ఇచ్చి ముందుకు నడిపింది కూడా కాంగ్రెస్ పార్టీ పాత్ర ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ప్రతిపక్ష పార్టీ ప్రతినిధి మాట్లాడారు. ఈ రోజు ఇంత గొప్ప అంశంపై చర్చ జరుగుతుంటే, వారు వెళ్ళి ఏంచేస్తున్నారు? మా ముఖ్యమంత్రి గారు మా జాతి పక్షాన గౌరవ మంత్రి రాజనరసింహ గారిని నియమించి, దామోదర రాజనరసింహ గారి ఆధ్వర్యంలో మా మాదిగ ఉద్యోగులు, మేధావులు, అనేక వర్గాల్లో ఉండేటువంటి వారందరితో కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, మా అభిప్రాయాలు, మా ఉద్యోగుల అభిప్రాయాలు, మా మేధావుల అభిప్రాయాలు, మా జర్నలిస్టుల అభిప్రాయాలు తీసుకొని సుప్రీంకోర్టులో ఎవరైతే టాప్ వన్, టూ అడ్వకేట్లు ఉన్నారో వారినే నియమించుకోండి. వారి ద్వారానే రెగ్యులర్‌గా ఈ కేసును పర్యూ చేయండని చెప్పి మాకు దినం తప్పించి దినం ఈ కేసు ఎంత వరకు వచ్చిందని, మాట్లాడినటువంటి ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి అని తెలుపుతున్నాను. ఇటువంటి అంశంపై చర్చ జరుగుతుంటే, ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నటువంటి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ చర్చ ప్రారంభమైతే, ప్రతిపక్షం ఎక్కడ ఉండాలి అధ్యక్షా. ఇక్కడ ఉండి ఇంకేమైన సూచనలు చేయాలి. ఆ ముఖ్యమంత్రి యొక్క ఆఫీసు ముందు ధర్నా చేస్తున్నారంటే, ఇంతకంటే సిగ్గుమాలిన అంశం, దుర్మార్గం ఇంకోటి ఉండదని ఈ సందర్భంగా తమరికి గుర్తు చేస్తున్నాను. ఈ రోజు మాదిగ ఉద్యమంలో అసువులు బాసినటువంటి వారున్నారు. అదే మాదిగ ఉద్యమ నాయకుడు మంద కృష్ణని నేలకేసి కొట్టి, హింసించి జైలులో పెట్టినప్పుడు మాట్లాడింది మా ముఖ్యమంత్రి గారు. ఇక్కడున్న మంత్రులు మా వెంకట్ రెడ్డి సార్, శ్రీధర్ బాబు అన్న ఖండించారు. ఖండించి వారి పక్షాన నిలబడింది మేము. మాదిగ ఉద్యమం నడుస్తుంటే, వారి ఉద్యమం బలంగా ఉందని, వారి ఉద్యమాన్ని చీల్చింది అక్కడున్న బీఆర్‌ఎస్ పార్టీ. ముక్కలు చెక్కలు చేసింది బీఆర్‌ఎస్ పార్టీ. అంతిమంగా బీఆర్‌ఎస్ పార్టీ అంటే మాదిగ, మాదిగ ఉపకులాల వ్యతిరేక పార్టీ. బీఆర్‌ఎస్ పార్టీ అంటేనే దళితుల వ్యతిరేక పార్టీ. బిఆర్‌ఎస్ పార్టీ అంటేనే దళిత పక్షపాతి కాదు,

దళిత విద్రోహ పార్టీ అని ఈ సందర్భంగా నేను చెప్తున్నాను. మా భట్టి విక్రమార్క అన్న ఆనాడు కాంగ్రెస్ పక్ష నేతగా ఎన్నికైతే, వారికి ప్రతిపక్ష హోదాలో కాన్వాయ్ ఉంటే, ఆ కాన్వాయ్‌ను చూసి జీర్ణించుకోలేని ఆనాటి దొరతనం వారి ప్రతిపక్ష హోదాను పొగొట్టిందంటే, వీళ్ళా అధ్యక్షా దళిత పక్షపాతులు? వీరేనా అధ్యక్షా దళితుల పక్షాన నిలబడేది? వీరు దళిత వ్యతిరేకులు, దళిత ద్రోహులను చెప్పి ఈ సందర్భంగా నేను తెలియజేస్తూ, మా ముఖ్యమంత్రి, మా కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపాతి. ఆనాటి ఇందిరా గాంధీ నుండి ఈనాటివరకు కూడా మాకు వెట్టిని రద్దు చేసింది గానీ, భూములు ఇచ్చింది గానీ, రిజర్వేషన్లు ఇచ్చింది గానీ, అవకాశాలు ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని తెలుపుతూ, మా ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా మాదిగ జాతి పక్షాన, మాది ఉపకులాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే, ఈ రోజు మాకు వచ్చేటువంటి ఉద్యోగ నోటిఫికేషన్‌లో కూడా అవకాశం ఇస్తామని అన్నందుకు, అలాగే, మొట్టమొదటిసారిగా అసెంబ్లీ నుండి మా జాతినుద్దేశించి తను మాట్లాడినందుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ, ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మా సీతక్క కూడా ఒక గిరిజన కుటుంబం నుండి వచ్చిన మహిళ. మా సీతక్కను అవమానిస్తే, అవమానం కాదా? అంటే, ఎస్సీ, ఎస్టీలను అవమానిస్తే, అవమానాలు కావు. ఎస్సీ, ఎస్టీల మహిళలు మహిళలు కారు, ఎస్సీ, ఎస్టీలు మనుషులు కారు. ఈ రోజు దొరలు మాత్రమే మనుషులు. దొరలకే ప్రజాస్వామ్యం ఉంది. వారికే మాట్లాడే హక్కు ఉంది. మిగతా వర్గాలకు హక్కులేదనే దుర్మార్గమైన ఆలోచన పోయి మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI THOTA LAKSHMIKANTHA RAO (JUKKAL):- Mr.Panel Speaker Sir, I would like to celebrate this historical judgment which has come in favour of Bifurcation of SC, Madigas, along with each and every Madiga in this state and also the States to which this judgment applies. I sincerely want to thank the able Leadership of Sri Revanth Reddy Garu, CM who has taken a special attention to resolve this issue by constituting an able and brilliant team of Advocates to defend and represent the Rights of Madigas in the Supreme Court. Our Party delegation which was led by Sri Damodar Rajanarsimha Garu and we had detailed discussions with the team of Supreme Court Advocates and expressed the real reason for the bifurcation of the Madigas. Sir, I am so elated to hear this land mark judgment. It's a historic moment as the Supreme Court which has pronounced upheld the power of State to sub classify the reserve category groups that is the Scheduled Castes and Scheduled Tribes into different groups based on their backwardness for extending the benefits of reservation.

1.00 మ. This historical moment brings a complete transformation in the history and lives of Madigas in this State. Sir, this is the moment to celebrate by each and every individual who believes in transformation and welfare of the poor and downtrodden. Unfortunately, this message has not gone well with the Principal Opposition BRS.

అధ్యక్షా, నేను పర్సనల్‌గా మా సబితమ్మ గారికి మరియు నిలబడిన సోదరీమణులకు నేను బ్రతిమలాడుతున్నాను. ఈ రోజు ప్రతి మాదిగ బిడ్డ ఎంతో సంబురాలు చేసుకుంటున్న సమయంలో మీరు ఇలా నిలబడడం చాలా బాధ కలిగిస్తుంది. అయితే మాకు మీ పై సానుభూతి లేదని కాదు, సానుభూతి ఉన్నప్పటికీ మీరు అలా నిలబడడం వల్ల మీరేదో ప్రొటెస్ట్ చేస్తున్నారని, మాదిగలకు మంచి జరగడం మీరు వ్యతిరేకిస్తున్నారు, మాదిగలకు సంబురాల్లో అడ్డం తగలుతున్నారని చెప్పి ప్రజల్లో సంకేతం వెళ్తుంది కాబట్టి మీకు నేను దండం పెట్టి అడుగుతున్నాను, కోరుకుంటున్నాను. దయచేసి మీరు కూర్చోండి అక్క రెండు నిమిషాల కోసం కూర్చోండి. అక్క నేను ఒక్క విషయం చెబుతాను, మీరు ఐదు సంవత్సరాలు ఒక్క మహిళా మంత్రిని కూడా కేబినేట్‌లోకి తీసుకోనటువంటి ఆ పార్టీ వాళ్ళు చెప్పిన దానికి మీరు ఈ రోజు మహిళా సాధికారత గురించి, మహిళా హక్కుల గురించి మాట్లాడుతున్నారంటే

అది సిగ్గు చేటు. అది ఏదో వాళ్ళు డ్రామా ఆడుతున్నారు. That is the hypocrisy. దయచేసి మీరు దాన్ని పట్టించుకోకండి. మీరు ఎంతన్న కూడా మా వాళ్ళే. దయచేసి మీరు ఈ విషయంలో నా యొక్క అభ్యర్థనను గౌరవించండి. నా యొక్క అభ్యర్థనను గౌరవించి, ఈ పండుగ వాతావరణంలో మీరు కూడా పాల్గొనండి.

అమ్మా, ఒక్క విషయం చెబుతున్నాను, వాళ్ళెవరూ సభలో లేరు. నేను ఈ విషయం చెప్పాలా వద్దా అని అనుకుంటున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రి గారు కానీ, మనందరం కానీ, ప్రతిపక్ష నాయకుడు రావడం లేదు, రావడం లేదని అంటున్నారు. ప్రతిపక్ష నాయకుడు రాకపోవడానికి ముఖ్య కారణం ఏంటంటే ఈ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన అక్కడ కూర్చున్నది ఒక దళితుడు. (స్పీకర్‌ను ఉద్దేశించి) అక్కడ కూర్చున్నది దళితుడు కాబట్టి దొర ఇక్కడ కూర్చోవడానికి ఇష్టపడటం లేదు. దొరకు ఇక్కడ కూర్చోవాలంటే ఆయనకు అవమానం కలుగుతుందని చెప్పి ఈరోజు ఆ దొర రావడం లేదు. ఈ రోజు ఒక మాదిగోడి బ్రతుకు మంచిగ అయిందంటే ప్రతిపక్షంలో ఉన్న మీరు ఓర్వలేక బయటకు వెళ్ళారు. ఈ విషయానైనా మీరు అర్థం చేసుకోండి. ఒక మాదిగ బిడ్డ సభాధ్యక్షుడు అయినందు వల్ల ఈ రోజు ఆ దొర రాలేక పోతున్నాడు, అవమానం చేస్తున్నాడు, ఆ మాదిగ బిడ్డ ఆ సీటులో అధ్యక్షుడిగా కూర్చునంత కాలం ఈ ప్రతిపక్ష నాయకుడు రాడనే విషయం నేను రాసిస్తున్నాను. మీరు రాసుకొని పెట్టుకోండి, ప్రతిపక్షనాయకుడు రాడు, ఏ రోజైతే ఈ ప్రజా ప్రభుత్వం ఈ మాదిగ, మాల మరియు బడుగు వర్గాలకు న్యాయం చేసుకుంటుంటే ఆ బెంచీలు అట్లనే ఖాళీగా ఉంటాయి. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని మనవి చేస్తూ మరొక సారి ఈ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాదిగ కుటుంబ సభ్యుల తరఫు నుంచి, మాదిగ కమ్యూనిటి నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కాలె యాదయ్య (చేవెళ్ళ):- అధ్యక్షా, ధన్యవాదాలు, యాభై సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్ల ఈ రోజు ఏ,బి,సి,డి వర్గీకరణకు భారత సర్వోన్నత న్యాయ స్థానం జడ్జిమెంట్ ఇవ్వడం వల్ల, మాదిగ ఉద్యమంలో పోరాటం చేసిన అమరులకు జోహార్లు తెలియజేస్తున్నాను. మరి యాభై సంవత్సరాల నుంచి జరుగుతున్న ఈ ఏ,బి,సి,డి వర్గీకరణ కార్యక్రమంలో ముందుండి నడిపించిన ముఖ్యమంత్రి గారికి, మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ఎప్పటికప్పుడు ఈ యొక్క కార్యక్రమంలో సూచనలు సలహాలు ఇచ్చుకుంటూ ఈ రోజు ఈ జడ్జిమెంట్ రావడానికి కారణమైన అందరికీ కూడా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. మరి ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికి కూడా ధన్యవాదాలు. మరి ఈ కార్యక్రమం ద్వారా ఇప్పుడు ఉద్యోగావకాశాలు, అడ్మిషన్లలో అన్నింటిలో కూడా ప్రాముఖ్యత కల్పించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సమయంలో తమకి మైకివ్వాలని బీఆర్ఎస్ సభ్యులు శ్రీమతి కోవా లక్ష్మీ గారు కోరారు)

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్):- ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా మాదిగ ఉద్యమ సమయంలో అసువులు బాసిన అమరులందరికీ కూడా మరొకసారి నివాళులు అర్పిస్తున్నాను. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ద్వారా వాళ్ళ యొక్క న్యాయమైన కోరిక, తరతరాలుగా వాళ్ళు అనుభవిస్తున్న కష్టాలకు ఒక పరిష్కార మార్గం ఏర్పడింది. మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను, జడ్జిమెంట్లు ఎన్ని వచ్చినా దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వాల మీదనే ఉంటుంది. ప్రభుత్వం అన్ని రకాలుగా జడ్జిమెంట్‌కు అనుగుణంగా వాటిని ప్రస్తుత డిఎస్సీలో కూడా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా మీ ద్వారా సభలో ఉన్న సభ్యులందరికీ కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తగా శాసనసభకు వచ్చిన నాకు సభలో ఈ రకమైన నినాదాలు ఉంటాయని గానీ, సభలో కూడా ఈ రకంగా నిరసన తెలియజేయవలసి వస్తుందని మేము ఊహించలేదు. బయట కలెక్టరేట్ కార్యాలయాల ముందు గత పది సంవత్సరాలు శాంతియుత మార్గంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన

తెలియజేస్తామంటే కూడా అనుమతులు దొరికేవి కావు. కానీ ఈ సభలో దాదాపు రెండు గంటల పాటు..., మేము ఆ పక్షానికి, ఈ పక్షానికి అనుకూలమని, ఎవరికో వ్యతిరేకమని మాట్లాడడం లేదు. కానీ మన యొక్క గౌరవం ఎంత ముఖ్యమో ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కూడా అంతే ముఖ్యం. మూడు గంటల పాటు సభలో జరిగిన తీరు కొంత బాధ అనిపించింది. మరి నాకు అర్థం కాలేదు. తప్పకుండా మహిళలను గౌరవించుకోవాల్సిందే, దానిలో ఎక్కడ కూడా ఎవరికి అనుమానం లేదు. కానీ నేను కూడా మొన్న సభలో ఉన్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కలు అని సంబోధించిండు, మిగతాది అయితే నాకు ఏమి అనిపించలేదు. అక్కలు అని సంబోధించిన దానిలో మనం పెడర్థాలు చెప్పుకోవాల్సిన అవసరం లేదు. అక్కా, మీరంటే నాకు చాలా గౌరవం. నేను ఆ రోజు సభలో ఉన్నాను. ఉదాహరణకు కౌశిక్ రెడ్డి గారు సభలో సీతక్క గురించి ఒక మాట మాట్లాడారు. మీ పార్టీ, ఆ పార్టీ అని నేను పార్టీలకు అనుకూలంగా, వ్యతిరేకంగా మాట్లాడడం లేదు. ఈ రోజు ఆదివాసీ బిడ్డైన సీతక్కని ఆ రోజు కౌశిక్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు కొంత బాధ అనిపించాయి. కానీ ఫ్లోలో జరిగే ప్రతి విషయాన్ని రాజకీయంగా వాడుకోవడం మంచి పద్ధతి కాదు. తప్పు నిజంగా జరిగి ఉంటే, ముఖ్యమంత్రి గారు నిజంగా మనస్సులో ఆ ఉద్దేశంతో గానీ మాట్లాడి ఉంటే బరాబర్ భారతీయ జనతా పార్టీ కూడా మీ పక్షాన నిలబడుతుంది. కానీ ఆ రోజు ఫ్లోలో జరిగిన విషయాన్ని కూడా రాజకీయంగా మనం మలచుకునే ప్రయత్నం చేస్తమంటే అది మంచిది కాదు. మేమెందుకు చెబుతున్నామంటే నిరసన అనేది, మేము చూస్తున్నప్పుడు కొంత బాధ అనిపించింది. పోడియం ముందు మేము చూస్తున్నప్పుడు బాధ అనిపించింది. కలెక్టరేట్ల కార్యాలయాల ముందు కూడా ఆ రకంగా నిరసన తెలిపే అవకాశం గత పది సంవత్సరాలు ఎవరికీ రాలేదు. ఈ రోజు శాసన సభని రాష్ట్ర ప్రజలంతా కూడా గమనిస్తున్నారు. ప్రొటెస్టు చేసే పద్ధతులు కూడా ఉంటాయి కదా. నాలుగైదుసార్లు శాసన సభకు ఎన్నికైన వ్యక్తులు కూడా ఆ రకంగా ప్రదర్శిస్తే కొత్తగా శాసనసభకు వచ్చినటువంటి, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తెలియనటువంటి మేము ఏ రకంగా ప్రవర్తించాలి. అక్కడ జరిగిన సంఘటనకు మేము ఆ పక్షానికి ఈ పక్షానికి అనుకూలం, వ్యతిరేకం అని మాట్లాడడం లేదు. జరిగిన సంఘటనను సభలో ఉండి ప్రత్యక్షంగా చూశాం కాబట్టి గౌరవ స్పీకర్ గారికి ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు నిమిషాలు అవకాశం ఇచ్చే దానికి మూడు గంటలు సభను ఈ రకంగా నడిపించారు. ఇంకొక విషయం. వారికొక అనుమానం.. మీకు రెండు నిమిషాలు అవకాశం ఇస్తే, అసలు సబ్జెక్టును పక్కకు పెట్టి, ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తారనే అనుమానంతో వారు మీకు మైకు ఇచ్చే విధంగా ప్రయత్నించకపోవడం.

1.10 ని. ఏదేమైనా ఈ రకంగా నిరసన జరిగినందుకు కొంత బాధ కలిగిస్తోంది. సభలో కొత్త సభ్యులకు ఆదర్శంగా ఉండాలి. కొత్త సభ్యులకు సభాసాంప్రదాయాలను తెలియజేసే విధంగా ఉండాలి. కానీ సీనియర్ సభ్యులు చేసే పద్ధతులను చూసి తెలిసితెలియకో కొత్త సభ్యులు కూడా ఆ రకంగా చేస్తే రేపు సభ విధించే శిక్షకు కొత్తసభ్యులు శిక్షించబడుతారు. ఎందుకంటే కొత్తసభ్యులు ఏమనుకుంటారంటే.. ఈ రకంగా చేస్తే అయిపోతుందనో, ఈ శాసనసభలో ఎలాబడితే అలా మాట్లాడచ్చునని కొత్త సభ్యులు అనుకుంటారు. ఒకపక్కన రూల్స్ ఎంత కఠినంగా చెబుతున్నాయంటే, ఏ చిన్న వ్యవహారం చేసినా పెద్దపెద్ద శిక్షలు ఖరారు చేసేటట్లు ఉన్నాయి. సుమారు నాలుగు సంవత్సరాలు .. గతంలో మనం చూశాము. ఈరోజు మనం మాట్లాడుతూ ఉన్నాము. నేను ఈరోజు మీ పార్టీకి అనుకూలంగా ఇంకో పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని కాదు, పది సంవత్సరాలు ఇదే శాసనసభలో అనరాని మాటలన్నీ అని అవమానం జరిగినా ఆ రకంగా నిరసన తెలియజేసే అవకాశం ఎవ్వరికైనా వచ్చిందా. మార్షల్స్ వచ్చి బయటకు తీసుకెళ్లారు. బయట ఉండి టీవీల ద్వారా మేము చూశాము. మేము ఎందుకు ఈ మాట మాట్లాడుతున్నామంటే, మేము ప్రభుత్వానికి కూడా చెబుతున్నాము. ఒకపక్క వాళ్లు మాట్లాడుతున్నప్పుడు

వాళ్లకు అవకాశం ఇచ్చే ప్రయత్నం చేయాలి. ఒక నిమిషంలో ఒడిసిపోయే విషయానికి ఇన్ని గంటల పాటు సభకు అంతరాయం కలిగించడం మంచిది కాదు. మీకు వ్యక్తిగత సంబంధాలు కూడా ఉన్నాయి. అక్కా, తమ్ముడు అని సంబోధించుకుంటారు. అక్కా అన్నారు.. మా అక్కలు అని అన్నారు. మా అక్కలు అన్న దానికి ద్వంద్వార్థాలు తీసుకుని .....

శ్రీమతి పి.సబిత ఇంద్రారెడ్డి (మైకు లేకుండా):- ముంచిదంటే ఏమిటి? ఎవరిని ముంచాము?

శ్రీ పాయల్ శంకర్ :- అక్కా, మనం మాట్లాడే టప్పుడు కొన్ని ఫ్లోలో మాట్లాడుతాము. ఏదిఏమైనా కొత్త సభ్యులకు ఈ సభ నేర్పించే విధంగా ఉండాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కా, మీతరపున మీ హక్కులను కూడా కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సభాసాంప్రదాయాలను గౌరవించాలని మీకు చెబుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన స్పీకర్‌గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ప్యానెల్ స్పీకర్:- స్కిల్స్ యూనివర్సిటీ బిల్లుపై గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడవల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, ఈ శాసనసభ ఈ దేశ చరిత్రను ఒకసారి పరిగణనలోకి తీసుకుంటే ఈ దేశంలో కరువు విలయతాండవం చేస్తూ ఆనాడు ఈ దేశంలో 90 శాతంపైగా జనాభా వ్యవసాయం, కులవృత్తులు, చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న క్రమంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు మొట్టమొదటి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పంచవర్షప్రణాళిక విధానం తీసుకొచ్చి, ఈ పంచవర్షప్రణాళిక విధానంలో ఎడ్యుకేషన్ అండ్ ఇరిగేషన్ మొదటి ప్రాధాన్యతగా పెట్టుకొని దేశం నలుమూలలా మారుమూల ప్రాంతాలలో యూనివర్సిటీలను ప్రారంభించడమే కాకుండా ప్రతి పేదవాడికి విద్యను అందుబాటులోకి తీసుకొనిరావాలని రిజర్వేషన్లు తీసుకొచ్చి, రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చి పేదవాళ్లకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చి భాషాజ్ఞానం, సాంకేతికపరిజ్ఞానం, ఉద్యోగఉపాధి అవకాశాలు కల్పించడానికి వారు పునాదులు వేసి ఈ దేశాన్ని అభివృద్ధిపథంవైపు నడిపించే ప్రయత్నం చేశారు. వారి తర్వాత వచ్చిన శ్రీమతి ఇందిరాగాంధీగారు చదువుకునే ఎస్సీ,ఎస్టీలకు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడమే కాకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రభుత్వంవైపు నుంచి కల్పించడానికి పబ్లిక్ సెక్టార్ యూనిట్లను ప్రారంభించి అది రైల్వే , ఎల్ఐసి, డిఫెన్స్, ఎయిర్‌పోర్ట్స్, పోర్ట్స్, నేషనల్ హైవేలు కావచ్చు.. ఈ విధంగా రకరకాల ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి కోట్లాది ఉద్యోగాలు ఎస్సీ,ఎస్టీల పిల్లలకు, విద్యార్థులకు కల్పించి తద్వారా వాళ్లకుటుంబాలు అభ్యున్నతివైపు నడిపించడానికి పునాదులు వేశారు. వారి తర్వాత వచ్చిన మన్మోహన్‌సింగ్ గారు కానీ, వి.పి.సింగ్ గారు కానీ, అదే విధంగా పి.వి.నరసింహారావుగారు,రాజీవ్‌గాంధీగారు కానీ సరళీకృత విధానాలతోపాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉన్నప్పుడే ప్రపంచంతో పోటీపడవచ్చు అన్న ఆలోచన చేశారు. అందుకే రాజీవ్‌గాంధీగారు ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి సాంకేతిక యుగంలో 21వ సెంచరీకి ఈ దేశంలో ఉండే కోట్లాది మంది యువకులను ముందుకు తీసుకెళ్లడానికి ఒక అవకాశాన్ని ఇచ్చారు. వారు ప్రవేశపెట్టిన సాంకేతికపరిజ్ఞానం, టెక్నాలజీని, కంప్యూటర్ యుగాన్ని దృష్టిలో పెట్టుకొని ఆనాడు శ్రీ రాజీవ్‌గాంధీగారి నేతృత్వంలో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటిసారి మాదాపూర్‌లో హైటెక్ సిటీ కోసం పునాదులు వేశారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో ఐ.టి. రంగం వేళ్లూనుకోవడానికి హైటెక్ సిటీకి పునాది వేసి ఈ రోజు సాంకేతిక నిపుణులను తయారు చేయడానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకున్నది. ఇదేకాకుండా ఈ దేశంలో ఒక

ఆర్గనైజేషన్ స్టడీ చేసి ఈ దేశంలో ఉన్న ప్రతి పది ఐ.టి.రంగ నిపుణులలో భారతీయులు ప్రతి నలుగురులో ఒకరు తెలుగువారని తేల్చారు. అంటే నేడు ప్రపంచంలో సిలికాన్ వ్యాలీ నుంచి మొదలుపెడితే ఏ దేశమైనా సాంకేతిక రంగంలో నిపుణులు కావాలంటే అది భారతీయులవైపు మళ్లి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయి. గూగుల్ కావచ్చు, మైక్రోసాఫ్ట్, యాపిల్ సంస్థ కావచ్చు ఈ విధంగా ఏదైనా కావచ్చు ప్రపంచంలో సాంకేతికంగా ఈరోజు ఎదిగిన సంస్థలు ఆ కంపెనీల యొక్కసి.ఇ.ఓలు మన తెలుగువాళ్లు ఉండడం మనకు గర్వకారణం. దీనికంతా ఆనాడు శ్రీరాజీవ్‌గాంధీ గారు ఈదేశాన్ని కంప్యూటర్ యుగంవైపు మళ్లించడం. కంప్యూటర్ చదువుల ద్వారా ప్రపంచ పరిజ్ఞానం మన దగ్గర వచ్చి పరిపాలనలో పారదర్శకత తీసుకొచ్చి అవినీతిని నిర్మూలించడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు తీసుకున్న నిర్ణయాలే ఈరోజు ఈ దేశం కంప్యూటర్ యుగంలో ప్రపంచంతోపోటీ పడుతుంది. మరి ఈరోజు అది సరిపోతుందా అంటే అది సరిపోదు. ఎందుకంటే ఈ రోజు మనం చదువుకుంటున్న చదువులు ప్రపంచానికి ప్రపంచంలో వస్తున్న మార్పులను మనం పూర్తిగా దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది.

నేడు మన పిల్లలు అమెరికా, ఆస్ట్రేలియా, లండన్‌కి వెళ్లి యూనివర్సిటీలలో చదువుకుంటున్నారు. లండన్‌లో ది బెస్ట్ యూనివర్సిటీలో మన పిల్లలు చదువుకుంటున్నారని గొప్పగా మనం చెప్పుకుంటున్నాము. లేకపోతే అమెరికాలో మంచి యూనివర్సిటీలో మా పిల్లలు చదువుకుంటున్నారని చెప్పుకుంటాము. అదేవిధంగా మన ప్రాంతానికి వచ్చినప్పుడు ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో మన పిల్లలు చదువుకున్నారని గొప్పగా చెప్పుకునేపరిస్థితి. కానీ ఈరోజు సర్టిఫికేట్‌తో ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరకడం కష్టమైపోయింది. పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి యువకుడి మీద ప్రపంచంతోపోటీ పడవల్సిన పరిస్థితులు వచ్చాయి కాబట్టి ఈరోజు అన్ని రకాలుగా ఆలోచన చేసి ఆనాడు శ్రీధర్‌బాబుగారు, దామోదర్‌రాజనర్సింహగారు మంత్రులుగా ఉన్నప్పుడు 2004 నుంచి 2014వరకు తమరు కూడా మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ ఇవ్వాలని పాలమూరు యూనివర్సిటీ,మహాత్మా గాంధీ యూనివర్సిటీ,శాతవాహన యూనివర్సిటీ, నల్గొండలో, మహబూబ్‌నగర్‌లో, కరీంనగర్‌లో,నిజామాబాద్‌లో రూరల్ ప్రాంతాలలో కూడా యూనివర్సిటీలను ప్రారంభించారు.

మన విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు కావడానికి అవసరమైన విద్యా ప్రమాణాలను పెంచడానికి యుపిఏ 1, యుపిఏ 2 నిర్ణయాలు తీసుకున్నారు. ఇన్ని నిర్ణయాలు తీసుకున్నా ఐటిఐలను ప్రారంభించిన పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించినా, ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించినా, IIT, IIIT లాంటి సంస్థలను ప్రారంభించినా ఈరోజు ప్రపంచంలో ఇంకా సాంకేతిక నిపుణుల కొరత ఉన్నది. సాంకేతిక నైపుణ్యానికి ప్రపంచం ఆహ్వానం పలుకుతుంది. నేడు ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన సందర్భంలో.. నేడు తమరికి తెలుసు. ఇక్కడ మా మిత్రులు ఉత్తర తెలంగాణకు సంబంధించిన వాళ్లు ఉన్నారు. జగిత్యాల, కోరుట్ల ఇతర కరీంనగర్ ప్రాంతాల నుంచి మంథని ప్రాంతాల నుంచి మిడిల్‌ఈస్ట్ కంట్రీలలో ఈరోజు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు వాళ్లు వెళుతున్నారు. నేడు వాళ్లు అక్కడకు వెళ్లి ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్ కావచ్చు, నిర్మాణ రంగాల్లో పని చేసేవాళ్లు కావచ్చు, ఏ.సి. రిపేర్ చేసేవాళ్లు కావచ్చు, డ్రైవర్లు కావచ్చు ఇలాంటి సాంకేతిక నైపుణ్యం ఉంటే అక్కడ దళారుల చేతుల్లో చిక్కి మగ్గిపోయి జైళ్లల్లో కాలం గడపాల్సిన పరిస్థితి రాదు. ఇవ్వాళ ఉత్తర తెలంగాణకు చెందిన గల్ఫ్‌లో పని చేసే కార్మికులు చనిపోతే శవాన్ని తెచ్చుకోవడానికి నెలల తరబడి నిరీక్షించవలసిన పరిస్థితి.

1.20 మ. ఉద్యోగం కోసమని అక్కడికి పోయి దళారుల చేతుల్లో, గల్ఫ్ ఏజెంట్ల చేతుల్లో మోసపోయి సాంకేతిక నైపుణ్యం లేకపోవడం వల్ల బానిసలుగా, కార్మికులుగా, వెట్టిచాకిరి కార్మికులుగా మారి పోయే

పరిస్థితి ఈరోజుల్లో మిడిలీస్ట్ కంట్రీస్‌లో జరుగుతోంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఈరోజు ప్రపంచానికి ఏమి అవసరముందో అటువంటి నైపుణ్యాన్ని నేర్పాలని అనుకున్నాం. మనమంతా గ్రామాల నుండి వచ్చాం. మన తాతలు, ముత్తాతలకు పుట్టిన పిల్లలకు గ్రామాల్లో కుల వృత్తులు, చేతి వృత్తులను నేర్పేవారు. వ్యవసాయం కావచ్చు, కల్లుగీత కార్మికులు కావచ్చు, మత్స్యకారుల కార్మికులు, నాయి బ్రాహ్మణులు కావచ్చు, వాషర్‌మెన్ కమ్యూనిటీ కావచ్చు. కుల వృత్తులను కుటుంబాల వారీగా నేర్చుకొని జీవనం సాగించేది. ఈరోజు ఆ కుల వృత్తుల్లో నైపుణ్యాన్ని పెంచుకొని నాయి బ్రాహ్మణులు బ్యూటీ పార్లర్లలో పనిచేస్తున్నారు. ఈరోజు ప్రతి కులవృత్తి సాంకేతికంగా అభివృద్ధి చెందడం ద్వారా ప్రపంచంలో కొత్త రూపాలలో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు డిగ్రీ మరియు ఇంజనీరింగ్ పట్టా తీసుకొని బయటకు వస్తే వారి చేతుల్లో పట్టాలున్నాయి గానీ, ఉద్యోగ అవకాశాలు దొరకడం లేదు. ఎందుకంటే, వారికి వృత్తి నైపుణ్యం సన్నగిల్లడం వల్ల ఈరోజు ఆ సమస్యలు వచ్చాయి.

అందుకే ప్రపంచంలో జరుగుతున్న మార్పులను, ప్రపంచం యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని నేను, నా మంత్రివర్గ సహచరులు, మా అధికారులు ఆలోచన చేసి ఈరోజు దేశానికే ఆదర్శంగా నిలబడేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని అనుకున్నాం. అందులో అన్ని రకాలకు సంబంధించిన నైపుణ్యాలను విద్యార్థినీ/విద్యార్థులకు నేర్పాలని ఆలోచన చేశాం. ఎంత గొప్ప ఆలోచన అంటే, ఈరోజు కేవలం డిగ్రీల కోసం, చదువుల కోసం యూనివర్సిటీలు పని చేయడం కాదు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పాలని చెప్పి మా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అందుకే Young India Skills University, Telangana అని ఈరోజు కొత్త యూనివర్సిటీ కొరకు ఈ సభలో బిల్లు ప్రవేశపెట్టాం.

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమమే ఉద్యోగ సమస్య. తెలంగాణ విప్లవమే నిరుద్యోగ సమస్య. ఆనాడు పాల్వంచలో 1969లో ఒక చిన్న ఉద్యోగం కోసం జరిగిన పోరాటం. అది పెద్దదై పెరిగి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమమే నిరుద్యోగ సమస్య మీద, ఉద్యోగ అవకాశాల మీద నిర్మాణం జరిగింది. అందుకే వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ప్రపంచంతో పోటీపడే Young India Skills University, Telangana బిల్లుని ఈరోజు ప్రవేశపెట్టుకున్నాము. Young India అనే పేరు మీద మహాత్మాగాంధీ గారు 1919నుండి 1931వరకు ఆయన ఒక పత్రికను నడిపారు. స్వతంత్ర్య పోరాటంలో యంగ్ ఇండియా చాలా కీలకమైన పాత్ర పోషించింది. విశ్లేషణలు, వార్తలతో చైతన్యం తీసుకువచ్చి ఈ దేశ ప్రజలను అందరినీ కూడా స్వాతంత్ర్య పోరాటం వైపు తిప్పి ఆనాడు మహాత్మాగాంధీ గారు నడిపించిన యంగ్ ఇండియా పత్రిక పేరుతోనే ఈరోజు Young India Skills Universityగా తీసుకురావడం జరిగింది. మహాత్మాగాంధి గారి స్ఫూర్తితో ఈరోజు ప్రారంభించుకుంటున్నాము. రాజీవ్‌గాంధీ గారు ఇచ్చిన సాంకేతిక స్ఫూర్తితోని ఈరోజు ఈ యూనివర్సిటీనీ ప్రారంభించుకుంటున్నాము. ఆర్థిక తత్వవేత్త, ఆర్థిక మేధావి పది సంవత్సరాలు సరళీకృత ఆర్థిక విధానాలని ఈదేశంలో ప్రవేశపెట్టి ప్రపంచంలోనే ఈరోజు ఈ దేశాన్ని వేగంగా ముందుకు నడిపించి, 5 ట్రిలియన్ ఎకానమీ వైపు దేశాన్ని ముందుకు తీసుకువెళ్లిన శ్రీ పి.వి. నర్సింహా రావు గారిని దృష్టిలో పెట్టుకొని ఈ స్కిల్స్ యూనివర్సిటీని తెచ్చుకోవడం జరుగుతుంది. ఇంత గొప్ప ఆలోచన ఈ ప్రభుత్వం చేసి లక్షలాది మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని చూస్తున్నాము. వాళ్లు ఉద్యోగాల కొరకు చేయి చాచడం కాదు, వాళ్లే ఉద్యోగాలు కల్పించే విధంగా వాళ్లలో నైపుణ్యం పెంచాలని ప్రభుత్వం చేస్తున్నప్పుడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఈ సభలోకి వచ్చి ఇంత గొప్ప బిల్లు తీసుకువచ్చినప్పుడు ఏమైనా సూచనలు చేసి ఉంటే మేము స్వాగతించి

ఉండేవారిమి. ఈ రోజు చాలా ముఖ్యమైన సమయం. వారి అనుభవాన్ని రంగరించి వారు సూచనలు ఏమి ఇచ్చినా కూడా మేము సిద్ధంగా ఉన్నామని చెప్పినా కూడా వారు ఈ సభకు రాలేదు, అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాము. వచ్చినవాళ్లు వాకౌట్ చేశారు, అది కూడా వాళ్ల విజ్ఞతకు వదిలేస్తున్నాము. మేమేమి చెప్పదలచుకోలేదు.

అయితే మిత్రుడు మరియు కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఫీజుకు సంబంధించిన వివరాలు పూర్తిగా ఇందులో పొందుపరచలేదు, ఏమేమి కోర్సులున్నాయని అడిగారు. ఈ Young India Skills University, Telanganaలో దాదాపుగా 17 కోర్సులను ప్రవేశపెట్టాలని మేము నిర్ణయం తీసుకున్నాం. ఈ 17 కోర్సులు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి. దీని నిర్వహణ కోసం పిపిపి మోడల్ తీసుకువచ్చాం. ఫీజులకు సంబంధించి కూడా పూర్తి వివరాలు ఇచ్చాము. అందులోని కొన్ని అంశాలను మీద్వారా తెలంగాణ యువతకు నేను చెప్పదలచుకున్నాను.

ఇందులో మేము ప్రవేశపెట్టబోయే కోర్సులు. 1.Health Care, 2.Pharmaceutical Life Science, 3.Artificial Intelligence and Information Sciences, 4.Tourism and Hospitality, 5.Automotive and Electric Vehicles, 6.Banking Financial Services and Insurance, 7.Animation, Visual Effects, Gaming and Comics, 8.Construction and Interiors, 9.Advanced Manufacturing, 10. Retail Operations and Management, 11.e-Commerce and Logistics,12.Renewable Energy,13.Food Processing and Agriculture,14.Beauty and wellness,15.Media, Gaming and Film ,16.Electronics and Semi Conductors,17.Digital Design..

ఇట్లాంటి కోర్సులను అన్నింటినీ కూడా మూడు రకాలుగా చేయడం జరిగింది. సర్టిఫికేట్ కోర్స్, అంటే మూడు నెలల నుండి ఆరు నెలల వరకు వారికి శిక్షణను ఇచ్చి, దానికి సంబంధించిన సర్టిఫికేట్ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని. 2. డిప్లొమా కోర్స్ – విద్యార్థులు రెండు సంవత్సరాలో, మూడు సంవత్సరాలలో చదువుకుంటే వారికి డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తాం. ఇంతకుముందు స్కిల్స్ యూనివర్సిటీలల్లో డిగ్రీ ఇచ్చే విధానం లేదు. డిగ్రీ ఇవ్వకపోవడం వల్ల వారు ఉన్నత విద్యకు వెళ్లడానికి ఇబ్బందికరం అవుతుందని ఆలోచన చేసి అధికారులతో చర్చించి డిగ్రీ పట్టాలు కూడా ఈ స్కిల్స్ యూనివర్సిటీలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. డిగ్రీ పట్టా వస్తే వారు భవిష్యత్తులో పిజిలు, పిహెచ్‌డిలు చదవడానికి పునాదులు అవుతాయని చెప్పి డిగ్రీలను కూడా ఇందులో ఇవ్వాలని నిర్ణయం తీసకున్నాము.

అదేవిధంగా fees structureలో కూడా వారు ఏదైతే అనుమానం వ్యక్తం చేశారో, అటువంటి అనుమానాలు వారు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. వారికి fees structure గురించి స్పష్టంగా చెప్పదలచుకున్నాను. 42వ పేజీలో క్లియర్‌గా Fee receipts, estimates, revenue from Fees INR 170 Crores across 3 years, assuming an average course fees is INR 50,000 on an average.. సంవత్సరానికి సుమారుగా పిల్లలు యాభై వేల రూపాయలు మాత్రమే చెల్లించేట్లు. అంటే, ప్రతి పేదవాడి పిల్లలు చదువుకునే విధంగా ఐఎస్‌బి లాగనో, ఇతర కార్పొరేట్ యూనివర్సిటిల లాగనో ఎక్కువ, ఎక్కువ ఫీజులు తీసుకోదలచుకోలేదు. ఈ ఫీజులు కూడా అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ పిల్లలకు ప్రభుత్వమే ఫీజులు చెల్లించి ఉచితంగా వారికి శిక్షణను ఇచ్చి, వారికి హాస్టల్ వసతులు కల్పించి, వారిని నిపుణులుగా తయారు చేయాలనేదే మా ఆలోచన. దానికోసమే మా మంత్రివర్గ సహచరులు, అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈరోజు తమరికి తెలుసు. తుక్కుగూడ ప్రాంతంలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో శ్రీమతి సోనియాగాంధీతో ఆరు గ్యారంటీలు, సెప్టెంబర్ 17, 2023 నాడు లక్షలాది మంది సమక్షంలో ఎప్పుడైతే ఆరు గ్యారంటీలు ఇచ్చామో, అదే తుక్కుగూడా నుండి కూతవేటు దూరంలోని ముచ్చర్లలో 57 ఎకరాల్లో రూ.100 కోట్లు తక్షణమే విడుదల చేసి ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు Young India Skills University, Telanganaకి ఫౌండేషన్

వేసుకుంటున్నాము. ఈరోజు భూమి పూజ చేస్తున్నాము. అక్కడ అడ్మిషన్స్ ఇవ్వాలంటే ఇంకా కనీసం సంవత్సరం పడుతుంది. అందుకే ఒక్కరోజు కూడా వృథా చేయవద్దని చెప్పి ఏస్కీ అంటే .. Engineering Staff College of India, Madhapurలోని గచ్చిబౌలి ప్రాంతంలో ఏదైతే ఏస్కీ ఉందో అందులో ఈ సంవత్సరమే ఆరు కోర్సులకు గానూ 2000 విద్యార్థులను చేర్చుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎందుకంటే, నిరుద్యోగ యువకులకు ఒక్కరోజు కూడా ఆలస్యం జరిగినా అన్యాయం జరుగుతుందని చెప్పి అందులో 6 కోర్సుల్లో తక్షణమే అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా 2000 మంది విద్యార్థినీ/విద్యార్థులకు శిక్షణను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

అందులో 1. School of Pharmaceutical and Life Sciences 2.School of e-Commerce and Logistics 3.School of Banking Financial Services and Insurance 4.School of Construction and Interiors 5. School of Retail Operations and Management 6.School of Animation, Visual Effects, Gaming and Comics. ఈ ఆరు కోర్సులను ప్రఖ్యాతి చెందిన Reddy Labs Pharmaceuticals లాంటి వారే బాధ్యత తీసుకొని వారే సిలబస్ తయారు చేసి, వాళ్లే శిక్షణను ఇచ్చి, వాళ్లే వాళ్లందరికీ ఉద్యోగాలిస్తామని వాళ్లే ముందుకు వచ్చారు. అదేవిధంగా బ్యాంకింగ్ సైడ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారే ముందుకు వచ్చి, విద్యార్థులకు శిక్షణను ఇవ్వడానికి పూర్తిగా సహకరించి, వారందరికీ ఎస్‌బిఐలోనే ఉద్యోగాలిస్తామని ముందుకు వచ్చారు. అదేవిధంగా Construction and Interiors National Academy of Construction వారు విద్యార్థులకు శిక్షణను ఇచ్చి, అందులోనే విద్యార్థులకు ఉద్యోగాలిస్తామని చెప్పి ఉద్యోగ భద్రత కల్పించేందుకు ముందుకు వచ్చారు. Retailers Association of India ముందుకు వచ్చింది. అదేవిధంగా Telangana VFX Animation and Gaming, ముందుకు వచ్చింది.

1.30 మ. అధ్యక్షా, ఇందులో ఉన్న గొప్పతనమేమంటే, ఏ విభాగంలో విద్యార్థులను సెలెక్ట్ చేస్తామో, ఆ స్టేజ్ నుంచే ఆ సంస్థలు ఇన్వాల్వ్ అవుతాయి. ఆ పిల్లల్ని చేర్చుకోవడం, వాళ్ళకి స్కాలర్‌షిప్పులివ్వడం, వాళ్ళకి ట్రైనింగ్ ఇవ్వడం, ట్రైనింగ్ పూర్తయిన వెంటనే వాళ్ళ సంస్థల్లోనే ఉద్యోగాలివ్వడానికి ఈ సంస్థలన్నీ ముందుకొచ్చాయి. ఆయా సంస్థలతో మాట్లాడుతున్నాం. దీనికి ఛాన్సలర్‌గా..., జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖ వ్యక్తులని ఛైర్మన్‌గా పెట్టాలని, జాతీయస్థాయిలో ప్రసిద్ధిగాంచిన వైస్‌ఛాన్సలర్‌లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్. ప్రభుత్వం వైపు నుంచి, ప్రైవేటు వైపు నుంచి, అన్ని రంగాల నుండి పెట్టి..., ఒక మంచి మేనేజ్‌మెంట్‌తో ట్రిపుల్ ఐటి మోడల్‌లో ఈ సంస్థను నడపాలనుకుంటున్నాం. అధ్యక్షా, ఇక్కడ ప్రారంభమైన ఈ యూనివర్శిటీ ఇక్కడ ఆగదు. వివిధ జిల్లాలలో కూడా, వీటిని ఎక్స్‌టెండెడ్ కాలేజీల కింద పెట్టి, గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుద్యోగ యువకులకి కూడా ఇవాళ శిక్షణనివ్వాలనే గొప్ప ఆలోచనతో మేము ముందుకు వస్తున్నాం.

అధ్యక్షా, రాజకీయాలు ఎన్నైనా ఉండనీయండి. మళ్ళీ కొట్లాడుకుందాం. చాలా వివరాలు మాట్లాడుకుందాం. మాకేం అభ్యంతరం లేదు. రాజకీయపరమైన చర్చ కావాలంటే, ఆల్రెడీ 31వ తారీఖు వరకు బడ్జెట్ ఆమోదం కొరకు సభ అంటే, లేదు కొనసాగించాలని వారంటే, తమరి అనుమతితో రెండవ తారీఖు వరకు మా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ అవకాశమిచ్చారు. చర్చలో పాల్గొనండి, ఇష్యూ బేసిస్‌లో డిబేట్స్ చేయండి. ఏ ఇష్యూను ఆ ఇష్యూగా ప్రత్యేకంగా చూడండి. మీరు ఎందుకు రాజకీయంగా కలగాపులగం చేసి, రాజకీయ ప్రయోజనం తప్ప ఇంకొక ప్రయోజనమే లేనట్లుగా ఈ సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో, ఎందుకు ప్రవర్తిస్తున్నారో, నాకైతే అర్థం కావడం లేదు. మేము బాధ్యతాయుతంగా, ఈరోజు తెలంగాణ లక్షలాది యువకులు మాపైన ఒక గురుతరమైన బాధ్యతను పెట్టారు, మేము ఆ బాధ్యతను నెరవేర్చాలి అని రోజుకు 18 గంటలు కష్టపడి, ప్రపంచంతో పోటీపడి, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచి,

నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే పట్టుదలతో మేము ఈరోజు ముందుకెళ్తున్నాం.

అధ్యక్షా, ఈరోజు పేపర్లలో రోజూ చూస్తున్నారు కదా... ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థులు గంజాయి సరఫరా చేస్తూ దొరికారు. డాక్టర్లు చదువుకునే పిల్లలు గంజాయి కొనుగోలు చేస్తూ, గంజాయి సేవిస్తూ దొరికారు. పాఠశాలలకు చెందిన చిన్న చిన్న పిల్లలు, 6వ తరగతి, 7వ తరగతి చదివే పిల్లలు, ఆడపిల్లలు మగపిల్లలు డ్రగ్స్‌కు బానిసలై తెలంగాణ సమాజమంతా వ్యసనాలకు బానిసలై, గంజాయి, డ్రగ్స్‌కు లోనవుతుంటే, ఆ యువతని బయటకి తేవాలి, పని కల్పించాలి, వారికి శిక్షణనివ్వాలి, వృత్తినైపుణ్యం పెంచాలి, ప్రపంచంతో పోటీపడాలని ఇవాళ మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే అభినందించాల్సింది పోయి, సహకరించాల్సింది పోయి కాళ్ళలో కట్టెపెట్టి కింద పడేసి, ఈ చర్చే జరగొద్దని, ఈ చర్చను పక్కదోవ పట్టించాలని..., నిన్నకాక మొన్న, మీ అందరి సమక్షంలో రైతు రుణమాఫీ రెండవ విడత, దాదాపుగా లక్షా యాభైవేల వరకున్న రైతులకు రూ.6 వేల కోట్ల 198 లక్షలను మా ఆర్థిక మంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు చేస్తే, ఆ చర్చ ఇక్కడ జరగొద్దు, రైతులకు చేరొద్దని... ఎంత దుర్మార్గమైన ఆలోచన, రాజకీయ పాచికతో సభను స్థంభింపజేసి, ఆడబిడ్డల్ని అడ్డం పెట్టుకొని, అక్కల్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తారా అధ్యక్షా. ఇదా..! నేను మాట్లాడాలనుకుంటే చాలా మాట్లాడగలను.

(ఈ సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి మరియు శ్రీమతి కోవా లక్ష్మి గార్లు సభలోనికి వచ్చి, వారి స్థానాల్లో నిలబడ్డారు)

ఆ అక్కలకు నేను చెప్పగలను. ఆ అక్కలను నేను స్వంత అక్కలుగా భావించాను. ఒక అక్క నన్ను నడిబజార్లో వదిలేసినా, నేనేమనలేదు. ఇంకొక అక్క ఎన్నికలకు పోతే, నామీద రెండు క్రిమినల్ కేసులైనాయి. ఈ రోజుకూ నేను కోర్టుల చుట్టూ తిరుగుతున్నా. మీరు మాత్రం అక్కడికెళ్ళి మహిళా కమిషన్ ఛైర్పర్సన్ తెచ్చుకున్నారు, ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారు, ఎమ్మెల్యేలయ్యారు. నేనేమన్నా అన్నానా అధ్యక్షా? నామీద కేసులు తీయాలని..., అరే, తమ్ముడు నా ఎలక్షన్స్‌కు వచ్చిండు, ఆయన మీద ఎందుకు కోపం, కేసులు తీయండని ఎన్నడైనా చెప్పారా? అయినా, నేను అక్కలని ఏమీ అడగలేదు కదా. వారిని నేను స్వంత అక్కలుగానే భావిస్తున్నానని చెప్పాను.

శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి (మైకులేకుండా):- నా మీద కూడా కేసులున్నాయి.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- నా కుటుంబ సభ్యురాలు సీతక్క అని చెప్పాను. సీతక్క పట్ల ఎంత అవమానకరంగా మాట్లాడారు? ఇవాళ సోషల్ మీడియాలో ఒక వీడియో పెట్టారు. అది చూపిస్తే సభ గౌరవ తగ్గుతుంది కాబట్టి, నేను చూపించడం లేదు. సీతక్క అక్కడ నుంచుంటే, వెనకాల్నుంచి ఒక సభ్యుడొచ్చి ఇంకొక సభ్యుడితో మాట్లాడుతుంటే, ఇవాళ బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పెట్టిన మీమ్స్ చూస్తే, మీరే ఆ వేదిక మీది నుండి వచ్చి వాళ్ళను చెప్పు తీసుకొని కొడ్తారు అధ్యక్షా, చేత్తో కూడా కొట్టరు. ఒక ఆదివాసీ బిడ్డ, ఉద్యమాల నుండి వచ్చిన బిడ్డ, పేదలకోసం కొట్లాడుతున్న సీతక్కను అవమానించే విధంగా.... ఇదేనా మీ నీతి, మీ జాతి...? ఇందుకోసమేనా మీరు... ఇట్లాంటి రాజకీయాలను పన్నుతారా? ఆమె ఆదివాసీ ఆడబిడ్డ కాబట్టి, ఆమెను అవమానించవచ్చా? ఇవాళ నేను ఈ వేదికపైనుండి ఆ అక్కలకు చెప్పదలచుకున్నాను. అక్కా, ఎవరి ఉచ్చులో పడి మీరు తప్పుదోవ పడుతున్నారో, వాళ్ళను నమ్ముకున్న స్వంత చెల్లెలు ఇవాళ తీహార్ జైల్‌లో ఉన్నది అక్కా, స్వంత చెల్లెలు తీహార్ జైల్‌లో ఉన్నది అధ్యక్షా.

శ్రీమతి వాకిటి సునీతా లక్ష్మారెడ్డి (మైకు లేకుండా):- సంబంధం లేని వారి గురించి మాట్లాడడం ఎందుకు?

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- స్వంత చెల్లెల్ని తీహార్ జైల్‌లో పెట్టి, ఢిల్లీకి వెళ్ళి మమ్మల్ని లోపల పెట్టొద్దు, మా చెల్లిని కావాలంటే ఇంకో ఏడాది లోపల పెట్టండని బేరసారాలు చేసుకున్న నీచులు అధ్యక్షా, వాళ్ళు. వాళ్ళ

గురించి ఏందక్కా, మీరు మాట్లాడేది? ఈ అక్కల కోసం కొట్లాడింది నేనధ్యక్షా, వాళ్ళు కాదు. కాబట్టి, ఆ అక్కలపట్ల... నేను మహిళలపట్ల గౌరవం ఉన్నవాడిని, అక్కలని గౌరవించేవాడిని. మంత్రివర్గ సమావేశంలో కుర్చీ లేకపోతే, కొండా సురేఖ అక్కనో, సీతక్కనో వస్తే, నేను లేచి వారికి సీటిచ్చాను ఎన్నోసార్లు. ఇక్కడా అక్కలున్నారు. ఈ తమ్ముడిని నమ్ముకున్న అక్కలు మంత్రులై ముందు వరసలో ఉన్నారు. ఆ దిక్కుమాలిన తమ్ముని నమ్ముకున్న అక్కల పరిస్థితేమిటో మీకు తెలుసుగా అధ్యక్షా. స్వంత చెల్లెలు జైల్లో ఉంది. ఆ చెల్లి గురించి మాట్లాడరు. కానీ, ఇవాళ రైతు రుణమాఫీని దెబ్బతీయడానికి, స్కిల్స్ యూనివర్శిటీ ఆలోచనను నిరుద్యోగ యువకులకు ఉపయోగపడకుండా అడ్డుకోవడానికి, ఇవాళ మా మాదిగ సోదరుల ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తే, వాళ్ళు సభకు రారు. ఇంతకుముందు మా సభ్యుడు బాగా చెప్పారు. ఒకనాడు దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తమని మోసగించిను. ఉపముఖ్యమంత్రి పదవిచ్చి బర్తరఫ్ చేసిను.

శ్రీమతి కోవా లక్ష్మి (మైకులేకుండా):- మీరు భట్టి అన్నను ముఖ్యమంత్రిని ఎందుకు చేయలేదు?

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి:- అట్లాంటి పరిస్థితిలో, శ్రీమతి సోనియాగాంధీ గారు మల్లిఖార్జునఖర్గే గారిని జాతీయ అధ్యక్షుడిగా చేసిను. శ్రీమతి సోనియాగాంధీ గారు, రాహుల్‌గాంధీ గార్లు తమరిని స్పీకర్‌గా చేసి ఆ కుర్చీలో కూర్చోబెట్టారు.

(అధికారపక్ష సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు)

మీరా కుమార్ గారిని లోకసభ స్పీకర్‌గా చేస్తే తెలంగాణ రాష్ట్రమిచ్చారధ్యక్షా. నేరెళ్ళలో దళితులను కరెంటు షాకులు పెట్టి, కొట్టించి, సంసార జీవితానికి పనికిరాకుండా హింసిస్తే, పరామర్శించడానికి మీరా కుమార్ గారు వస్తే, ఎయిర్‌పోర్టులోనే అరెస్ట్ చేశారు. అది వాళ్ళ నీతి, వాళ్ళ జాతి. ఇవాళవాళ్ళెందుకు రారు అధ్యక్షా? శ్రీమతి సోనియా గాంధీ గారు, రాహుల్‌గాంధీ గారు, మల్లిఖార్జునఖర్గే గార్లు తమరిని స్పీకర్‌గా చేసి అధ్యక్షా స్థానంలో కూర్చోబెడితే, మీరు అక్కడ కూర్చుంటే, వారు కింద అక్కడ (ప్రతిపక్షస్థానం వైపు చూస్తూ) కూర్చోవలసి వస్తుందని, మీ ముందల కింద కూర్చోకూడదనే ఇవాళ సభకు వస్తలేడు.

(అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

ఏ దళితుడినైతే ముఖ్యమంత్రి చేస్తానని మోసగించిండో, ఏ దళితుడిని ఉప ముఖ్యమంత్రిని చేసి అకారణంగా బర్తరఫ్ చేసిండో, వాళ్ళను అవమానించిన తాను మైకులో మాట్లాడాలంటే తను లేచి, ఒక దళిత బిడ్డను 'అధ్యక్షా, నాకు మైకివ్వండని' అడుక్కునే స్టేజికి చంద్రశేఖర్‌రావును ఇవాళ కాంగ్రెస్ తీసుకొచ్చింది. అదీ కాంగ్రెస్. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత మీకెక్కడుందని నేనడుగుతున్నాను. కాంగ్రెస్ గురించి మాట్లాడే నీతి, జాతి... సింగిల్ విండో డైరెక్టరు పోస్టుని చంద్రశేఖర్‌రావుకి ఎవరిచ్చారు? కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కాంగ్రెస్ సింగిల్ విండో డైరెక్టరు పోస్టుని ఇచ్చినా కూడా ఓడిపోయిండు. ఓడిపోయినా కూడా సింగిల్ విండో ఛైర్మన్‌ను చేసిను మదన్‌మోహన్ గారు. వాళ్ళకి రాజకీయ జీవితాన్నిచ్చిందే, కాంగ్రెస్. హరీష్‌రావు గారు ఏముండె అధ్యక్షా, వార్డు మెంబరుగా ఉండెనా? మీరు ఆరోజు ఎమ్మెల్యేగా ఉన్నారుగా. ఎమ్మెల్యే, వార్డు మెంబరు కాని హరీష్‌రావుని రాష్ట్రమంత్రిగా చేసింది రాజశేఖర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ కాదా అధ్యక్షా? ఇంతకంటే హీనమైన చరిత్ర ఎవరికైనా ఉంటదా అధ్యక్షా?

ఇన్ని విషయాలున్నా, మేమిక్కడ అవన్నీ ప్రస్తావించ దలచుకోలేదు. ఎందుకంటే, గొప్ప లక్ష్యంతో స్కిల్స్ యూనివర్శిటీ తీసుకొచ్చినాం. గొప్ప లక్ష్యంతో మాదిగ, మాల ఉపకులాల వర్గీకరణ కోసం మేము ముందుకొచ్చాం. గొప్ప లక్ష్యంతో రైతు రుణమాఫీ చేసి రైతుల్ని ఆదుకొని వాళ్ళని రుణవిముక్తుల్ని చేసి, వాళ్ళు ఆత్మగౌరవంతో తలెత్తుకుని తిరిగే విధంగా రైతుల్ని ముందుకు తీసుకెళ్ళాలని మేమొస్తే, వచ్చిన కాడ్నుంచి, మైకిస్తేనేమో శాపనార్థాలు, మైకియ్యకపోతే పోడియంలో... అధ్యక్షా, మొత్తం సమయం తీయండి. ఎన్ని గంటలు మాట్లాడారో లెక్కలు తీయండి. ఎందుకు నడిపారధ్యక్షా, మీరు అర్ధరాత్రి మూడున్నర వరకు? వాళ్ళకు మైకియ్యడానికే కదా! ఇది

మీ గొప్పదనం కాదా! గతంలో వాళ్ళు బడ్జెట్‌తోపాటు గ్రాంట్స్ గానీ, డిమాండ్స్ గానీ గెలిటెన్ చేసుకుంటూ, పాస్ చేసుకుని పోలేదా? ఐదు సంవత్సరాలు నేను ఎమ్మెల్యేగా ఉంటే, ఏ ఒక్కరోజూ అక్కడ (వెల్/పోడియం వైపు చూపిస్తూ) నిలబడనీయలేదు. లోపలికి వచ్చిన వెంటనే మార్షల్స్‌ని పెట్టి, గొర్రెలనీడ్చినట్లు ఈడ్చి బజార్లో పడేసిండు. మా సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారిని, మా మిత్రుడు సంపత్ కుమార్ గారిని శాసనసభ సభ్యత్వాలు రద్దుచేసి, చేయనిదానికి వాళ్ళని అన్యాయంగా శిక్షించి, ఉరేశారు. మేము అట్లా ప్రవర్తించినామా? వాళ్ళు ఎంతసేపు అడిగితే అంతసేపు ధర్నా చేయించినాం, మాట్లాడినంత సేపు మైకిచ్చాం, మంచి పనులకు సహకరించమని అడిగాం. ఇవాళ అక్కలు ఇక్కడ ఉన్నారు. నిరుద్యోగయువకులు మీ తమ్ముళ్ళు, మీ పిల్లలు. కాబట్టి, ఇప్పటికైనా ఇట్ల నిలబడి నిరసనలు తెలపడం వల్ల అక్కా, మీకు మంచి పేరు రాదు. చెడ్డోడిని పదిచ్చి వదిలించుకోవాలి, మంచోడిని పదిచ్చి సావాసం చేయాలంటారు.

1.40 & 1.50 మ. అట్లాంటి వారి సావాసం పనికిరాదక్కా. మీరు బయటివారు కాదు. నేనిప్పుడు కూడా చెబుతున్నాను. మా కుటుంబ సభ్యులు మీరు, మీ మంచి కోసం, అక్కల క్షేమం కోరుకునే తమ్ముడిగా నేను చెబుతున్నాను. నేను సమాజాన్ని చాలా చూశాను. నేను చాలా క్రింది నుంచి, గ్రామీణ ప్రాంతం నుంచి, ఉమ్మడి కుటుంబం నుంచి వచ్చాను. నాకూ అక్కాచెల్లెళ్ళు ఉన్నారు. అధ్యక్షా, అక్కలని అవమానించే అంత నీచమైన జాతి నాది కాదు. చెల్లెలు జైలులో ఉంటే రాజకీయాల కోసం బజారులో తిరగేవాడిని నేను కాదు అధ్యక్షా. అందుకే అక్కలతోబాటు వాళ్ళను కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రైతు రుణమాఫీని అభినందించండి. మాదిగల వర్గీకరణకు సహకరించండి. అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తాము, లేదా ప్రత్యేక శాసనసభ సమావేశాలు పెట్టి సుప్రీం కోర్టిచ్చిన జడ్జిమెంట్‌ను మా మాదిగ బిడ్డలకు వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయడానికి కూడా అవసరమైతే తమరి అనుమతి తీసుకొని మా మంత్రుల సహకారం తీసుకొని ప్రత్యేక సమావేశాలు పెట్టి ఇప్పుడిచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా మాదిగ సోదరులను ఆదుకుంటాము అధ్యక్షా. వారు దీని కోసం ఏండ్ల కొద్దీ, దశాబ్దాల కొద్దీ నిరీక్షించారు అధ్యక్షా. ఈ రోజు వారికి ఎంతో మంచి సంతోషకరమైన పండుగ రోజు. వాళ్ళ కళ్ళల్లో ఆనందం మనం పది నిమిషాలు కూడా చూడలేమా అధ్యక్షా? ఈ రోజు కోసం ఎన్ని తరాల వారు నిరీక్షించారు. ఈ రోజు ఇన్ని తరాల వారు నిరీక్షించగా ఒక మంచి అవకాశం వచ్చినందుకు వాళ్ళు పండుగ చేసుకునే సందర్భంలో మనం వారికి సహకరించాలి కదా అధ్యక్షా. దేవతలు యజ్ఞాలు చేస్తుంటే, రాక్షసులు భంగం కలిగించడానికి వచ్చారంట. ఈ రోజు సుప్రీం కోర్టులో మేము మంచి అడ్వకేట్లను పెట్టి, వాదింపజేసి జడ్జిమెంట్ తీసుకొచ్చాము. దామోదర రాజనర్సింహ గారు ఇక్కడనే ఉన్నారు. వారిని మరియు అడ్వకేట్ జనరల్‌ను పిలిచి దాదాపు నాలుగు గంటలు సమీక్షించి ఇది నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని, ఏండ్లకొద్దీ సాగడానికి వీలు లేదని, ఏది ఏమైనా కోర్టులో కేసు పూర్తి కావాల్సిందేనని నేను చెప్పడం జరిగింది. మా ఎమ్మెల్యేలందరినీ, మా నాయకులను పిలిచి నేను మాట్లాడాను. మిగతా మంత్రివర్గ సహచరులకు చెప్పాను. మనకు బాధ్యత వచ్చింది. మనం ఈ రోజు ప్రజా ప్రభుత్వం ఏర్పడి అధికారంలో ఉన్నామంటే ఆ బిడ్డలు మన పక్కన బలంగా నిలబడ్డారు, వాళ్ళను కాపాడే బాధ్యత మన మీద ఉన్నదని చెప్పి ఉద్దండులైన న్యాయవాదులను పెట్టి కేసు వాదించి కేసు తుది తీర్పును కానిస్టిట్యూషనల్ బెంచి నుంచి తీసుకొచ్చాము. ఇంత సంతోషకరమైన వార్త వారికి వచ్చినప్పుడు ఆ పిల్లల్లో మనం కలిసిపోయి వాళ్ళ ఆనందంలో మనం భాగస్వామ్యం కావాలి అధ్యక్షా. వాళ్ళతో భాగం పంచుకోవాలి. ఎందుకంటే ఈ అధికారాన్ని వాళ్ళిచ్చారు అధ్యక్షా. ఇక్కడ ఉన్న వాళ్ళను, ముఖ్యంగా ఈ సభలో ఇక్కడున్న మా అక్కలను అడుగుతున్నాను. ఆ దళిత బిడ్డలు ఓట్లు వేయకుండా మీరు ఎమ్మెల్యేలు అయ్యారా? నేను ముఖ్యమంత్రిని అయ్యానా? ఆ దళిత బిడ్డలు సంతోషపడే రోజు వస్తే మన పట్టుదలలు, పట్టింపులు పక్కన పెట్టి మన రాజకీయాలకు అతీతంగా.. Yes, ఈ బిడ్డల కోసమే నిలబడ్డాం, ఒకవేళ మా ఆత్మగౌరవాన్ని అవమానించిండని మేము భావించినా కూడా మాదిగ బిడ్డల కోసం మేము ముందుకొచ్చి

రాజకీయాలకు అతీతంగా మీకు అండగా నిలబడుతున్నామని మా అక్కలు మాట్లాడి ఉంటే వారు విజ్ఞత ప్రదర్శించినవాళ్ళయ్యేవారు, మాదిగ బిడ్డలకు కూడా అక్కలై ఉండేవారు. ఆ పెద్దక్కలను వారు గౌరవించి ఉండేవారు అధ్యక్షా. ఒక దొర చేతిలో, దొర పన్నిన కుట్రలో ఈరోజు మా అక్కలు చిక్కుకొని ఇటు బయటికి రాలేక, అటు లోపల ఉండలేక మదనపడుతున్నారు. మీరన్నా మా అక్కలకు దారి చూపించండి అధ్యక్షా. మీకు కూడా వారితో దగ్గరి పరిచయాలు ఉన్నాయి కదా. మీకున్న పరిచయాలు నాకు కూడా తెలుసు కదా అధ్యక్షా. మా అక్కలకు మీరన్నా మార్గం చూపించండి. ఏదేమైనా ఈ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లుకు భారతీయ జనతా పార్టీ సభ్యులు, మా మిగతా సభ్యులందరూ కూడా అండగా నిలబడినందుకు అందరి పక్షాన, తెలంగాణ నిరుద్యోగ యువకుల పక్షాన, అండగా నిలబడిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా మా ఎమ్ఐఎమ్ పార్టీ ఫ్లోర్ లీడర్ గారు సూచన చేసినందుకు సంతోషం. వారు ఇచ్చిన సూచనను పాటించడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. వారు ఇచ్చిన సూచన మేరకే నేను కూడా లేచి ప్రతి పక్షం వారు మాట్లాడాలని, వారికి మైకు ఇవ్వాలని మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాను. మైకు తీసుకుని మాట్లాడి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. మా మిత్రులు కూడా అర్థం చేసుకోవాలి. మైకు ఇస్తే మాట్లాడుతాము, మేము ఏది వినము, మేము పోతాము అనేది ఇది ఏం పద్ధతి అధ్యక్షా. ఇది ఏం పద్ధతి. మీరు మైకు ఇవ్వనంతసేపు ఇక్కడున్నారు. ఎవ్వరినీ మాట్లాడనివ్వలేదు. మైకు ఇచ్చిన వెంటనే మాట్లాడి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఇదేనా న్యాయం? అధ్యక్షా. అందుకే ఇక చర్చలు, వారి నుండి ఇక ఏం ఆశించలేము అధ్యక్షా. వారి నుండి ఏమన్నా ఆశిస్తే కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదినట్టే అవుతుంది అధ్యక్షా. కుక్క తోకకు కట్టె కట్టినంతసేపే సక్కగా ఉంటది. కట్టె తీయగానే అది మూడొంకర్లు తిరుగుతూనే ఉంటది. వాళ్ల బుద్ధి కూడా అటువంటిదే. దేవుడు వారికి జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటూ, ఈ స్కిల్స్ యూనివర్సిటీ బిల్లును ఆమోదింపచేసి, నాలుగు గంటలకు ఇక్కడ నుండి అందరు ఎమ్మెల్యేలకు, మంత్రులకు నేను మా శ్రీధర్‌బాబు గారి తరఫున ఆహ్వానం పలుకుతున్నాను. ముచ్చర్లలో నాలుగు గంటలకు స్కిల్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టెంకాయ కొట్టడానికి ఒక మంచి శుభకార్యం పెట్టుకున్నాము. కనుక మీరందరూ రావాల్సిందిగా ఆహ్వానిస్తూ, మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

(అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I just want to seek some few clarifications from the Hon'ble Chief Minister saheb regarding this Skills Development Bill and the Skills University which has been proposed by the Government. Sir, firstly,

اس سے پہلے کہ میں اپنے سوالات کو آپ کے ذریعہ حکومت کے سامنے رکھوں، میں یہ بات ضرور کہنا چاہوں گا کہ....

Sir, in my personal capacity, from my personal earnings and from my personal pocket, I run 10 Schools where almost 25,000 children are being provided with free Education and in all the Schools, I also run Vocational Training Courses. This House might be surprised, with all responsibility I am saying till now in last 20 years, I have trained 2.50 lakh (two and half lakh) women. Every Six months we have a course. We have course of Spoken English, Computer Course, Fashion Designing Course, Sewing Course, Multi- media Course, GST Course, Accounting course and we have 22 other courses like this. After completion of the Course; what we do is – like a woman has completed a Fashion Designing Course or a Sewing Course. Sir from my personal trust not from A.I.M.I.M. we provide them with a Sewing Machine. We also have beauty parlour training centres where we train them the ladies for beauty parlour course for ladies. We provide them with a beauty parlour kit also worth some around Rs. 1500/- where it has scissors, brushes, hair dryer and everything etc. We also have Hyderabadi Mehndi Designings. We provide that also. So, there are many courses. I have a good knowledge in this.

At the same time, we the A.I.M.I.M Party runs two Hospitals. In those two hospitals, there is a teaching hospital. Sir, in collaboration with my Trust and M.I.M's Trust, in Health Care Sector, there are courses such as a Dialysis Technician, C.T. Scan Technician, M.R.I. Technician, Respiratory Therapist Technician Training, Operation Theatre Training, X-Ray Technician. Sir, I just want to bring to your kind notice through you to the Government is that already the Health University is providing such courses.

Sir, in Andhra Pradesh N.T.R. University was there. Then later on, it was named as Y.S.R. University. Sir, after the formation of Telangana, we have been repeatedly requesting the Health University to start such courses. Sir, what is happening now is that what we need to take into consideration and the important point is that a student does his graduation for three years. Now, the question arises is that the Government of India is saying that graduation studies haveto be for four years. Now, my question is that when we are providing a Skills Development Course, the duration has to be smaller. If it is a three years course or a four years course, the students are not enrolling themselves. So, we have to look into this aspect also. This is very important. Diploma courses are there. They are too short. That the problem arises is that there are many courses which are not recognised by the Government of India. Sir, Health University is also offering a course. They started the same. I went there and met the Vice Chancellor. I requested the V.C. and gave a letter they said we will start B.Sc. Lab Technician. B.Sc C. M.R.I. Technician, B.Sc., C.T. Scan. The problem here is that he has to study for three years. Sir, three years become a very long period. After studying for three years, the saddest part is that he has a degree and the degree is not recognized in the International World. Here, the problem arises. Sir, we need to make sure that whatever Degrees and whatever Diplomas that we are going to give to these children, those Diplomas and Degrees should be recognized by the International Technical or Technology or Skills Development Boards. This is very important. This has not been done. Hon'ble Speaker Sir, for your kind information, the Government of India is also running such courses. They are charging fees to a tune of Rs. 1 lakh, 2 lakh, 3 lakh like that. So, what is happening is that a poor student is not able to pay the fees and do the courses. That is why, what is happening is that many of the hospitals and many of the Colleges are giving an unrecognised Skills training which is not recognized. With this the Young India Skills University, we have to make sure that these courses are recognized.

Sir, I also went to the Architecture Council which is there just beside the Technical Education Council. There I pursued and spoke and they were kind enough. They said Akbar saheb, we give you some courses. We have landscaping course. Landscaping is there. It is a very small course. The problem again there is for this Landscaping Diploma Course, they are asking to study for two years. Interior Designing is there. Sir, there are many things. The problem which I am trying to raise through you and bring to the kind notice of the Government is that already there are many Centres which are offering such courses. Sir, I am not against this Bill. I am not against it. The reason for me and my Party demanding that it be given to the Select Committee is that we can have a more through discussion on that. Fine we are having a discussion now and I take this as an opportunity. Sir, already Skills Development Courses are offered in different Departments in the State. Now, the question arises is that what would be the fate of those courses which are being offered by different Departments. Are you going to abolish that? Are you going to close or you not going to give a single paisa to them? I will give an example. Like Department of Collegiate Education, Skills and Knowledge Centre are running many courses. Previously also in the name of Jawaharlal Technology Knowledge Centre, crores of Rupees are being given and spent. Are you going to stop this or Are you going to continue this. This is a question? Department of Youth Services like SETWIN and other ITI's they are also running.

یہ جو بے روزگار نوجوان ہیں، ان کو روزگار پر لگانے کے لئے ایم آئی ایم،

Majlis-e-Ittehadul Muslimeen my Late father had then demanded Mr. T. Anjaiah Saheb was the Hon'ble Chief Minister, then at that time SETWIN was started in the Old City.

صاحب! آج بھی سٹ ون چلتا ہے۔ تو کیا آج آپ سٹ ون کو بند کردیں گے یا سٹ ون کو اس کے under لیں گے؟

جناب اے۔ ریونتھ ریڈی (JANAB A.REVANTH REDDY): صاحب! سینئر فلور لیڈر ایم آئی ایم نے جو بات پوچھی ہے، میں کہنا چاہتا ہوں کہ اس سے پہلے بھی آپ کے ناپلی کے ایم ایل اے بھی گواہ تھے۔ آئی ٹی آئیز جو پچھلے generation youth کو انڈسٹریل ٹریننگ سکھانے کے لئے جو بنائے گئے تھے، آج کی تاریخ میں ان کا جو syllabus ہے وہ outdated ہوگیا ہے۔ وہاں پر ٹریننگ حاصل کرنے کے بعد جو لوگ باہر آتے ہیں، انہیں باہر کوئی نوکری نہیں مل رہی ہے۔ اس لئے ہماری حکومت بنتے ہی ذمہ داری سے سوچ کر ہم لوگوں نے ٹاٹا کمپنی سے joint venture بنادیے۔ تو ان آئی ٹی آئیز کو ہم لوگوں نے Advanced Technology Centre, spending of Rs.2,324 crores, around Rs.2,400 crores, 86% from Tata and 14% from Government of Telangana, یہ سب سی ایس آر فنڈس سے ذمہ داری سے اس کارپوریٹ ٹاٹا سے ہم نے joint venture کیا۔ ہم نے پہلے ناپلی ہی میں قدم اٹھایا، جہاں پر زیادہ تعداد میں بے روزگار غریب نوجوان رہتے ہیں جن کو نوکری کی ضرورت ہے، جن کو ٹریننگ دینا ہے، ناپلی میں چار اداروں کے لئے Rs.130 crores سے ان اداروں کے قیام کے لئے میں خود مدھر بابو صاحب اور آپ کے ناپلی کے ایم ایل اے سنگ بنیاد رکھنے کے موقع پر اس دن حاضر تھے۔ وہاں پر حقیقت میں کیا ٹریننگ دے رہے ہیں اور آٹومیٹک مشنری کے ذریعہ کیا ٹریننگ دے رہے ہیں، ہم نے بتایا۔ ہم آئی ٹی آئیز اور سیٹ ون کو بند نہیں کررہے ہیں بلکہ موجودہ کورسس سے اور زیادہ اچھے کورسس جن کے ذریعہ دنیا میں مقابلہ کیا جا سکتا ہے، ان کارپوریٹ کمپنیوں کو ہم ساتھ میں لے کر 86% ان لوگوں کے جیب سے پیسے نکال رہے ہیں اور 14% ہمارے جیب سے نکال کر اور اس کو سو فیصد بنا کر تمام نوجوانوں کو نوکری دینے کے لئے ہم ٹریننگ دے رہے ہیں۔ ہمارے ارادہ کسی بھی ادارے کو بند کرنے کا نہیں ہے۔ یہ ایک ایسا ادارہ ہے with a Degree Certificate, with advanced technology, we are doing a better job for our unemployed youth. تو اس لئے اگر میرے دوست کو مزید اور کچھ شکوک ہوں تو آپ شام چار بجے وہاں پر آجائیے۔ وہاں ہمارے منسٹرس اور آفیسرس کو بھی میں بولتا ہوں۔ آپ کے پاس جو جو شکوک ہیں، ان سارے شکوک کو ہم لوگ صاف کردیں گے۔

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I welcome the reply given by the Leader of the House, Hon'ble Chief Minister Mr. Revanth Reddy saheb,

صاحب! میری ایک چھوٹی گزارش آپ کے ذریعہ یہ ہے کہ سی ایم صاحب ابھی سے سن لیجئے۔ میری بات مکمل ہی نہیں ہوئی اور آپ اٹھ کر بولنا چاہ رہے ہیں۔

Your are the Leader of the House Sir. I am a very small person Sir. You are too big. Please give us a chance.

صاحب! ابھی آپ کو بولنا کیا چاہ رہا ہوں، آپ مجھ وہ بات بولنے ہی نہیں دیے بلکہ اٹھ گئے۔ آپ بات پوری سن تو لیجئے صاحب۔ آپ نے کہا کہ سٹ ون بند نہیں ہوگا۔

Sir, I started by saying that the Diplomas which are being given are not recognised . Now, you are establishing this University, you can link these courses with this University so that a Certificate issued by the SETWIN is also recognised.

2.00 మ. This is what I wanted to say. You please affiliate them. There are many centres which are offering such courses but unfortunately those courses are not recognized. So, by linking them with this University, those courses can be recognized and the certificates issued by them will hold some weight and value if a student goes abroad and says that I have this Certificate and it is recognized. This is what I wanted to say. Hon'ble Chief Minister saheb has said about Advance Technology with Tata. Now, the question which arises is that we are spending money with the Tatas also. I have the Labour and Employment Advance Technology Centres of ITIs and other courses opened. These Skills centres are very useful for our students. There is no doubt about it. Tata Technology Limited will also assist in securing employment for these trainees. The project was launched by the Hon'ble Chief

Minister saheb, as he has just mentioned, at Mallepally ITI in the month of June, 2024. The total cost for this Public Private Partnership project is Rs. 2,324.02 crores out of which Rs. 307.95 crores are to be paid by the Government. Again, my submission and the question is that, you are spending money here, you are spending money there, so why don't you bring all of these courses wherever you are offering, under one umbrella of this University? ITIs are still in great demand.

صاحب! میں ایک موٹی بات کہتا ہوں۔

We always talk about Skills Development, this and that.

اگر آپ شہر حیدرآباد میں کوئی گھر بناتے ہیں تو میں کسی پر تنقید نہیں کر رہا ہوں، میں افسوس کے ساتھ کہتا ہوں کہ اگر ہمارے پاس کوئی میستری آتا ہے تو وہ یا تو اڑیسہ کا ہوتا ہے یا کسی اور جگہ کا ہوتا ہے۔ ہمیں تلنگانہ کا میستری بھی نہیں ملتا۔ صاحب! ہمارے پاس National Academy of Construction ہے۔ یہ تو غریب اور جاہل لوگ ہیں، ہم ان کو اس میں ٹریننگ دے سکتے ہیں۔

I am just giving a small example. Carpenters.. Carpenters are again dominated by Rajasthanis and North Indians. Why can't we have Carpenters from Telangana? False Ceiling work also, we see workers from Uttar Pradesh, Bihar and other areas. My submission through you is that, in this The Young India Skills University, we should give an opportunity and a chance to 7th fail and 10th fail students also so that we can also provide them with these Skills. This is my submission. When we say electricians, plumbers etc., they are also less. Any State's economy first backbone as far as India is concerned is agriculture but the real estate is also one of the biggest factor and so much of construction is coming up. Unfortunately, we are unable to generate employment to our own children and to our own people of the State of Telangana. This is why I was just requesting for the same. IIIT Basara is also offering some courses like this. Are you going to talk to them? Health University and Architecture Council also offer such courses. We need to call all of them, sit together, ask them as to what are the courses that they are offering and can we bring them under one umbrella of this University. This is what my submission is.

Hon'ble Speaker Sir, going further ahead, in this Bill, it has been mentioned at page No. 21: "Members representing the Scheduled Castes and Scheduled Tribes Community will be nominated by the Chancellor". Sir, my submission through you is that why only an SC/ST? I am not against them. It is good. What about OBCs as a Member? What about Women as a Member. What about Minorities as a Member? Why can't we have them? I request you to kindly bring in this change. The most important thing is that I started by saying that I also run this vocational training. If I want to have a recognition or an affiliation with this University, are you going to take care of and protect the Minority rights which are given in the Constitution or not? I am just giving an example, sorry Sir, I am taking time. In Engineering Colleges, Minority colleges have the right to administer and run their colleges. But the University authorities say that a Selection Committee has to be there wherein one Member from the Technical Education Development Department, one Member from Education Department and one Member from the Minority College can sit there, they should conduct the interview and select. We went against it saying that this is interfering in the Minorities' rights. Then, the Supreme Court gave an order and said: "No, Minorities have the right to establish, run and administer their colleges". Now my question is that, in this Bill, it has not been mentioned that if a Minority Educational Institution goes to the University seeking for an affiliation, Minorities' rights should be protected.

Hon'ble Speaker Sir, going further ahead, I would like say that Rs. 50,000 is the fee, Sir, Rs. 50,000 fee,

صاحب! کیا کوئی غریب پچاس ہزار روپے فیس دے سکتا ہے؟ آپ سارے لوگوں کا fees reimbursement نہیں کریں گے۔ اس میں بھی ایک layer ہے اور ایک amount ہے، اگر اس سے زیادہ اس کی کمائی ہے تو وہ غریب کو نہیں ملے گا۔

If you have to see the accounts as to the amount the Government is spending, that is why I am saying, if you bring all the Departments which are offering such courses under one umbrella,

اور سب کو پیسے دینے کے بجائے ان کو دے کر ان کے ذریعہ اگر ان سے کام کروائیں گے تو

you will have the accounting and you can see then as to whether we can offer free courses or not? Or we can also do one thing. I have always been mentioning, shouting, screaming and saying that Government gives Sewing Machines. Previous Government also said the same before the Elections. You give a Sewing Machine. I am not against it. But, kindly give a Sewing Machine to the person or to the woman who has a valid certificate, not just left and right.

تو اسی طریقہ سے میں کہہ رہا ہوں کہ آپ اتنا amount خرچ کر رہے ہیں، آپ سیٹ ون میں خرچ کر رہے ہیں، آئی ٹی آئیز میں خرچ کر رہے ہیں، ٹاٹا کے ساتھ جا کر خرچ کر رہے ہیں اور اب اس یونیورسٹی میں بھی خرچ کر رہے ہیں۔

Rs. 50,000/- is a very big amount. Last year, I started Junior Colleges. In my Junior Colleges I just take Rs. 15,000/- as fees. I am taking fees. NEET free, tuitions for 5 months are free. Still, students are unable to pay that Rs. 12,000/- and Rs. 15,000/- also. Do you think realistically, that a poor student will be able to pay Rs. 50,000/-? We can also bring in Scheduled Castes, Scheduled Tribes, Backward Castes and Minorities Welfare Departments in collaboration with this University so that the Minorities Finance Corporation also can select the students and make the payment of those courses to these students. Sir, this is what I just wanted to bring to your kind notice. This is why I was requesting that this Bill can be sent to the Select Committee.

آپ نے اس میں 17 چیزوں کا ذکر کیا ہے، لیکن اس میں ایک بہت ہی اہم sector کو آپ بھول گئے ہیں۔

